


19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

శుక్రవారం 28-11-2025 పేజీలు : 20


## అక్రమ గోమాంసం కేసులో

# బిగ్ ట్విస్ట్..!!

2వ పేజీలో

➪ గో మాంసం నిల్వ కేసులో పోలీస్ కస్టడీకి మహమ్మద్ ఫర్హాన్..? ➪ మూడు రోజుల కస్టడీకి ఇచ్చిన భీమిలీ జ్యుడీషియల్ కోర్టు..!! ➪ సిపి చొరవతో స్పీడ్ అందుకున్న దర్యాప్తు ➪ విచారణలో నిజాలు నిగ్గు తేలేనా ? ➪ యూపీ కి వెళ్లిన బృందం..పట్టుకోవడంలో ఫలించని వ్యూహం..! ➪ ఈ ఏడాది లోనే కేరళలో గోమాఫియా బాగోతం మరొకటి వెలుగులోకి ➪ కేసు నమోదు చేసిన యధాతధంగా పని చేస్తున్న కోల్డ్ స్టోరేజ్ సిబ్బంది







## ఘనంగా కనకమ్మ కు

### తొలి గురువారం పూజలు





- ప్రథమ గురువారం పూజలు ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు
- స్వర్ణాలంకరణలో అమ్మవారు
- అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు
- భారీ ఏర్పాట్లు చేసిన దేవస్థానం

2వ పేజీలో

వార్త 3వ పేజీలో

## దత్తత పిల్లల ప్రేమలో మునిగిన తల్లిదండ్రులు

## మహిళా సంక్షేమశాఖ మంత్రి

## పీఏ మహిళా ఉద్యోగిపై వేధింపులా..?



3వ పేజీలో

- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు
- టీడీపీ అంటే తెలుగు దండుపాళ్యం పార్టీగా మారింది
- న్యాయం చేయాలని మంత్రిని ఆశ్రయిస్తే బదిలీ బహుమానం

## మధురవాడ గాయత్రీ వైద్య కళాశాల లో ఈడీ సోదాలు..!

వార్త 6వ పేజీలో

## అక్టోబర్ క్రైం రికవరీ మేళా..!

➤ 58 కేసుల్లో రూ.1,12,03,480 ల విలువైన వస్తువుల స్వాధీనం ➤ ఆయా ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ➤ పెరిగిన పోలీసు గస్తీ ➤ పలువురు నేరస్తుల అరెస్టు ➤ క్రైం పోలీసుల పనితీరు పై సీపీ హర్షం





3 లో

## విశాఖలో ఈగల్ టీం

# ఆకస్మిక సోదాలు



- నైజీరియన్లు నివాసముంటున్న ప్రాంతాల్లో తనిఖీలు
- విశాఖ సీపీ ఆదేశాలతో సిటీ టాస్క్‌ఫోర్స్ తో కలిసి జాయింట్ ఆపరేషన్
- పోలీసుల అదుపులో ముగ్గురు నైజీరియన్ అమ్మాయిలు..!
- దేశవ్యాప్తంగా ఒకేసారి 20 చోట్ల తనిఖీలు

వార్త 2వ పేజీలో




# అక్రమ గో మాంసం కేసులో బిగ్ ట్విస్ట్...!!

**కోల్డ్ స్టోరేజ్ పై సవతి ప్రేమ చూపిస్తున్న అనందపురం పోలీసులు.! ఈ వ్యవహారంలో రాజకీయ నేతల ప్రమేయంపై అనుమానాలు**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గోమాంసం నిల్వ కేసు లో అరెస్ట్ అయి జైలులో ఉన్న నిందితుడిని కోర్టు మూడు రోజులు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. గురువారం, శుక్రవారం, శనివారం ఈ మూడు రోజులలో అతనిని పూర్తిస్థాయిలో విచారించి ఈ కేసు వెనక గల పెద్ద తలకాయలు ఎవరున్నారు, ఎక్కడ నెట్వర్క్ ఉన్నది. వంటి పూర్తి వివరాలు పోలీసులు తెలుసుకొనేందుకు సన్నద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్ కు సంబంధించిన మిస్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దేశవ్యాప్తంగా తన నెట్వర్క్ కలిగి ఉంది. వివిధ రాష్ట్రాలలో తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది. ఇతర రాష్ట్రాలలో పోర్టుల నుంచి గో మాంసాన్ని అక్రమంగా విదేశాలకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇదే క్రమంలో విశాఖ జిల్లాలోని ఆనందపురంలో గల కోల్డ్ స్టోరేజ్ లో భారీ ఎత్తున నిల్వ ఉంచిన గోమాంసాన్ని అక్రమంగా విశాఖ పోర్టు నుంచి విదేశాలకు తరలించినట్లు సమాచారం. డి ఆర్ డి ఐ అధికారుల ఇన్విస్టిగేషన్లో ఈ సంస్థ చేపడుతున్న అక్రమాలు బయటపడటంతో ముందుగా గుజరాత్ ,వెస్ట్ బెంగాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి అక్కడ కేసులు నమోదు చేయడం జరిగింది. ఆ అధికారులు ఇచ్చిన సమాచారంతో అలాగే విశాఖపట్నం పోర్టు కస్టమ్స్ అధికారుల సమాచారంతో విజిలెన్స్ అధికారులు అప్రమత్తమై స్థానిక పోలీసులతో కలిసి ఆనందపురం కోల్డ్ స్టోరేజ్ లో నిర్వహించిన తనిఖీలలో భారీ ఎత్తున గోమాంసం నిల్వ చేసి ఉన్నట్లు తేలింది. ఆనందపురం పోలీసులు దీనిపై కేసు కూడా నమోదు చేయడం జరిగింది. ఒకపక్క స్థానిక పోలీసులు విచారణ కొనసాగుతుండగా మరోపక్క సిపి ఏర్పాటు చేసిన సిట్ అధికారుల బృందం విచారణ కూడా సాగుతుంది. అయితే ఈ కేసు విషయంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు, ఆందోళనలు జరగడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీరియస్గా తీసుకొని వేగవంతంగా విచారణ సాగించాలని విశాఖ సిపిని ఆదేశించడం జరిగింది. అయితే అప్పటికే ఆ సంస్థ డైరెక్టర్ అయిన మహమ్మద్ ఫర్వాన్ ను అరెస్టు చేసి సెంట్రల్ జైలుకు పంపించడం జరిగింది. మరో కీలక నిందితుడిగా ఉన్న ఉమర్ సంసి పరారీలో ఉన్నాడు. అతని కోసం పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ కేసును వేగవంతంగా విచారణ చేసి అసలు నిందితులను అందరిని అరెస్టు చేయాలని భావించిన విశాఖ సిపి సెంట్రల్ జైల్లో ఉన్న నిందితుడు మహమ్మద్ పర్వాన్ ను విచారణ కోసం పోలీస్ కస్టడికి అప్పగించాలని కోర్టును ఆశ్రయించడం జరిగింది. చివరకు కోర్టు మూడు రోజుల విచారణ నిమిత్తం నిందితుడిని పోలీస్ కస్టడీకి అప్పగించడం జరిగింది. గురువారం, శుక్రవారం, శనివారం ఈ మూడు రోజులు మాత్రమే పోలీసులకు ఉన్న బడుగు. ఈ సమయంలో నిందితుడి నుంచి అసలు నిజాలు తెలుసుకొని, ఆ సంస్థ నెట్వర్క్ ఎక్కడ మొదలైంది, ఎక్కడెక్కడ ఉంది, దీని వెనక ఎవరున్నారు, ఇప్పటివరకు ఎన్ని దేశాలకు గోమాంసం అక్రమ రవాణా చేశారు, ఎక్కడెక్కడ కోల్డ్ స్టోరేజ్ లు ఉన్నాయి, వీరి అక్రమ వ్యాపారానికి ఎవరెవరు సహకరిస్తున్నారు అనే విషయాలు పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు. అయితే ఇదిలా ఉండగా ఆనందపురంలోని కోల్డ్ స్టోరేజ్ కి మేనేజర్ గా వ్యవహరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించి కేవలం సాక్షి గా పెట్టి వదిలేసినట్లు గా సమాచారం. చాన్నాళ్లుగా అతడు అక్కడే మేనేజర్ గా పనిచేస్తూ ఉన్నాడు. కోల్డ్ స్టోరేజ్ లో జరుగుతున్న బాగోతం అతనికి తెలియకుండా ఉండదు. అతనిని సరిగా విచారించి ఉంటే మరిన్ని విషయాలు బయటపడేవి. కానీ స్థానిక పోలీసులు ఆ విధంగా చేయకపోవడంతో ఇక్కడ పెద్ద తప్పే చేసినట్లుగా పలువురు భావిస్తున్నారు. దీనికి తోడు భారీ ఎత్తున నిల్వ ఉన్న గోమాంసం కోల్డ్ స్టోరేజ్ ని తాళం వేసి సీజ్ చేశారు. అయితే ప్రజాప్రతినిధులు ఎవరు వచ్చినా లేక ఆందోళనలు చేపడుతున్న సంఘాలు ప్రతినిధులు ఎవరు వచ్చినా అక్కడ ఉన్న పోలీసులు స్టోరేజ్ కు ఉన్న తాళం తీసి వారిని లోపలికి పంపిస్తూ సినిమా మాదిరిగా చూపిస్తూ వస్తున్నారు. సీజ్ చేసిన కోల్డ్ స్టోరేజ్ జ్యుడీషియల్ పరిధిలో ఉన్నప్పుడు స్టోరేజ్ లోపలికి అలా ఎవరిని పంపించకూడదని చట్టాలు చెబుతున్నాయి. అలా పంపించడం వల్ల అక్కడ విలువైన ఆధారాలు కానీ మరి ఇతర ఏమైనా సాక్ష్యాలు కానీ కానీ చెదిరిపోయే అవకాశాలు ఉన్నాయి లేదా మాయమైపోయే అవకాశాలు కూడా ఉన్నాయి. అక్కడ ఉంటున్న పోలీసులు ఇలా ఎవరిని పడితే వారిని సీజ్ చేసిన స్టోరేజ్ లోకి పంపించడం ఇప్పుడు వివాదంగా మారింది. ప్రస్తుతం అక్కడ సీసీ కెమెరాల పరిశీలించిన అక్కడ బాగోతం స్పష్టంగా కనిపిస్తోంది.. అదేవిధంగా కేసు నమోదు చేసిన ఆ సంస్థ పై ఇప్పటికే విచారణ కొనసాగుతుంది. అయినప్పటికీ అక్కడ సిబ్బంది యధాతథంగా తమ పనులు నిర్వహిస్తూ వస్తున్నారు. అక్కడ పనులు నిరంతరంగా జరుగుతున్నాయి. ఇది దేనికి సంకేతమో తెలియడం లేదని పలువురు అంటున్నారు. స్థానిక పోలీసులు పూర్తిస్థాయిలో ఈ వ్యవహారంలో విచారణ జరపకుండా వదిలేయడం వల్లనే కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులు తమ అక్రమ వ్యాపారాలు నిరంతరంగా కొనసాగించారనే ఆరోపణలు ఉన్నాయి. ఏడాది నుండి తప్పుడు బిల్లు,పర్మినెంట్ లేని కంటైనర్ల లారీ లు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం బయటపడక ముందు ఏడాది నుంచి ఇదే స్టోరేజ్ నుంచి విశాఖపట్నం పోర్టు ద్వారా విదేశాలకు భారీగా గోమాంసం రవాణా అయినట్లు తెలుస్తుంది. నిర్వాహకులు కేవలం బీఫ్ మీట్ అని చెప్పి ఎద్దు మాంసం, ఆవు మాంసం భారీ ఎత్తున తరలిస్తుండడం పై హిందూ ధార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇక్కడ భారీ లభించిన గోమాంసం ల్యాబ్ లో పరీక్షించుగా గేదె మాంసం కంటే ఎద్దు మాంసం ఆవు మాంసం ఎక్కువగా నిల్వ చేసినట్లు తేలడం జరిగింది. ఆవును గోమాతగా పూజించే హిందువులు ఇలా ఈ సంస్థ నిర్వాహకులు ఆవులను పెద్ద ఎత్తున వధించి వాటి మాంసాన్ని పోర్టుల ద్వారా విదేశాలకు తరలించడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విశ్వహిందూ పరిషత్ అలాగే హిందూ ధార్మిక సంఘాలు పెద్ద ఎత్తున కోల్డ్ స్టోరేజ్ ఎదుట ఆందోళన చేశాయి. చివరికి కూటమే ప్రభుత్వంలో ఉన్న బిజెపి సైతం ఈ వ్యవహారంపై సీరియస్ గా స్పందించింది. ఎట్టకేలకు ఈ కేసు సంచలనం కావడంతో నేరుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం స్పందించడం జరిగింది. త్వరితగతిన కేసు విచారణ పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అయితే ఇది ఇలా ఉండగా ఈ సంస్థపై కేరళలో కూడా కేసు నమోదు కావడం జరిగింది. జయశంకర్ అనే వ్యక్తి కేరళలో గోమాంసం అక్రమంగా తరలిస్తున్నారు కోర్టులో కేసు వేశారు. కొచ్చి పోర్టు ద్వారా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్కు ఎగుమతి చేయడానికి ఇది గేదె మాంసం అని పేర్కొన్నారు. అయితే, నిఘా నివేదిక ప్రకారం,ల్యాబ్ పరీక్షలలో అది ఎద్దు మాంసం అని తేలింది,ఇది ఎగుమతికి నిషేధించబడినది అని కేరళ కస్టమ్స్,డిఆర్డిఏ అధికారులు కంటైనర్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం కేరళ కోర్టులో ఈ కేసు నడుస్తుంది. అలాగే గుజరాత్ అదే విధంగా వెస్ట్ బెంగాల్లో కూడా కేసులు నమోదు కావడం జరిగింది. ఇప్పుడు ఈ సంస్థకు చెందిన డైరెక్టర్ మహమ్మద్ ఫర్వాన్ ను మూడు రోజులకు కోర్టు పోలీస్ కస్టర్డ్ కి ఇవ్వడంతో నిజాలు నిగ్గు తేలే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే సీనియర్ అధికారితోనే విచారణ చేయిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కేసు తప్పుదోవ పట్టకుండా సిపి సమగ్ర విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు. ఇంత ఆలసత్వం గా వహరించి..తమ పరిధిలో నిఘా పెట్టకుండా నిర్లక్ష్యం వ్యవహారించిన అధికారుల పై చర్యలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని హిందూ ధర్మ సంఘాలు నగర పోలీసు కమిషనర్ ను ముక్తకంఠంతో కోరుతున్నారు..



## విశాఖలో హైదరాబాద్ ఈగల్ టీం ఆకస్మిక సోదాలు...!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఒక కేసు విషయంలో కీలక క్లూ దొరకడంతో హైదరాబాద్ ఈగల్ టీం దేశవ్యాప్తంగా 20 లోకేషన్లలో 50 ప్రాంతాలలో 50 బృందాలకు విడిపోయి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో ఢిల్లీ, నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలో ఈ సోదాలు జరిగాయి. గురువారం రాత్రి హైదరాబాద్ ఈగల్ టీం విశాఖపట్నం చేరుకుంది. విశాఖ టాస్కోర్స్ కలిసి హైదరాబాద్ ఈగల్ టీమ్ జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. విశాఖలో నైజీరియన్లు ఎక్కడెక్కడ ఉంటున్నారని సమాచారం తెలుసుకుని అక్కడ సోదాలు చేపట్టారు. ఢిల్లీ కేంద్రంగా ఒక గ్యాంగ్ నడిపిస్తున్న డ్రగ్స్ అండ్ సెక్స్ రాకెట్ వ్యవహారంలో ఈ దాడులు కొనసాగాయి. విశాఖలో ఈ కేసు కు సంబంధించి ముగ్గురు నైజీరియన్ అమ్మాయిలను అదుపులోకి తీసుకొని హైదరాబాద్ కు తీసుకెళ్లినట్టు తెలుస్తుంది. అలాగే మరో ముగ్గురు అమ్మాయిలను అదుపులోకి తీసుకున్నారు..!! అయితే వీరికి ఈ కేసుతో ఎటువంటి సంబంధాలు ఉన్నాయో అరా తీస్తున్నట్లు తెలుస్తోంది. సుమారు వందమంది ఆఫీసర్లు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్ లో పాల్గొన్నారు. ఆన్లైన్ యాప్ లో ఎర వేయడం అందుబాటులోకి వచ్చిన వారిని తమ వద్దకు రప్పించుకోవడం తర్వాత వారికి కెక్కించే డ్రగ్స్ అందివ్వడం అలాగే నైజీరియన్ అమ్మాయిలను వారి వద్దకు పంపించడం జరుగుతున్నట్లు హైదరాబాద్ ఈగల్ టీం కనుగొనడం జరిగింది. హైదరాబాదులో తమకు దొరికిన ఒక లింకు ద్వారా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిన అక్కడ ఈగల్ టీం దేశవ్యాప్తంగా ఈ గ్యాంగ్కు నెట్వర్క్ ఉందని గుర్తించారు. ఢిల్లీ కేంద్రంగా ఈ గ్యాంగ్ పనిచేస్తున్నట్లు నిర్ధారించారు. దేశవ్యాప్తంగా అన్నిచోట్ల వాళ్లు తమ నెట్వర్క్ కొనసాగిస్తున్నారు. ఇది కొన్నాళ్ల నుంచి కొనసాగుతుంది. కేవలం నైజీరియన్ అమ్మాయిలతోనే ఈ గ్యాంగ్ సెక్స్ రాకెట్ నడుపుతుంది. అలాగే డ్రగ్స్ కూడా విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తుంది. ఈ రాకెట్ ద్వారా ఈ గ్యాంగ్ భారీగా ఆర్జిస్తుంది. తెలంగాణ ఈగల్ టీం రంగంలోకి దిగడంతో ఈ గ్యాంగ్ పునాదులు కదలడం ప్రారంభించాయి. పక్కా సమాచారంతో ఏకకాలంలో దేశవ్యాప్తంగా సుమారు నాలుగు నగరాలలో 20 లోకేషన్లలో వందమంది ఆఫీసర్లు 50 ప్రాంతాలలో ఆకస్మికంగా సోదాలు చేపట్టి పలువురిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

## ఘనంగా కనకమ్మ కు తొలి గురువారం పూజలు

**విశాఖ సిటీ : నవంబర్ 27 : మేజర్న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన వరాలిచ్చే కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మార్గశిర మాసోత్సవాలు ప్రథమ గురువారం వైభవంగా ప్రారంభమైంది. మార్గశిర ఉత్సవాల్లో అత్యంత విశిష్టమైన తొలి గురువారం పూజలు బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గురువారం మొదటి తెల్లవారుజామున విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభించారు. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి విశేష పంచామృత అభిషేక సేవ, సహస్ర నామార్చన పూజ, స్వర్ణ కవచ అలంకరణ దేవస్థానం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కే.శోభారాణి, ఉత్సవ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించేందుకు వచ్చిన క్యూలైన్ లోని భక్తులకు సర్వదర్శనం కల్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులతో బురుజుపేట అమ్మవారి దేవస్థానం పరిసర ప్రాంతాలు కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయ సహాయ సహకారాలతో తగిన ఏర్పాట్లు దేవస్థానం చేసిందని తెలిపారు. మొదటి గురువారం అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ముందు జాగ్రత్తతో అన్ని సౌకర్యాలతో, అధిక సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేవస్థానం ఈవో కే.శోభారాణి మాట్లాడుతూ మొదటి గురువారం ఉదయం 11:30 నుండి 12 వరకు అమ్మవారికి మహా నివేదన రాజభోగం నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 7 వరకు అమ్మవారికి రెండో విడత విశేష పంచామృత అభిషేక సేవ, సహస్రనామ అర్చన, స్వర్ణ కవచ అలంకరణ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అమ్మవారి సర్వదర్శనం కల్పించినట్లు తెలిపారు. దేవస్థానం కళావేదికలో వివిధ ఆధ్యాత్మిక, కళా సంస్థల సారధ్యంలో ప్రతిరోజు భక్తి రస, సాంస్కృతిక కార్యక్రమాలు నెల రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్గశిర ఉత్సవాల నెలరోజులపాటు ప్రతిరోజు మధ్యాహ్నం భక్తులకు జగన్నాథ స్వామి ఆలయ ఆవరణలో ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# అక్టోబర్ క్రైం రికవరీ మేళా..!



(☛ విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

ఈ ఏడాది అక్టోబర్ నెలలో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులకు సంబంధించి పలువురు నేరస్తులను అరెస్టు చేశారు.అలాగే భారీ ఎత్తున వారి నుంచి చోరీ సొత్తును కూడా స్వాధీనం చేసుకున్నారు.ఆగస్టు నెలలో ఆస్తికి సంబంధించి మొత్తం నమోదైన కేసులు 58 గా ఉన్నాయి.దీనిపై పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఈ బృందాలు సాంకేతిక పద్ధతులను ఉపయోగించి, అన్ని కోణాల్లో కేసులను పరిశోధించాయి, అక్టోబర్-2025లో 58 కేసులను కమీషనర్ ఆఫ్ పోలీస్, జాయింట్ ఆఫ్ పోలీస్, సిటీ డిసిపి (క్రైమ్స్) పర్యవేక్షణలో ఈ కేసులను గుర్తించడం జరిగింది.వివిధ కేసుల కింద 58 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.1,12,03,480 విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పై సొత్తుతో పాటు రూ.75 లక్షలల విలువైన 500 దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు.వీటి తో పాటు 22 మోటార్ సైకిల్ దొంగతనాలు, 1 కేసులు కారు దొంగతనాలు అలాగే మిగిలిన కొన్ని కేసులు ఇతర దొంగతనాలు ఉన్నాయి.

### నివారణ చర్యలు..

నివారణ చర్యల్లో భాగంగా, అక్టోబర్..2025 నెలలో, నగరంలో వివిధ ప్రదేశాలలో 335 సిసి కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయి.క్రైమ్ వింగ్ అధికారులు 178 క్రైమ్ అవేర్‌నెస్ సమావేశాలు నిర్వహించి, నేరాలు అలాగే నేరస్థులు కోసం ప్రజలకు అవగాహన కల్పించారు.సీసీ కెమెరాల ఏర్పాటుపై.నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించారు.ఇదిలాఉండగా ఈ నెలలో రూ.75 లక్షల విలువైన 500 మొబైల్‌లు రికవరీ చేశారు.ఇప్పటి వరకు మొత్తం 8091 మొబైల్ ఫోన్లు చేశారు.వీటి విలువ రికవరీ మొత్తం రూ.12.14 కోట్లు.ఉంటున్నట్లు అంచనా.ఎవరుదైన మొబైల్ పోతే ఫిర్యాదు చేయడానికి,చాట్‌బాట్ నంబర్ 9490617916 లేదా సిఇఐఆర్ పోర్టల్‌ని ఉపయోగించాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి కాకి గంగరాజు సాయం



**ఆరిలోవ, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 11వ వార్డు గాంధీనగర్ లో పోలిపిల్లి కన్నారావు అనే వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని తెలుసుకున్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాకి గంగరాజు ఆ కుటుంబాన్ని పరామర్శించి యాబై కేజీలు రైస్ బ్యాగ్, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, జనసేన అధ్యక్షులు సారిపల్లి రాము, సీనియర్ నాయకులు మూది అప్పారావు,రంగాల మంగరాజు, సింహాద్రి శేఖర్, పచ్చిపాల శ్రీను, కుందూరు నగేష్, స్థానిక సంఘం నాయకులు కుందూరు శ్రీను, బొండపల్లిసంతోష్, జామి శివ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దత్తత పిల్లల ప్రేమలో మునిగిన తల్లిదండ్రులు

**- విశాఖపట్నంలో ముగిసిన 2025 జాతీయ దత్తత అవగాహన సదస్సు**

**- ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు కుటుంబ ఆధారిత సంరక్షణను బలోపేతానికి పిలుపు**

**విశాఖ సిటీ, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ ఆంధ్రప్రదేశ్ మహిళా శిశు సంక్షేమ శాఖతో కలిసి విశాఖపట్నంలో 2025 జాతీయ దత్తత అవగాహన సదస్సు గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 400 మందికి పైగా విధాన నిర్ణేతలు, నిపుణులు, దత్తత కుటుంబాలు మరియు శిశు సంరక్షణ సంస్థలు పాల్గొన్నాయి. ఏటా నవంబర్‌లో నిర్వహించే జాతీయ దత్తత అవగాహన మాసంలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశం "ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల సంస్థాగతీకరించని పునరావాసం (దివ్యాంగ్ పిల్లలు) అనే థీమ్ ఆధారంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జరిగిన చర్చలు, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు ప్రేమతో కూడిన శాశ్వత కుటుంబ సంరక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు, ఏజెన్సీలు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేశాయి. పిల్లల హక్కులను పరిరక్షించడంలో మరియు ప్రతి బిడ్డ – ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల – సురక్షితమైన, పోషణాత్మకమైన మరియు శాశ్వత కుటుంబ వాతావరణంలో పెరిగేలా చూసేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిల్ మాలిక్ తెలిపారు. జువైనల్ జస్టిస్ యాక్ట్ – 2015 మరియు దత్తత నిబంధనలు, 2022 ప్రకారం దత్తత సేవలను మెరుగుపరచాలని రాష్ట్రాలు, ఏజెన్సీలు సహకారంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమం సారా ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎం. వేణు గోపాల్ రెడ్డి స్వాగతంతో ప్రారంభించారు. సారా సభ్య కార్యదర్శి.. సి ఈ ఓ భావన సక్సేనా ప్రజెంటేషన్ ఇచ్చారు. దత్తత వ్యవస్థను నైతికంగా మరియు పిల్లలకే కేంద్రబిందువుగా బలోపేతం చేయడానికి తీసుకునే చర్యలను వివరించారు.ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, ఏపీ డబ్యుసిడి కార్యదర్శి ఏ. సూర్యకుమారి, తెలంగాణ డబ్యుసిడి, ఎస్.సి కార్యదర్శి అనిత రామచంద్రన్ రాష్ట్ర స్థాయిలో అమలవుతున్న మద్దతు వ్యవస్థలను వివరించారు. దత్తత తీసుకున్న ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల్ని దత్తత తీసుకున్న కుటుంబాలు తమ అనుభవాలను పంచుకున్న అనుభవ భాగస్వామ్య సెషన్ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వారు చెప్పిన మాటలు హృదయాన్ని హత్తుకునేవిగా ఉన్నాయి. దత్తత ప్రక్రియలో ఎదురైన సవాళ్లు, పిల్లలతో గడిపిన ఆనంద క్షణాలు, దత్తత వారి జీవితాల్ని ఎలా మార్చిందన్న విషయాలు స్పష్టంగా వెల్లడించారు. ఇవి దేశవ్యాప్తంగా పిల్లల్ని దత్తత తీసుకోవాలి అనుకుంటున్న తల్లిదండ్రులకు గొప్ప ప్రేరణగా నిలిచాయి.తెలంగాణ, ఒడిశా, ఉత్తరాఖండ్ మరియు చండీగఢ్ నుంచి వచ్చిన ప్రతినిధులు తమ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఉత్తమ విధానాలను వివరించారు. వైద్య పరీక్షల ప్రక్రియ, ఆర్థిక సహాయ పథకాలు, పిల్లలను ప్రారంభ దశలోనే గుర్తించే విధానం, న్యాయపరమైన సులభతలు వంటి అంశాలపై వారు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ వివరాలు జిల్లా బాల సంరక్షణ విభాగాలు చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు మరియు ఇతర సంస్థల మధ్య మరింత సమన్వయం అవసరాన్ని స్పష్టంగా చూపించాయి. ఈ సమన్వయంతో దత్తత ప్రక్రియ మరింత సమయబద్ధంగా, పారదర్శకంగా కొనసాగుతుందని కూడా సూచించారు.కార్యక్రమంలో "ప్రత్యేక అవసరాలున్న పిల్లల దత్తత (దివ్యాంగ పిల్లలు)" అనే ప్రేరణాత్మక స్వల్ప చిత్రాన్ని కూడా అధికారికంగా విడుదల చేశారు. ఈ చిత్రం ప్రజల్లో అవగాహన పెంచడం, దత్తత గురించి ఉన్న అనవసరమైన భయాలు మరియు అపోహలను తొలగించడం, ఇంకా ఎక్కువ కుటుంబాలు ప్రత్యేక అవసరాలున్న పిల్లలను దత్తత తీసుకోవడానికి ముందుకు రావడం లక్ష్యంగా తీసుకుంది.

# మహిళా సంక్షేమశాఖ మంత్రి పీఏ మహిళా ఉద్యోగిపై వేధింపులా..?

**-మంత్రి సంధ్యారాణి తన పీఏను సమర్థించడం సిగ్గుచేటు -ఆడపిల్లలను వేధిస్తే తాటతీస్తామన్న పవన్ కళ్యాణ్ ఎక్కడ -మంత్రి సంధ్యారాణిని కేబినెట్ నుంచి భర్తరఫ్ చేయాలి -వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి డిమాండ్**

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తూ అధికార పార్టీ నేతలపై మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, టీడీపీ అంటే తెలుగు దండుపాళ్యం పార్టీగా మారిందని ఆమె మండిపడ్డారు. విశాఖ వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... మహిళా సంక్షేమశాఖ మంత్రి పీఏ ఏకంగా ప్రభుత్వ మహిళా ఉద్యోగిని వేధిస్తే.. పోలీసులుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు సరికదా... న్యాయం చేయాలని మంత్రిని ఆశ్రయిస్తే బదిలీ బహుమానంగా ఇవ్వడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఉద్యోగం కోసం పెద్ద ఎత్తున డబ్బులు దండుకున్న మంత్రి పీఏ.. డబ్బులు అడిగితే టీడీపీ నేతల పక్కలోకి రావాలని వేధించం దారుణమన్నారు. మహిళలను వేధిస్తే అదే ఆఖరి రోజు కావాలన్న సీఎం చంద్రబాబు మహిళా ఉద్యోగిని వేధిస్తున్న తన కేబినెట్ మంత్రి పీఏను తక్షణమే అరెస్టు చేయడంతో పాటు మంత్రి సంధ్యారాణిని కేబినెట్ నుంచి తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

**సంధ్యారాణి- మహిళా వేధింపుల శాఖా మంత్రి...**

సాక్షాత్తూ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీఏ మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులకు దిగడం అత్యంత దుర్మార్గం.. అధికార తెలుగుదేశం పార్టీ దండుపాళ్యం బ్యాచ్ గా మారిందనడానికి ఇదే నిదర్శనం. రాష్ట్రంలో ఉన్న దుర్మార్గమైన పరిస్థితులుకు ఇదే నిదర్శనం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు రక్షణ లేదు సరికదా... ఆ రక్షణ లేకుండా చేస్తున్నది, వేధిస్తున్నది కూడా అధికార పార్టీ నేతలే అన్నదానికి మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్ ఉదంతమే నిదర్శనం.తనకు జరుగుతున్న అన్యాయంపై సాక్షాత్తూ మంత్రికే ఫిర్యాదు చేస్తే... బాధితురాలికి అండగా నిలబడాల్సింది పోయి తన పీఏకే వత్తాసు పలుకుతూ సభ్యసమాజం సిగ్గుపడేలా వ్యవహరించారు. ఒక మహిళగా, స్త్రీశిశు సంక్షేమశాఖా మంత్రిగా సాటి మహిళలకు అండగా నిలబడాల్సింది పోయి తన పీఏను వెనకేసుకుని రావడం సిగ్గుచేటు. మంత్రి సంధ్యారాణి స్త్రీ శిశు సంక్షేమశాఖా మంత్రా? లేక స్త్రీల వేధింపుల శాఖ మంత్రా? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవస్థలన్నీ పూర్తిగా దిగజారిపోయాయి.

**న్యాయం అడిగితే పక్కలోకి రమ్మంటున్న టీడీపీ నేతలు...**మంత్రి సంధ్యారాణి పీఏ... బాధిత మహిళ దగ్గర డబ్బులు తీసుకోవడంతో పాటు, ఆమెను పక్కలోకి రావాలని వేధింపులకు గురిచేయడంతో పాటు మరింత బరితెగించి ఏకంగా తెలుగుదేశం పార్టీ నాయకుల పక్కలోకి కూడా రావాలని ఒత్తిడి చేయడం అత్యంత అమానుషం. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు. మంత్రి గారి పీఏ కు మంత్రి అండ ఉంది కాబట్టి వారు పట్టించుకోలేదు. గత్యంతరం లేక నేరుగా మంత్రికే బాధితురాలు ఫిర్యాదు చేస్తే.. ఆమెకు అండగా నిలవాల్సిన మంత్రి బాధిత మహిళపై కక్ష సాధింపు ధోరణిలో రూరల్ ప్రాంతానికి బదిలీ చేశారు. ఇది మంత్రి సిగ్గుపడాల్సిన విషయం. ఇదేమి సంస్కారం మంత్రిగారూ? మీ పీఏ వేధింపులకు తలొగ్గకపోతే సాలూరు నుంచి ఏకంగా గుమ్మలక్ష్మీపురం బదిలీ చేస్తారా? మీ వేధింపులపై సాక్ష్యాలతో సహా బాధితురాలు చెబుతుంటే ఆమెకు కనీస రక్షణ కల్పించలేని అసమర్థ ప్రభుత్వమిది. పోలీసులు, మంత్రి సంధ్యారాణి పట్టించుకోకపోవడంతో మంత్రి లోకేష్ కు ఫిర్యాదు చేసినా కూడా నిందితుడు సతీష్ మీద ఎలాంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. పైగా బాధిత మహిళలనే తిరిగి వేధిస్తున్న దుస్థితి.

**వైయస్.జగన్ ప్రభుత్వం- మహిళా రక్షణకు పెద్ద పీట**

గతంలో వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలో దిశయాప్ ద్వారా 1.30 కోట్ల మంది మహిళలు దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని.. పెద్ద సంఖ్యలో ఉపయోగించుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని కాపీ కొడుతూ.. శక్తి యాప్ అని తీసుకొచ్చారు. మంత్రి పీఏ వేధింపులపై నేరుగా పోలీస్ స్టేషన్ కు, మంత్రులు సంధ్యారాణి, లోకేష్ లకు ఫిర్యాదు చేసినా స్పందించకపోతే...శక్తి యాప్ ఏం చేస్తుంది.? వైయస్.జగన్ హయాంలో దిశ యాప్ ద్వారా వేలసంఖ్యలో మహిళలు రక్షణ పొందారు. దిశ యాప్ ను చట్టం చేయడం కోసం అసెంబ్లీలో ఆమోదించి.. దాన్ని కేంద్రం ఆమోదం కోసం పంపించారు. కేంద్రం ఆమోదించేలోగా.. దిశ లోని అంశాలన్నీ అమలు చేశారు. మహిళలకు పెద్ద పీట వేశారు. ప్రతి నెలా మహిళా భద్రతపై సమీక్ష నిర్వహిస్తూ. .వారి భద్రత కోసం అనేక పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం మహిళల కిచ్చిన ఏ హామీలు అమలు చేయలేదు సరికదా.. వారి రక్షణను గాలికొదిలేయాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ నేపథ్యంలో బాధిత మహిళలకు వైయస్సార్సీపీ అండగా ఉంటుందని వరుదు కల్యాణి స్పష్టం చేశారు. తక్షణమే ఆమెను వేధించిన నిందితుడు సతీష్ ను అరెస్టు చేయడంతో పాటు మంత్రి సంధ్యారాణిని కేబినెట్ నుంచి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి , లో జిల్లా అంగన్వడి విభాగం అధ్యక్షురాలు పెనుమత్స శ్రీదేవి వర్మ , ఉపాధ్యక్షురాలు పార్వతి , నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు శిరీష పాల్గొన్నారు .




## బాల్య వివాహాలపైన వంద రోజులు ప్రచార కార్యక్రమం



**తెర్లాం నవంబరు 27 మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు వ్యతిరేకంగా బెజ్జిపురం యూత్ క్లబ్బు ఎన్.జి.ఓ జెస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్ వర్క్ న్యూఢిల్లీ వారి సహకారంతో జిల్లాలో వంద రోజులు ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్జీఓ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమం మండలంలో గల పెరుమాలి కాలం రాజు పేట చీకటిపేట గ్రామాలలో బాల్య వివాహాల పైన విస్తృత ప్రచారం నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్ర భుత్వ శాఖలలో పనిచేస్తున్న వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేశారు.

## వివాహిత మహిళ మెడలో నల్లపూసలు దోపిడి



**చీపురుపల్లి నవంబర్ 27 మేజర్ న్యూస్ :** పట్టణం లోని కొత్త అగ్రహారంలో వివాహిత మహిళ మెడలో నల్లపూసలు దోపిడి చేసిన ఘటన స్థానికంగా ఆందోళ నకు గురిచేసింది. బుధ వారం సాయంత్రం సుమారు 7 గంటలు సమయం లో కొత్త అగ్రహారం శివాలయం దారిలో మహంతి అనూష మెడలో నుంచి వాళ్ళ ఇంటి ముందు గుర్తు తెలియని వ్యక్తి 2.5 తులాల నల్లపూసలును తెంపుకుని వెళ్ళటం జరిగింది. సంఘటనలో అనూష మెడకు గాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ ఐ ఎల్ దామోదరరావు తెలిపారు. దర్యాప్తులో భాగంగా మూడు బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్‌ను సమూలంగా నిర్మూలించాలి




**నెల్లిమర్ల, నవంబరు 27, మేజర్ న్యూస్ :** యువత భవిష్యత్తుని నాశనం చేసే డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలించాలని ఏపీ మార్కెఫెడ్ చైర్మెన్ కర్రోతు బంగార్రాజు పిలుపునిచ్చారు. సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని బంగార్రాజు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ యువతను బానిసగా మార్చుతున్న మత్తుపదార్థాలు అమ్మకాలు, వినియోగాన్ని శాశ్వతంగా అరికట్టాలని కోరారు. విద్యార్థులు సానుకూల ఆలోచనతో లక్ష్య సాధనపై దృష్టిసారించాలని సూచించారు.

విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. సిఐ రామకృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యతిరేక చర్యల్లో ప్రభుత్వం, పోలీసుశాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా ధ్వంసం చేసేదిశగా ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఆల్తి శ్రీనువాసరావు, రెడ్డి వేణు, పతివాడ గోవిందరావు, అంబళ్ల అప్పలనాయుడు, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### దాడితల్లి అమ్మవారి ఆలయంలో

## సుబ్రహ్మణ్య స్వామి దివ్య కళ్యాణం





**బొబ్బిలి, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** బైపాస్ రోడ్ శ్రీ దాడితల్లి అమ్మవారి గుడి లో గురువారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి దివ్య కళ్యాణం అత్యంత వైభవంగా అర్చకులు పిండిప్రోలు మణి కుమార్ శర్మ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి కళ్యాణంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఆమె కళ్ళు సజీవం అందరికీ ఆదర్శం



**గుర్ల, నవంబర్ 27 మేజర్ న్యూస్ :** మండలంలో కెల్ల గ్రామానికి చెందిన సరోజిని చనిపోతూ ఆమె కళ్ళును దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.గురువారం ఉదయం ఆమె కళ్ళును చీపురుపల్లి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వచ్చి తీసుకువెళ్లారు వివరాల్లోకి వెళితే.. కెల్ల సొసైటీ చైర్మన్ విమలారాణీ మాతృమూర్తి అయిన కొలుకులూరి సరోజిని ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న చీపురుపల్లి డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి వి గోవిందరాజులు,రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబరు దాసరి శివ ప్రసాద రావు, ఆధ్వర్యంలోఆమె కళ్లను దానం కొరకు (నేత్ర దానం) సొసైటీ చైర్మన్‌తో పాటుగా కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. వెంటనే వారు అంగీకరించారు. వారి దాతృత్వం ప్రకటించారు. విజయనగరం నుంచి రెడ్ క్రాస్ నేత్ర టెక్నీషియన్ రమణను రప్పించి ఆమె నేత్రాలను సేకరించి విశాఖపట్నం ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి కి పంపించారు. ఈసందర్భంగా కెల్ల గ్రామ పెద్దలు ఆ కుటుంబమునకు అభినందించారు.

## తహసిల్దార్ వరప్రసాద్ మండలంలో సుడిగాలి పర్యటన





**బాడంగి, నవంబర్ 27 (మేజర్ న్యూస్) :** బాడంగి మండల తహసిల్దార్ కే.వరప్రసాద్ గురువారం మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. రేజేరు, తెంటువలస, గొల్లాది గ్రామాల రైతు సేవా కేంద్రాలు అలాగే పినపెంకి గ్రామంలోని అమ్ములు రైస్ మిల్లును స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. పర్యటనలో భాగంగా ఆయన ఆర్ ఎస్కె కేంద్రాల్లో రికార్డ్‌లు నిర్వహణ, రైతులకు అందిస్తున్న వ్యవసాయ సేవలు, సౌకర్యాల అమలు విషయాలను పరిశీలించారు. గొల్లాది గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని ఆధునిక పద్ధతిలో లాభసాటి వ్యవసాయం చేయాలని రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు రేజేరు, తెంటువలస, గొల్లాది గ్రామాల్లో ఆర్ఎస్కె కార్యకలాపాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి అక్కడి సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. తదుపరి పినపెంకి గ్రామంలో మండల వ్యవసాయాధికారి జి.సూర్యప్రకాశ్, సంబంధిత గ్రామ వీఆర్ఓలతో కలిసి అమ్ములు రైస్ మిల్లును తనిఖీ చేశారు. మిల్లులో నడుస్తున్న ప్రక్రియలు, ధాన్యం కొనుగోలు-నిల్వ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించే దిశగా సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరిస్తే

## పేదలకు ఖరీదైన వైద్యం దూరం

**– మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ**



**నెల్లిమర్ల, నవంబరు 27, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరిస్తే పేదలకు ఖరీదైన వైద్యం, వైద్య విద్య దూరమవుతోందని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయ కర్త బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో కొండవెలగాడలో గురువారం నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అదిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రయివేటికరిస్తే పేదలకు ఖరీదైన వైద్యం, వైద్య విద్య దూరమవుతోందని చెప్పారు. పేదలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించడానికి వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలలను స్థాపిస్తే వాటిని కూటమి ప్రభుత్వం ప్రయివేటి వ్యక్తులకు దారదత్తం చేయడానికి యత్నించడం తగదని అన్నారు. తక్షణమే ఆ జీఓని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు,వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు

## గరికవలస పాఠశాల విద్యార్థులు



**గుర్ల, నవంబర్ 27 మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు గరికవలస జిల్లా పరిషత్ పాఠశా లకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు శ్రీదేవి,వ్యాయామ ఉపాధ్యాయులు మల్లికార్జునరావు తెలిపారు. నేటినుంచి అనకాపల్లిలో జరగబోయే క్రీడా పోటీలలో పాఠ శాల నుంచి ఈ ముగ్గురు విద్యా ర్థులు పాల్గొంటారని తెలిపారు.ఎస్ జిఎఫ్ అండర్14 విభాగంలో రాష్ట్ర స్థాయి కోకో పోటీలు ఈ నెల 28నుండి 30 వరకు అనకాపల్లి జిల్లా లంకలపాలెంలో జరుగుతున్నాయని పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువు తున్న కేసలి పావని, సుమనము,లక్ష్మీ ప్రసన్న రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయి ఆడతారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, గ్రామ సర్పంచ్ ప్రతినిధి జగన్నాథం,గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## శ్మశాన వాటికకు దారేది. అధికారులారా! సెలవివ్వండి.!

**– మెరకముడిదాం యస్సీ కాలనీ వాసుల ఆవేదన!**



**మెరకముడిదాం నవంబర్ 26 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం దళిత వాడకు ఎన్నో ఏళ్లగా స్మశాన వాటిక లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. మండలం మెరకముడిదాం గ్రామంలో దళితుల స్మశాన వాటిక పరిస్థితి దయ నీయంగా ఉంది. పాలకులు వస్తున్నారు పోతున్నారు ఎవరిని అడిగినా, చెవులతో వింటున్నారు తప్ప చేతల్లో చేయడం లేదు. గ్రామం ఏర్పడినప్పటి నుండి దళితులకు సంబంధించి ఎవరైనా చనిపోతే పొలాల గుండా వెళ్లి పొలాలకి ఆనుకొనివున్న చెరువు గర్భంలో పూడ్చడం జరుగుతుంది. ఇదే విషియాన్ని చాలా సార్లు అధికారులు మరియు ప్రజాప్రతినిధులు వద్ద ప్రస్థావించగా, ఈనాటికి కూడా స్మశానానికి స్థలం కేటాయించలేదు. అధికారులైనా సమస్య పై స్పందించి స్మశాన వాటిక పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని దళితులు మొరపెట్టుకుంటున్నారు. ఇదిలా ఉండగా దళితులంతా ఏకమై ప్రజాప్రతినిధులు ఓట్లు కోసం వచ్చేటప్పుడు తమ సమస్యకు పరిష్కారం చూపనదే దళితవాడకు రావద్దని నాయకులను నిలదీసే యోచనలో దళితువాడ వాసులు ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు ఇకనైనా స్పంధించి స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని స్థానిక ఎంపీటీసీ బోనెల గోపి మరియు స్థానిక యస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు.

# ఇంజనీరింగ్ అధికారుల మైండ్ సెట్ మారాలి..!

- మున్సిపల్ సాధారణ సమావేశంలో కౌన్సిలర్లు మండిపాటు
- పురపాలక సంఘంలో భూ కబ్జాలపై మున్సిపల్ కమిషనర్ డేగ కన్ను వేయాలి
- వీధి లైటు లపై సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం తగదు
- వాడి వేడిగా సాగిన మున్సిపల్ సాధారణ సమావేశం

**పలాస, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఇంజనీరింగ్ అధికారులు మైండ్ సెట్ మారితేనే.. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు.గురువారం పలాస కాశీబుగ్గ పురపాల సంఘ సమావేశ మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో 8 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టారు.ప్రధానంగా మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారుల తీరుపై కౌన్సిల్ హాలులో సభ్యులు మూకుమ్మడిగా ధ్వజమెత్తారు.గడచిన నాలుగున్నర సంవత్సరాలు లో కాశీబుగ్గ స్మశాన వాటిక లో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు విషయంలో ఇంత వరకు ఆ ఫైల్ ఎక్కడుందో,అధికారులకు ఎన్నిసార్లు సమావేశంలో ప్రశ్నించిన గాని సమాధానం చెప్పకుండా దాటవేయడం ఎంతవరకు సమంజసమని సీనియర్ కౌన్సిలర్లు దుర్గా శంకర్ పండా,కర్రి మాధవరావు తో పాటు మరో కౌన్సిలర్ పప్పల ప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు.అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకపోతే వారు పనులు చేసేందుకు ఎలా ముందుకు వస్తారని, అదే విధంగా మున్సిపల్ పాలకవర్గం ఆమోదం తెలిపిన పనులకు టెండర్లు ఎందుకు పిలవడం లేదని కౌన్సిల్ సభ్యులు ఇంజనీరింగ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అంశంపై స్పందించిన చైర్మన్ బళ్ళ గిరిబాబు మాట్లాడుతూ ఇంతవరకు చేసిన అభివృద్ధి పనులకు గాను తక్షణమే పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ క్లియర్ చేయాలి అంటూ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ ఇ.శ్రీనివాసులు కు సూచించారు.కౌన్సిలర్ దుర్గా శంకర్ పండా మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై నిలదీయగా, సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ



శ్రీకాంత్ జోక్యం చేసుకొని మునిసిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత లేకపోతే సంబంధిత కాంట్రాక్టర్లకు ద్రవ్య బిల్లు ప్రక్రియను ఆపితే అర్థం ఉంటుందని, కానీ సక్రమంగా అభివృద్ధి పనులు చేపట్టిన వాటిపై బిల్లులు మంజూరు చేయకపోతే కొత్త టెండర్లకు కాంట్రాక్టర్లు ఎందుకు వస్తారని,ఈ విషయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలని సుతి మెత్తగా మాట్లాడారు.ఇంజనీరింగ్ శాఖ అధికారుల పనితీరుపై సభ్యులు మూకుమ్మడిగా ప్రశ్నల వర్షం కురిపించడంతో చైర్మన్ గిరిబాబు జోక్యం చేసుకొని కౌన్సిల్ హాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి తగిన రీతిలో చర్య తీసుకుంటామని బదులిచ్చారు.కౌన్సిల్ నిబంధనలు అతిక్రమించకూడదని అలాగే మున్సిపల్ అధికారులు కూడా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు.కౌన్సిలర్లకు, అధికారులకు మధ్య సమన్వయం ఉండాలని లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడతాయని,అందుచేత అధికారులు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని గిరిబాబు సూచించారు.కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో డి పట్టా భూములు కబ్జాకు గురవుతున్నాయని,వాటిని నియంత్రించేందుకు కమిషనర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.కౌన్సిలర్ కర్రి మాధవరావు మాట్లాడుతూ గత కొంతకాలంగా తన వార్డు తాళభద్ర లో వీధి దీపాలు పూర్తిగా పాడైపోయాయని తక్షణం వాటిని మరమ్మత్తులు చేయమంటూ అనేక మార్లు కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ మున్సిపాలిటీ పరిధిలో గల సచివాలయ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తమ వార్డు పరిధిలో రెండు హ్యాండ్ బోర్లు పాడైపోయాయని ఇంవరకు వాటిని మరమ్మత్తు చేయలేదని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు.తెదేపా కు చెందిన సీనియర్ కౌన్సిలర్ గురిటి.సూర్యనారాయణ మాట్లాడుతూ గతంలో తెల్ల రేషన్ కార్డుదారులకు ఇంటింటికి మంచినీటి కుళాయి సబ్సిడీ కింద మంజూరు చేస్తామన్నారని, ఆ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు.దీనిపై కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తాను ఇటీవలే కమిషనర్ గా బాధ్యతలు చేపట్టానని ప్రజా సమస్యలపై కౌన్సిలర్లు ప్రశ్నించిన అంశాలపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముందు నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కమిషనర్ శ్రీనివాసులకు చైర్మన్ గిరిబాబు తో పాటు కౌన్సిల్ సభ్యులంతా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బెల్లాల శ్రీనివాసరావు, సనపల సింహాచలం, బోర చంద్రకళ,సప్ప అమ్మోజి, సమర సోమేశ్, పోతనపల్లి ఉమా కుమారి, అంబటి మాధురి, దువ్వాడ సత్యవతి, శార్వాణ గీత, కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే రహదారులు అభివృద్ధి

- ఎచ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్
- జాతీయ రహదారికి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన



**రణస్థలం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం జే ఆర్ పురంలో జాతీయ రహదారికి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎచ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ఈఆర్ ) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రహదారులు అభివృద్ధి చెందాలంటే ఆనాడు బిజెపి హయాంలోనూ నాలుగు లైన్లు ఆరులైన్లో గా విస్తరించారు. అలాగే జేఆర్ పురంలో పెండింగ్ లో ఉన్నటువంటి జాతీయ రహదారి విస్తరణ మరలా కూటమి ప్రభుత్వంలో ఫ్లైఓవర్ బ్రిడ్జిగా నిర్మాణం పనులు చేపట్టడం సంతోషం కరమైనటువంటి విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజీ నాయుడు , ముక్కు ఆదినారాయణ , రౌతు శ్రీనివాసరావు, పిసిని హరిబాబు, దన్నాన మహేష్, నారాయణ శెట్టి శ్రీనివాసరావు, తిప్పాన బాబురావు, సుంకర రమణ, పిన్నింటి అన్నం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎంపి లు హాస్పిటల్స్ నడుపరాదు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత



**శ్రీకాకుళం, నవంబరు 27, మేజర్‌న్యూస్:** పిఎంపి లు హాస్పిటల్స్ నడుపరాదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత స్పష్టం చేశారు. పి.ఎమ్.పి. అసోసియేషన్లతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టిషనర్లు ఎవ్వరూ కూడా ఇంజక్షన్లు చేయరాదన్నారు. పి.యమ్.పి.లు ఎవ్వరూ హాస్పిటల్ నడుపరాదని, ఎవరైనా జ్వరం, దగ్గు, జలుబులతో వస్తే, చిన్న చిన్న వైద్యం మాత్రమే చేయాలని, సెలైన్స్ పెట్టడం, కుట్లు వేయడం వంటి వైద్యం చేయరాదని, అలాగే ఇన్ పేషంట్ రోగులను ఉంచరాదని హెచ్చరించారు. ఏ రోగికైనా వారు వైద్యం చేస్తుండగా ప్రమాద పరిస్థితి ఏర్పడినట్లయితే సంబంధిత పి.ఎమ్.పి. పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పి.ఎమ్.పి. అసోసియేషన్ అధ్యక్షులు వి. శిమ్మన్న, సెక్రటరీ ఎన్. లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల ప్రాతినిధ్య నివేదిక..




: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, నవంబరు 27 మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రాతినిధ్య నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లుతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తన సమావేశ మందిరంలో ఈఆర్ఓలు,ఎఇఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి న రిపోర్టు పరిశీలించారు. ఇచ్చాపురం 29.04 శాతం, పలాస 27.17శాతం, టెక్కలి 36.85 శాతం, పాతపట్నం 33.72 శాతం, శ్రీకాకుళం 34.61శాతం, ఆమదాలవలస 41.55 శాతం, ఎచ్చెర్ల 34.47 శాతం, నరసన్నపేట 41.14 శాతం పూర్తయిందని నివేదిక ద్వారా అధికారులు తెలిపారు. అలాగే తేది 06.01.2025 నుండి తేది 27.11.2025 వరకు ఫారం 6, ఫారం 7, ఫారం 8కి సంబంధించిన పూర్తికాని వాటి వివరాలు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సంబంధిత ఎన్నికల కంట్రోల్ మరియు బూత్ స్థాయి సిబ్బందికి ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రక్రియలో భాగమైన ఈఆర్ఓలు,ఎఇఆర్ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం...

- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.



**నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం, ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అంతర పాఠశాలల గ్రిగ్స్ ఆటల పోటీలను ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి గురువారం ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటలు ఆడటంతో ఆరోగ్యం కలుగుతుందని, ముఖ్యంగా ఆటలతో స్నేహబంధాలు మెరుగుపడతాయని పోటీ తత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా అవసరమని క్రీడలలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు రాణించాలని ఆ దిశగా కృషి చేయాలని వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పొందర కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర నరసింహులు, రాష్ట్ర రైతు కార్యదర్శి జల్లు చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు అడపా చంద్రశేఖర్, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, పిఎసిఎస్ చైర్మన్ ఇసా అప్పారావు క్లస్టర్ ఇన్చార్జ్ గొద్దు చిట్టిబాబు,రావాడ కృష్ణ, పూతి రమణ గారు, సర్పంచ్లు నాగేన సూరన్నాయుడు, డబ్బీరు కిరణ్, మానికల సూర్యనారాయణ, కొంక్యాన బాబ్జి, దుల్ల ఆనంద్, నాయకులు వెలుగు శ్రీరాములు, గొట్ట ధర్మ, కోట వెంకటరమణ, రాడ సుహాసిని, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పలువురికి సత్కారం

**- ముగిసిన నిత్య అన్నదానం**



**ఆరిలోవ, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9వ వార్డు , సంజయ్ గాంధీ కాలనీ , శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం చివరి రోజు కావడంతో ఆర్థిక సాయం, సహాయ సహకారాలు అందించిన పలువురుకి శ్రీ పోలమాంబ ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ వేదమంత్రాల మధ్య శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప శబరి పీఠం స్వాములు శాలువ, కండువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ నిత్య అన్నదాన కార్యక్రమానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ... స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా కలిగి ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, శ్రీ పోలమాంబ ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు, అయ్యప్ప స్వామిలు పాల్గొన్నారు.

## మధురవాడ గాయత్రీ వైద్య కళాశాల లో ఈడీ సోదాలు..!



**మధురవాడ : నవంబర్ 27 : మేజర్‌న్యూస్:** ప్రైవేట్ మెడికల్ కళాశాలలో జరుగుతున్న అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రత్యేక దృష్టి సారించాయి.గురువారం దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ సోదాలు జరుగుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 10 రాష్ట్రాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నట్లు అధికారులు ధృవీకరించారు.సీబీఐ కేసు ఆధారంగానే ఈ తనిఖీలు జరుగుతున్నట్లు అధికార వర్గాలు ధృవీకరించాయి. ఎన్ఎంసీ ప్రమాణాలు పాటించకుండానే అప్రూవల్స్ నేపథ్యంతో ఈ సోదాలు చేస్తున్నట్లు సమాచారం.ఇటీవలే మెడికల్ కౌన్సిల్ సభ్యులతో పాటు మెడికల్ కళాశాలల ప్రతినిధులను సీబీఐ ప్రశ్నించింది.ఈ క్రమంలో గురువారం ఇటు ఈడీ ప్రత్యక్ష దాడులకు దిగడం మళ్ళీ కలవరం మొదలైంది.ఏపీ, తెలంగాణల్లోని పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఈడీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. పలు కీలక డాకుమెంట్లను పరిశీలిస్తున్న అధికారులు.. మెడికల్ సీట్ల కేటాయింపులు సహా పలు అంశాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.విశాఖ మధురవాడ మారికవలస గాయిత్రి వైద్య కళాశాల లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ సోదాలు నలుగురు అధికారులు ఉదయం పది గంటల నుండి రాత్రి 8గంటల వరకు పలు డాక్యుమెంట్లు పరిశీలించినట్లు తెలుస్తోంది. సోదాలు నిర్వహించే సమయంలో ఇతర వ్యక్తులను, మీడియా సభ్యులను ఎవరిని అనుమతించ కుండా సోదాలు నిర్వహించారు. అధికారికంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఎటువంటి వివరాలను ఇంకా వెల్లడించలేదు.

## కమిషనర్ కు జన్మదిన శుభాకాంక్షలు



**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ జన్మదినం సందర్భంగా జీవీఎంసీ వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం కమిషనర్ కు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలను తెలిపారు.

# బిఏ నెంబర్స్ లేని బహుళఅంతస్తుల అక్రమ నిర్మాణాలు

- **ఈ నిర్మాణాలు వెనుక ఎవరున్నారు**
- **విశాఖలో ఎక్కడ లేని బరితెగింపు**
- **బడా బాబులు బాగు కొరకే నాయకుల తతంగం అంత**

సింహాచలం నవంబర్ 27 మేజర్ న్యూస్

మహా విశాఖ నగరపాలక సంస్థ జోనల్ కార్యాలయం 8 పరిధిలో 98 వ వార్డు సచివాలయం సంఖ్య 530,529,సింహాచలం నుండి అడివివరం బిఆర్టిసి రోడ్డు వెళ్లే ఇరుపక్కల బిఏ నెంబర్ తో పని లేకుండా దేవస్థానం నిర్మాణ పునరుద్ధరణ కొరకు విడుదల చేసిన ఆర్సి కాఫీ అడ్డం పెట్టుకొని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల వానిద్య సముదాయాలను నిర్మిస్తున్నారు ఆర్.సి.నం.సి1/2547/2008 తేదీ. 08-09-2017, రిఫరెన్స్,ఆర్సి, నంబర్ .10/2009/ ఏసీపీ-IV, డేట్. 08.09.2017 కమిషనర్,జీవీఎంసీ రిఫరెన్స్ నెంబర్లు మాత్రమే ఆధారం చేసుకుని ఎటువంటి అనుమతులు లేకుండా స్టిల్టు జి ప్లస్ ఫోర్,స్టిల్టు జి ప్లస్ ఫైవ్ వాణిజ్య సమోదాయాలను ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు జరుగుతూ హెూటల్స్,లాడ్జిలు గాను నిర్మాణాలను కొనసాగిస్తున్నారు విశాఖ నగరం మొత్తంలో రోడ్డు వైండింగ్లో అనేకమైన నిర్మాణాలను తొలగించారు అయినప్పటికీ విశాఖ నగరంలో ఎక్కడ లేని పరిస్థితులు ఈ ఒక్క సింహాచలంలోనే ఎందుకు జరుగుతుంది అన్న విషయాలు ప్రజలకు అర్థం కావడం లేదు అన్ని డాక్యుమెంట్స్ ఉన్న నిర్మాణాలకి స్టిల్టు జి ప్లస్ టు నిర్మాణానికి అనుమతులు ఉంటే ఏ డాక్యుమెంట్స్ లేకుండా, ఎల్ఆర్సి,టీడీఆర్ లేదు, ముఖ్యంగా అనుమతులకు సంబంధించి బిఏ నెంబర్ కూడా లేకుండా ఇంత భారీ నిర్మాణాలు జరుగుతున్నాయి పైపచ్చు ఈ నిర్మాణానికి ఏ బ్యాంక్స్ లోన్ లేవు ఎంత భారీ నిర్మాణం చేయడానికి వీరికి ధనం ఎలా సమకూర్తుంది ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ వారు కూడా ఈ నిర్మాణాలపై దృష్టి పెట్టాలి.. విశాఖ పట్నం జీవీఎంసీ జోన్ 8 పట్టణ ప్రణాళిక విభాగం సింహాచలం 98 వ వార్డు బిఆర్టిసి రోడ్ ఆనుకొని ఎటువంటి అనుమతులు లేకుండా



జరుగుతున్న నిర్మాణాలను జీవీఎంసీ కమిషనర్ నిలిపివేయాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు. కథనం కొనసాగింపు ఉంది.

## అన్నదాన కార్యక్రమం లో జగ్గుపల్లి ప్రసాద్ దంపతులు



**పద్మనాభం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** నిత్య అన్నదాన కార్యక్రమం లో బాగంగా దాత జగ్గుపల్లి ప్రసాద్ ఆర్థిక సహాయం తో 41వ చివరి రోజున పలు రకాల రుచులతో పసందైన దైవ ప్రసాదం భక్తులకు ఏర్పాటు చేయడం జరిగింది.కార్తీక మాసం పురస్కరించుకుని తగరపువలస బంగ్లామెట్ల వద్ద కొలువైన శ్రీ దుర్గాలమ్మ తల్లి గుడి వద్ద ప్రతీ ఏటా తన సొంత నిధులతో ఆధ్యాత్మిక సేవలో భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టే జగ్గుపల్లి ప్రసాద్ చివరిరోజు నాడు భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఆలయ పునర్నిర్మాణం చేపట్టిన నుంచి ఆలయానికి ఏదైనా ఆర్థిక సహాయం అవసరం అని చెప్పినా వెంటనే జగ్గుపల్లి ప్రసాద్ ముందుండి దైవ కార్యాలకు తమ సహాయ సహకారాలు అందజేస్తారని గురు స్వామి తమ్మిన సూరిబాబు అన్నారు.సూరిబాబు,దొంతల పైడిరాజు లు జగ్గుపల్లి ప్రసాద్ దంపతులు ను ఘనంగా సన్మానించారు.అనంతరం జగ్గుపల్లి ప్రసాద్ దంపతులు,ఆయన కుటుంబ సభ్యులు భవాని భక్తులు కు అన్నదాన ప్రసాదం వితరణ చేసారు.41 వ రోజు అన్నదాన కార్యక్రమం లో తగరపువలస తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి 3 వేలకు పైగా భవాని భక్తులు, అయ్యప్ప స్వామి మాలాదారులు,శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ విషయమై జగ్గుపల్లి ప్రసాద్ స్పందిస్తూ నేను నా కుటుంబం ఈరోజు సుఖసంతోషాలు తో ఉన్నాము అంటే దానికి బలమైన కారణం దుర్గా తల్లి దయ వలనే అని,నా జీవితంలో సిరిసంపదలు అదికారాలు ఉన్నా నా తొలి ప్రాధాన్యత ఆధ్యాత్మికత కే ఇస్తానని,ఏమి చేసినా ఎంత చెసినా తల్లికి తక్కువే అని,ఈరోజు దైవ ఆధ్యాత్మిక దీక్షాపరులు తో కలిసి పాల్గోవడం చాలా సంతోషంగా ఉందని ఆధ్యాత్మిక సేవలో నా ప్రయాణం చివరి వరుకూ సాగుతుందని అన్నారు.అన్నదాన కార్యక్రమం అని చెప్పగానే నా వెంట ఉండే తన అనుచరులు దగ్గరుండి బాధ్యత లు తీసుకొని తమ వంతు సేవలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో 1వ వార్డు వైసిపి పార్టీ అధ్యక్షులు జగ్గుపల్లి ప్రసాద్,1వ వార్డు తెలుగు దేశం పార్టీ అద్యక్షులు తమ్మిన సూరిబాబు,ఉపాధ్యక్షులు దొంతల పైడిరాజు, ప్రధాన కార్యదర్శి దండి చంటి, వైసిపి వార్డు బిసి సెల్ అధ్యక్షులు లంక రమేష్,చింతగుంట శివ,దుంప సాయి, సిమ్మల, ప్రశన్న, శ్రీను,శివ రామకృష్ణ,నాని,సతీష్,త్రినాద్, బంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బయోమైనింగ్ ప్లాంట్ల నిర్వహణ సంతృప్తికరం

**- ఫిబ్రవరి ఆఖరుకు బయోమైనింగ్ కార్యాచరణను పూర్తి చేయండి**

**- స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా**



**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లో గల బయో సి ఎన్ జి (బయో గ్యాస్), బయో మైనింగ్ ప్లాంట్ల నిర్వహణ సంతృప్తినిచ్చిందని, బయో మైనింగ్ ఫిబ్రవరి నెల ఆఖరకు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ, స్వచ్ఛభారత్ మిషన్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా అధికారులకు సూచించారు. గురువారం ఆమె మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కాపులుప్పాడ లో గల డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న బయో గ్యాస్ , బయో మైనింగ్ ప్లాంట్లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ కాపులుప్పాడలోని బయో గ్యాస్ ప్లాంట్ ఎప్పుడు మొదలైందని, రోజులో ఎన్ని టన్నులు గ్యాస్ ఉత్పత్తి జరుగుతుందని, గ్యాస్ రేటు ఏ విధంగా ఉందని, బయో గ్యాస్ ప్లాంట్ కు వ్యర్థాలను ఏ విధంగా సేకరిస్తున్నారని ఆరా తీశారు.బయో గ్యాస్ ప్లాంట్ నిర్వహిస్తున్న వైజాగ్ బయో ఎనర్జీ ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కేఎస్ రాజు మాట్లాడుతూ రోజుకు 30 టన్నుల వెజిటబుల్ , ఫుడ్ వేస్ట్ ప్లాంట్ కు వస్తుందని , వాటి ద్వారా సుమారు 1000 కేజీలు బయో సి ఎన్ జి ( కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ) ఉత్పత్తి జరుగుతుందని, 30 వేల లీటర్లు లిక్విడ్ ఫెర్మెంటెడ్ ఆర్గానిక్ మెన్యూర్ ఉత్పత్తి జరుగుతుందని, అది రైతులకు , నగరంలో జీవీఎంసీ అభివృద్ధి చేస్తున్న గార్డెన్ లకు సరఫరా చేయడం జరుగుతుందని ,అలాగే రోజుకు నాలుగు టన్నుల వరకు సాలిడ్ మెన్యూర్ ఉత్పత్తి అవుతుందని అది కూడా రైతుల ఆర్గానిక్ ఫార్మింగ్ కొరకు రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని , అదనంగా ట్రైల్ బేసిస్ లో ఫాస్ఫరస్ రిచ్ ఆర్గానిక్ మెన్యూర్ మార్కెట్లో విడుదల చేయుట కొరకు డెవలప్ చేయబడుతుందని జాయింట్ సెక్రటరీకు , కమిషనర్ కు వివరించగా..., జాయింట్ సెక్రెటరీ బయోగ్యాస్ ప్లాంటు లో కలియతిరిగి జరుగుతున్న వేస్ట్ ప్రాసెస్ ను , అక్కడ ఉత్పత్తి అయిన పలు ఆర్గానిక్ మెన్యూర్ లను, లిక్విడ్ ఫర్మెంటెడ్ ఆర్గానిక్ మెన్యూర్ ను పరిశీలించి ప్లాంట్ నిర్వహణను మరింత మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కు సూచించారు.అనంతరం జాయింట్ సెక్రెటరీ బయోమైనింగ్ ప్లాంట్ ను సందర్శించి ,బయో మైనింగ్ ఇప్పటివరకు ఎన్ని లక్షల టన్నులు చేశారని అడిగి తెలుసుకుని, మొత్తం 14 లక్షల టన్నుల వ్యర్థాలలో ఆఖరు దశలో మూడు లక్షల టన్నులు నిర్వహిస్తే పూర్తవుతుందని అధికారులు తెలపగా బయో మైనింగ్ ఇంకా మెరుగైన విధంగా నిర్వహించాలన్న దానిపై ఆలోచించాలని, బయో మైనింగ్ నిర్వహణ సంతృప్తినిచ్చిందని ,బయోమైనింగ్ నిర్వహణ 2026 ఫిబ్రవరి నెల ఆఖరకు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని , జీవీఎంసీ కమిషనర్ కు జాయింట్ సెక్రటరీ సూచిస్తూ... బయోగ్యాస్ ,బయోమైనింగ్ ప్లాంట్లు నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, సహాయక వైద్యాధికారి డాక్టర్ ఎల్ .రవి కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ పి ఎస్ ఆర్ మూర్తి, శానిటరీ సూపర్వైజర్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.




# సాయికృష్ణ సహకారంతో పేటకట్టు రైతులకు విద్యుత్ వెలుగులు



**మునగపాక, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామ రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మరో మంచి పనికి ముందుకొచ్చారు. గత నెలలో జరిగిన మునగపాక రైతు సంఘం సమావేశంలో, “మహిళలు మరియు రైతులు చీకట్లో పొలాలకు వెళ్లే దారులు నడవడంలో ఇబ్బంది పడకూడదు” అని ప్రకటిస్తూ, 12 మూల సంఘాల పరిధిలోని చేలకు సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల క్రితం ములబందగోడి చేలను విద్యుత్ కాంతులతో నింపిన సాయికృష్ణ, రైతుల నుండి విశేష అభినందలు అందుకున్నారు. గురువారం ఉదయం పేటకట్టు మూల సంఘం పరిధిలోని చేలకు వెళ్లి స్వయంగా పర్యవేక్షిస్తూ వీధి దీపాల ఏర్పాటు చేశారు. సాయంత్రానికి అన్ని స్థంబాలకు లైట్లు అమర్చడంతో, రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి విద్యుత్ వెలుగులను అందుబాటులోకి తీసుకువచ్చారు. చీకట్లో చేలకు వెళ్లాల్సి వచ్చి ఇబ్బంది పడుతున్న మహిళలు, రైతులు ఈ కార్యక్రమంతో సాయికృష్ణకు ధన్యవాదాలు తెలియజేసారు. రైతులకు మహిళలకు ఉపయోగపడే విధంగా సాయికృష్ణ చేసిన ఈ మంచికి మాజీ జడ్పీటీసీ మల్ల సంజీవరావు, పేటకట్టు మూల సంఘం అధ్యక్షులు మళ్ల చిన జగ్గారావు రైతులు, పరదేశి నాయుడు, వెంకట అప్పారావు, పరశురాం,సాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

# లింగ వివక్షత లేని సమాజం కోసం కృషి చేద్దాం



**రావికమతం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలని వెలుగు సి సి కృష్ణ కోరారు. లింగ వివక్షత పై అవగాహనకు గురువారం మండల కేంద్రంలో వెలుగు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సెర్ఫ్ ఆదేశాల మేరకు డిసెంబర్ 23 వరకు వెలుగు ఆధ్వర్యంలో లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా ర్యాలీలు సమావేశాలు డిబేట్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్త్రీ పురుష బేధం లేని సమాజ స్థాపన వరకు అన్ని వర్గాల వారు బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు.

# స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సహకారంతో నూకాలమ్మ ఆలయ పునర్నిర్మాణంలి

**- శరవేగంగా పనులు కు కృషి**

**: కౌన్సిలర్ చింతకాయల పద్మావతి**



**నర్సీపట్నం, నవంబరు 27, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్లుగా నిలిచిపోయిన నూకాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి చొరవతో తిరిగి వేగవంతం చేస్తున్నట్లు ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి తెలిపారు. నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా పాత ఆలయంలోని అమ్మవారిని గురువారం ఆలయ ప్రాంగణంలోని బాలాలయంలోకి ఆవాహన చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు రేజేటి సీతారామాచార్యుల బృందం అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ... పురాతన ఆలయం స్థానంలో నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో, అమ్మవారి కలశాన్ని బాలాలయంలో ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలోనే ఈ ఆలయ నిర్మాణం కోసం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి కుటుంబం రూ. 10 లక్షలు విరాళంగా అందించిందని, ప్రభుత్వ పరంగా రూ. 40 లక్షలు మంజూరు చేయించారని గుర్తు చేశారు. అయితే, గత ఐదేళ్ల పాలనలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఆలయ నిర్మాణంపై గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రితో మాట్లాడి, ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులపై చర్చించారన్నారు. ఈ క్రమంలో స్పీకర్ గారి కుటుంబం తరపున మరో రూ. 10 లక్షలు, ప్రభుత్వం నుండి రూ. 40 లక్షలు నిధులు సమకూర్చి ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నర్సీపట్నంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా దుర్గాలమ్మ, అయ్యప్ప స్వామి, సాయిబాబా ఆలయాలతో పాటు నూకాలమ్మ, మరిడమ్మ వంటి అమ్మవార్ల ఆలయాలను గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాస్, దేవాదాయ శాఖ ఈవో సాంబశివరావు, టిడిపి కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థను రద్దు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- కొత్తపెంటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**: కలెక్టర్ విజయకృష్ణన్**



**దేవరాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** దళారి వ్యవస్థను రద్దు చేయడమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. మండలంలోని కొత్తపెంటలో రైతులకు సౌలభ్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, కలెక్టర్ విజయకృష్ణన్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రైతు అమ్మిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర పెంచిందన్నారు. క్వింటాకు 2389 రూపాయలు ధాన్యం అమ్మిన రెండు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలో జమవుతాయన్నారు. రైతుకు పెట్టుబడి సాయం కింద మూడు విడతల్లో 20 వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రస్తుతం ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించమన్నారు. అవసరమైతే కేంద్రాలు పెంచుతామని కలెక్టర్ విజయకృష్ణన్ స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లు వరకు తీసుకువెళ్లే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గంలో 20 కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ముందస్తుగా ప్రారంభమయ్యాయని తెలిపారు. ధాన్యం కొనుగోలులో జాప్యం జరిగిన, సమీక్ష వచ్చిన వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.గతంలో కలిగొట్ల- వేచలం వంతెన నిర్మాణానికి నాలుగు కోట్ల 50 లక్షలు రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. దీనిపై కలెక్టర్ దృష్టి సారించాలని, కొత్తపెంట గ్రామాన్ని కె కోటపాడు మండలంలో చేర్చడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందించిన విత్తనాలను అందజేశారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని మార్చరైజ్ చేసే విధానం, గ్రేడింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట వెలమ కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్ పీవీజీ కుమార్, రైవాడ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, డీఎస్ఓ కె వి ఎల్ ఎన్ మూర్తి, డి ఎం జె. జయంతి, ఆర్డీవో ఎస్ కె ఆయిషా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎం. ఆశాదేవి, ఏడివో సి హెచ్. రవీంద్రనాథ్ ప్రత్యేక అధికారులు మంజులవాణి, తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు, స్థానిక వ్యవసాయ అధికారిణి ఎల్ వై కాంతమ్మ, మండల విస్తరణ అధికారి కిరణ్ కుమార్, సర్పంచ్ రొంగలి వెంకటరావు (నీలిమా), స్థానిక నాయకులు చిరికి గోవింద తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో వీఆర్వో

**- తహశీల్దార్ కార్యాలయం వద్ద రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు**

**క్రైం బ్యూరో: నవంబర్ 27, మేజర్‌న్యూస్:** స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ఏసీబీ దాడుల్లో మారేడుపూడి, అక్కిరెడ్డిపాలెం గ్రామాల వీఆర్వో మాణిక్యం సూర్యనారాయణ రైతు నుంచి లంచం తీసుకున్న వెంటనే రెడ్ హ్యాండెడ్ గా పట్టకున్నామని విశాఖపట్నం ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సాలాపు శ్రీనివాసరావు తన తండ్రి సంజీవరావు ఈ ఏడాది మే 30 న చనిపోవడంతో రెవెన్యూ రికార్డులను తన తల్లి దేముడమ్మ పేరున మార్చాలని సెప్టెంబర్ నెలలో మ్యూటేషన్ దరఖాస్తు చేసుకున్నారని, నేటివరకు పేరును మార్పు చేయకుండా వీఆర్వో తాత్సారం చేస్తున్నారని, మొత్తం 24 సర్వే నంబర్లలో 3 ఎకరాలన్నర వరకు చేయాల్సి ఉందని, 19 నంబర్లు చేసి 5 నంబర్లు చేయడానికి 50 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారని, 30 వేలకు ఒప్పందం చేసుకుని 20 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు. ఈ విషయమై బుధవారం మధ్యాహ్నం విశాఖ ఏసీబీ కార్యాలయానికి రైతు వచ్చి చేసిన ఫిర్యాదు మేరకు దాడులు చేశామన్నారు. ప్రభుత్వ అధికారులు లంచం అడగకూడదని, అడిగితే విశాఖ డీఎస్పీ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని లేదా టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబరుకు ఫిర్యాదు చేయాలని కోరారు.






## విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత పరిశీలించిన ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్



**సీతానగరం నవంబర్ 27 మేజర్ న్యూస్ :** సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలను బుధవారం ఎంపీడీవో ఎంఎల్ఎన్ ప్రసాద్ పరిశీలించారు. ఈమేరకు మధ్యాహ్నం భోజనం పథకంలో విద్యార్థులకు అందించే భోజనాన్ని. పాఠ శాల రికార్డులను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా మిడ్ డే మీల్స్ నిర్వాహకులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలలో మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూను వంట నిర్వాహకులు పక్కాగా పాటిం చాలని విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని సూచించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలతో మాట్లాడుతూ ప్రభుత్వ చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం కూడిన భోజనం అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వ ఈ పథకం ప్రవేశం పెట్టారని అది గమనించుకొని వండేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# పాత్రికేయుల సంక్షేమానికి కృషి

**– మీడియా సిబ్బంది, కలెక్టరేట్ కుటుంబాలకు ఉచిత కంటి పరీక్షలు : జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి**





**పార్వతీపురం, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** జిల్లాలో పని చేసే ప్రింట్&ఎలక్ట్రానిక్ పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో పాత్రికేయులకు ఉచిత కంటి పరీక్షల శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయులు నిరంతరం పని ఒత్తిడితో ఉంటారని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలని సూచించారు. అందుకే పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నిపుణులైన కంటి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. కంటి చూపు పరీక్షలు, ఇతర దృష్టి సంబంధిత సమస్యలను గుర్తించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స విధానాలపై అవగాహన కల్పించారు. సామాజిక బాధ్యతలో భాగంగా, ప్రజలకు నిరంతరం సమాచారం అందించే మీడియా సిబ్బంది, పరిపాలనలో భాగమైన కలెక్టరేట్ కుటుంబాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.



## సబ్ కలెక్టర్ సుడిగాలి పర్యటన





**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం గొట్ట మంగళపురంలో జరుగుతున్న గ్రామకంఠ స్వమిత్వ సర్వేని సబ్ కలెక్టరు స్వప్నిల్ పవార్ పరిశీలించారు. సర్వే ఖచ్చితత్వముతో చేసి గ్రామములో ఉన్న పంచాయితీ ఆస్తులను గుర్తించి రిజిస్టర్‌లో నమోదు చేయలని యం.పి.డి.ఓ రంగారావుకి మరియు పంచాయితీ కార్యదర్శికి ఆదేశించారు. అనంతరం పాలకొండ టౌన్‌లో తమ్మినాయుడు స్కూల్ దగ్గరలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణ పనులను సబ్ కలెక్టరు స్వప్నిల్ పవార్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చెయ్యాలని ఆదేశించారు. మండలంలో సింగన్నవలస దగ్గర ఉన్న అప్పన్నమ్మ రైస్ మిల్లును సబ్ కలెక్టరు స్వప్నిల్ పవార్ పరిశీలించారు. ఈయన తో పాటు మండలం పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తోటపల్లి ఐటీడీఏ పార్కు పునః ప్రారంభం

**– ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి, కలెక్టర్ ప్రభాకర్ రెడ్డిలు**









**గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** తోటపల్లి ప్రాజెక్టు కుడి మట్టి కట్టకు ఆను కుని పార్వతీపురం ఐటీ డీఏ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన పార్కును గురువారం కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో పాటు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి, పార్వతీ పురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి యశ్వంత్ కుమార్ రెడ్డిలు ప్రారంభిం చారు.ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం జరిగిన సమావేశంలో స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించే లక్ష్యంతో ఈపార్కును కొత్తదనం ఉట్టిపడేలా, అన్ని హంగులతో పున రుద్ధరించడంతో పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నా రు.అనివార్య కారణాలు వల్ల తోట పల్లి ప్రాజెక్టులో నిలిచిపోయిన వోటర్ రైడింగ్ సదుపాయాన్ని తిరిగి పునః ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా పార్కులో అనేక కొత్త సౌకర్యాలు హంగులు అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు.సందర్శకులు తోటపల్లి బ్యారేజ్ అందాలను వీక్షించడానికి సెల్ఫీలు తీసుకోవడానికి వీలుగా ప్రత్యేకమైన వ్యూ పాయింట్స్ మరి యు సెల్ఫీ స్పాట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.కుటుంబ సభ్యు లతో కలిసి వచ్చి విశ్రాంతి తీసుకు నేందుకు వీలుగా బీచ్ ఫీల్ వచ్చేలా ఏర్పాట్లు చేయడం పట్ల అభినం దించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ పార్కు పునరుద్ధరణ పనులను ఎప్పటికప్పుడు జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి పర్యవేక్షించి, స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంపై సంతోషం వ్యక్తం చేశారు.పార్కును అందంగా, ఆహ్లాద కరంగా తీర్చిదిద్దడమే కాకుండా ఫుడ్, డ్రింక్స్, వాటర్ వంటి ప్రాథమిక అవసరాల కోసం కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించడం జరిగిం దన్నారు.ప్రీ వెడ్డింగ్ లేదా పిల్లల ఫోటో షూట్‌లు, ఇతర శుభ కార్య క్రమాల కోసం ఇక్కడే ఫోటోగ్రాఫర్ మరియు అవసరమైన ఎక్విప్ మెంట్‌ను అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఇక్కడ వాతావ రణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుం దని, ఈసౌందర్యాన్ని, బోట్ రైడింగ్ మరియు ఫోటో షూట్ సదుపాయా లను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తోటపల్లి బ్యారేజ్ అందాలను తిలకించడానికి ఈ పార్కు ఒక చక్కటి గమ్యస్థానం అని వారు పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనూతన పార్కు స్థానిక ప్రజలకు, ముఖ్యంగా పిల్లల కు, ఉల్లాసంగా గడిపేందుకు ఒక చక్కటి వేదికగా ఉపయోగపడు తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, పార్వతిపురం డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం సుధారాణి, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, టీడీపీ నాయకులు మ్రాపు పురుషోత్తం నాయుడు,మరడాన తవిటి నాయుడు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు(రాంబాబు), మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణస్వామి, కురుపాం ఏ ఎం సి డైరెక్టర్ అంబటి రామక్రిష్ణ, మూడ డ్ల అప్పారావు, మండల తహసిల్దార్ పాము బాల, ఎం పి డి వో జి పైడి తల్లి,ఐటిడిఏ జె ఈ తిరుపతిరావు, మండల వెలుగు ఏపీఎం పెదరెడ్ల అప్పలనాయుడు తదితరులు పాల్గొ న్నారు.




# ధాన్యం రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ సహాయకులు



**తెర్లాం, నవంబరు 27, మేజర్ న్యూస్ :** పరి పంట జరిపిన రైతులు తమ ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు ఈ నియమాలు పాటించాలనీ వి. చిన్నయ్య పేట అర్.బి.కే వ్యవసాయ సహాయకులు సాయి కుమార్ అవగాహన కల్పించారు. గురువారం చిన్నయ్య పేట రైతులతో మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాస రావు ఆదేశాలమేరకు రైతులు తమధాన్యాన్ని మిల్లులకు తరలించి ముందు ఈ క్రాప్ అయిందా..లేదా చూసుకోవాలి. ముందుగా వ్యవ సాయ సహాయకునితో షెడ్యూల్ ప్రాప్తికి సమీపంలో గల సచివాలయం వద్ద ఉన్న సాంకేతిక సహాయకునీదగ్గరకు వెళ్లి ట్రక్ షీట్ జెనరేట్ చేయించుకొనే ముందు కస్టోడియన్ లేదా వీఆర్వో తో అనుమతి తీసుకొని మి ధాన్యపు ట్రాక్టర్ లేదా లారీ వాహనం నెంబర్ మిల్లు యజమాని ఇచే రసీదు సాంకేతిక సయానికిచ్చి ట్రక్ షీట్ జెనరేట్ చేయించుకొని మిల్లుకు తరలించి 24 గంటల లోపు బిల్లులు చెల్లింపులకు మార్గం సుగమం అవుతుంది అని తెలిపారు. అందుకు రైతులు ఈ విషయాన్ని పరిపూర్ణంగా తెలుసుకొని మీ ధాన్యాన్ని మిల్లులకు తరలించి లబ్ధి పొందాలని ఆయన సూచించారు. కార్య క్రమంలో ఆయనతో పాటు వి.చిన్నయ్య పేట పాముల వలస ఎం.బి. వలస చుక్కవలస వెంకటాపురం రైతులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి



**నెల్లిమర్ల, నవంబరు 27, మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రిజిస్ట్రార్ డాక్టర్ పి. పల్లవి హితవు పలికారు. ఈ నెల 11న పాయకరావుపేట లో హోమ్ మంత్రి పి.అనిత, డిఐజి గోపినాథ్ జెట్టి మత్తు పదార్థాలు సేవించిరాదని ప్రారంభించిన సైకిల్ ర్యాలీ గురువారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంనకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నేడు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే ఉన్నత లక్ష్యాలు చేరుకోగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న భోగాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల విద్యార్థులు అనేక అనర్థాలు తెచ్చుకుంటున్నారన్నారు. దీనివల్ల వారి భవిష్యత్ ఆగమ్యగొచరంగా మారుతుందన్నారు. మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు హోమ్ మంత్రి ఈ సైకిల్ ర్యాలీ ని ప్రారంభించారని వివరించారు.ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు ఆ సమాచారం తెలియజేయాలన్నారు 1972 లేదా 112 నెంబర్ నకు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్ పట్ల కూడా యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సన్యాసినాయుడు, దుర్గా ప్రసాద్, రాజేష్, ట్రైనీ ఎస్సై సాయిరాం, 25 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

### ఎల్.కోట మండలంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# ముమ్మరంగా సాగుతున్న కోటి సంతకాల సేకరణ : ఎంపీపీ గేదెల



**లక్కవరపు కోట, నవంబర్ 27 (మేజర్ న్యూస్) :** మండలంలో పలు గ్రామాలలో కోటి సంత కాల సేకరణ ముమ్మ రంగా వైసీపీ శ్రేణులు ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ముమ్మ రంగా కొనసాగిస్తున్నారు. చందులూరు, లింగం పేట, మార్లపల్లి, కిత్తన్నపేట, గ్రామాల్లో బుధవారం భీమాలి గానివాడ గ్రామాలలో గురువారం రోజున ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో లక్కవరపుకోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావుఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోందిఅని. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో మాజీ ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు సూచనల మేరకు, ప్రజల ఆరోగ్యం–విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు యడ్ల కిషోర్ కుమార్, వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట్యాడ శ్రీనివాసరావు, రంగాపురం సర్పంచ్ ఆవాల సత్యనారాయణ, సీనియర్ నాయకులు యడ్ల సత్యారావు, బోకం అప్పారావు, జీపీఎస్, సబ్బవరపు రాము, గోగాడ సన్నిబాబు గారు, ఎంపీటీసీ వీరబాబు, చందులూరు వైస్ సర్పంచ్ రామారావు, పిల్లల జ్యోతిరామ్, దుక్క రమణ వైస్ ఎంపీపీ శ్రీ ముదునూరి శ్రీనివాస్ రాజు గారు, ఎక్స్ ఎంపీటీసీ సూరి నాయుడు గారు, బిమాలీ సర్పంచ్ కొయ్యన కృష్ణ, రంగాపురం సర్పంచ్ ఆవాల సత్యనారాయణ, బీమాలి సోషల్ మీడియా కన్వీనర్, గణేష్, గేదెల సూర్యనారాయణ ,గానివాడ సర్పంచ్ రవ్వ శివ శంకర్, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జెసి రాజుకు బాస్ (బ్రదర్ ఆఫ్ సోషల్ సర్వీసెస్) పురస్కారం



**బొబ్బిలి, నవంబర్ 27: మేజర్ న్యూస్ :** విజయనగరానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ స్పార్క్ సొసైటీ 19 వ వార్షికోత్సవం సందర్భంగాశ్రీ వ్యాస నారాయణ స్వామి ఆలయ దేవస్థానం ప్రాంగణంలో పలు కార్యక్రమాలను నిర్వహించింది. ముందుగా శ్రీ శృంగేరి శారదాపీఠం గురుపరంపర శ్రవణ స్వామి వారి ఆధ్వర్యంలో మహా చండీ హోమం మహా పూర్ణాహుతి శ్రీనివాస కళ్యాణం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్పార్క్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా సమాజానికి ఉత్తమ సేవలు అందించేవారికిల్ ప్రదానం చేసే బాస్ బ్రదర్ ఆఫ్ సోషల్ సర్వీస్ అవార్డును ఈ సంవత్సరం బొబ్బిలికి చెందిన కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, రోటరీ జిల్లా చైర్మన్ ,మానవతా వాది జెసి రాజుకు వేద మంత్రోత్సరణాల మధ్యన శృంగేరి శారద పీఠం గురుపరంపర్య శ్రవణ స్వామి వారి ఆధ్వర్యంలో జె సి రాజు దంపతులను ఘనంగా సత్కరించి పురస్కారాన్ని అందచేశారు. మానవతా దృక్పథంతో,నిస్వార్థంగా జె సి రాజు అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం వేద ఆశీర్వచనం సత్కార, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో స్పార్క్ సొసైటీ అధ్యక్షురాలు భవాని పద్మనాభం దంపతులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కొండగుంపాం శ్మశాన వాటికలో

# శివుని విగ్రహం ఆవిష్కరణ



**నెల్లిమర్ల, నవంబరు 27, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలంలోని కొండగుంపాం శ్మశాన వాటికలో కూటమి నాయకులు గురువారం శివుని విగ్రహం ఆవిష్కరించారు. కలిశెట్టి గోవిందరావు కుటుంబ సభ్యులు తన కుమారుడు కలిశెట్టి హరినాథ్ స్మారకార్థం ఏర్పాటు చేసిన శివుని విగ్రహాన్ని కూటమి నాయకులు పతివాడ గోవిందరావు, మొయిద లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివుడు శ్మశానంలో ఎందుకుంటాడంటే మానవుడు జీవించి ఉన్నంతవరకూ అహంకారంతో నాకు అంతా తెలుసు డబ్బు ఉందని భావిస్తాడు కాని మరణానంతరం ఎవరూ తోడుండరు భయానక ఏకాంతంలో తాను ఒంటరిగా రోదిస్తాడని చెప్పారు. తాను మనతో ఉన్నానని భరోసా ఇవ్వడానికి శివుడు శ్మశానాలలో సంచరిస్తాడని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పతివాడ అప్పారావు(అప్పు) పతివాడ శంకరరావు, పతివాడ బుజ్జి, యడ్ల పైడన్న, పతివాడ వెంకటరావు, నడిపేన రామారావు, నడిపేన సన్యాసిరావు, పతివాడ సుబ్రహ్మణ్యం, కలిశెట్టి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 29న బాడంగి మండల పరిషత్ బడ్జెట్ సమావేశం

**బాడంగి, నవంబర్ 27 (మేజర్ న్యూస్) :** బాడంగి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 29న ఉదయం 11.00 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్. రామ కృష్ణ తెలిపారు. ఓ సందర్భం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025–26 సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్, 2026–27 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్‌పై సమగ్రంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మండలో గల ఎంపీటీసీలు, కో–ఆప్టడ్ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు తప్పని సరిగా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు. కీలక ఆర్థిక నిర్ణయాలు తీసు కోబోయే ఈ సమావేశం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నందున ప్రతి సభ్యుడు,అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బొబ్బిలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి

### – ఎమ్మెల్యే బేబినాయన





**బొబ్బిలి, నవంబర్ 27: మేజర్ న్యూస్ :** బొబ్బిలిని మరంత సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని బొబ్బిలి శాసన సభ్యులు బేబీనాయన అన్నారు. మున్సిపల్ పార్కు వద్ద నూతనంగా నిర్మించిన ఐలవ్ బొబ్బిలి థీమ్ పార్కును ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.అదేవిధంగా, బొబ్బిలి రైల్వే ఫ్లైఓవర్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి రోప్ లైన్స్ ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు,మున్సిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన మరియు బిజెపి నాయకులు, సామాన్య ప్రజలు పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.

### రుణాలతో జీవనోపాధులు ఏర్పాటు చేసుకుని

## స్వయం సమృద్ధి సాధించాలి



**నెల్లిమర్ల, నవంబరు 27, మేజర్ న్యూస్ :** సంఘం సభ్యులు తీసుకున్న రుణాలతో జీవనోపాదులు ఏర్పాటు చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని డిఆర్ డిఎ సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎ చిరంజీవి సూచించారు. గ్రామైఖ్య సంఘాలకు కొత్తపేట సచివాలయం లో గురువారం ఎపిఎం సురేష్ ఆధ్వర్యంలో రెండో రోజు శిక్షణ కొనసాగింది. శిక్షణలో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక భద్రత, ఆస్తులు సృష్టి, ప్రవర్తనలో మార్పుకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచి అట్టాడ శ్రీను, డిపిఎంతో పాటు ఎపిఎంలు పద్మ, సురేష్, సింహాచలం, భవాని, అప్పలనాయుడు, కుమార్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**నెల్లిమర్ల, నవంబరు 27, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీఓ రామకృష్ణ రాజు వెల్లడించారు. మండలంలోని మధుపాడ గ్రామంలో ఇంటింట చెత్తసేకరణను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ డబ్ల్యూపిసి పనితీరును కార్యదర్శిని అడిగి తెలుసు కున్నారు. తడిపొడి చెత్తలను వేరుగా సేకరించి ఎస్ డబ్ల్యూపిసికి తరలించా లని సూచించారు. ప్రతి రోజు విధిగా గ్రామంలో చెత్తను సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు నల్లం శ్రీను పాల్గొన్నారు.

# తెర్లాం మాజీ కోపరేటివ్ అధ్యక్షులు ఇకలేరు ..!

### ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బేబీ నాయన





**తెర్లాం, నవంబరు 27, మేజర్ న్యూస్ :** తెర్లాం మాజీ కో-ఆపరేటివ్ అధ్యక్షులు నర్సుపల్లి అప్పలస్వామి (86) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొంతకాలం నుంచి చిన్న చిన్న ఆరోగ్య సమస్యల మినహా ఆరోగ్యంగా తిరుగుతూ అందరిని తన చిరునవ్వుతో పలకరించేవారు. ఆయన ప్రభుత్వ పశువుల ఆసుపత్రి లో మొదట కాంపౌండర్‌గా పనిచేస్తూ అసిస్టెంట్ డాక్టర్‌గా సేవలందించి పదవీ విరమణ చేశారు. అనంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసి తొలుత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ నిర్వచనీయమైన సేవలు అందించారు. అలాగే వైయస్సార్ పార్టీ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ పార్టీకి అంకితభావంతో పనిచేసే ఆ పార్టీ నాయకుల మన్ననలు పొందారు. అలాగే పార్టీలో ఉంటూ వైఎస్సార్ ప్రభుత్వం లో తెర్లాం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా పనిచేసి సొసైటీ ఆర్థిక ప్రయోజనాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకున్నారు. 2019లో వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయన సతీమణి అన్నపూర్ణ తెర్లాం మండల అధ్యక్షురాలు పదవిని చేపట్టే విధంగా చర్యలు తీసుకుని ఆమె వెన్నంటి ఉండి నడిపించి విజయానికి కృషి చేశారు అయితే అతనికి ముగ్గురు కుమారులు పెద్దవాడు నర్సు పల్లి వెంకటేశ్వరరావు ప్రసాద్ మాస్టారు చిన్ని వారి కుమారులు. పిల్లలు కూడా తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ అతని ఇచ్చే సలహాలను పాటిస్తూ పెద్ద కుమారుడు నర్సు పల్లి వెంకటేశ్వరరావు తొలిత వ్యాపార రంగం నుంచి రాజకీయ రంగం ప్రవేశం చేసి తండ్రి బాటలో పయనించారు. ఈ మేరకు బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ ఎస్.వి.కే. కే రంగారావు బేబీ నాయన సహచరణగా ఉంటూ ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వెంకటేశ్వరరావు ప్రస్తుతం తండ్రి చేపట్టిన తెర్లాం కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా ఇటీవల బాధ్యతలు కూడా చేపట్టారు. ఇక రెండో కొడుకు ప్రసాద్ మాస్టారు. ఉన్నత చదువులు చదివి విద్యారంగంలో విరాజిల్లుతున్న ఆయన మకుటం లేని మనిషిగా పేరు సంపాదించుకునీ వస్తున్నారు. చిన్న కొడుకు చిన్ని ఒక ప్రక్క ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మరోపక్క వ్యాపార రంగాలలో కూడా అనుభవం సంపాదించుకొని తండ్రి మాట జవదాటనే కొడుకు గానే కొన సాగుతూ వస్తున్నారు. ఒక దశలో ఆ ఇంట్లో రాజకీయ పదవులు అందరిని వరింపజేసి వారి చేత మండల ప్రజల సేవలను చేయించుకునే విధంగా వారి సేవలు వర్ణనాతీతం. అయితే నర్సుపల్లి అప్పలస్వామి కనుమరుగయ్యాంత వరకు అతను ఆరోగ్య రీత్యా వయా వృధాత్వాన్ని తెలియ నీయుకుం డా తిరుగాడుతో అతను శ్వాస విడిచిపెట్టడం చాలా అదృష్టంగానే అందరు భావిస్తున్నారు.

**అప్పలస్వామి భౌతికకాయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బేబీ నాయన :** తెర్లాం మాజీ కో-ఆపరేటివ్ అప్పుల స్వామి మరణ వార్త విన్న బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కే కే రంగారావు గురువారం హుటాహుటిగా వచ్చి భౌతికకాయాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి సంతాపాన్ని తెలియజేశారు అనంతరం కుటుంబ సభ్యులు తో మాట్లాడుతూ అప్పలస్వామి అతను చాలా అదృష్టవంతుడని ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమే అయినప్పటికీ మంచి మరణం పొందిన వ్యక్తిగా భావించారు. అలాగే పెద్ద కుమారుడు నర్సిపల్లి వెంకటేశ్వర రావు ను కుటుంబ సభ్యులను ఓదార్చే ధైర్యాన్నింపారు . ఆయన ఆత్మ శాంతించాలని అతని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు ఉంటాయని ఆయన తమ తన హృదయ ఆవేదన తో పలికారు.

**అప్పలస్వామి మృతికి పలువురు సంతాపం :** బుధవారం తెల్లవారు ఝామున మరణించిన నర్సుపల్లి అప్పలస్వామి మృతిని తెలుసుకున్న మండల రాజకీయ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల అధికార యంత్రాంగం పలువురు భౌతికకాయాన్ని సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తేంటు లక్షుం నాయుడు బొబ్బిలి ఏఎంసి చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు మాజీ జెడ్పిటిసిలు తెంటు సత్యంనాయుడు మాజీ ఎంపీపీ బోడెల సింహాచలం స్థానిక సర్పంచ్ బోనె ల రూప ఎంపిటిసి గోండెల ఆనంద్ పలు గ్రామాల నుంచి తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి అంత్యక్రియల పాల్గొని నీరాజనాలు పలికారు.

## గొల్జాంలో శంకర్ ఫౌండేషన్ వారి ఉచిత కంటి వైద్య శిబిరం



**లక్కవరపుకోట, నవంబర్ 27 (మేజర్ న్యూస్) :** మండలంలోని గల్జాం గ్రామంలో గల శ్రీ షిరిడి సాయి ఆలయం వద్ద గ్రామ సర్పంచ్ తూర్పాటి సంతోషమ్మ రామ కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సౌజన్యం తో వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు ఈ శిబిరం కీ గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ శిబిరం లో 55 మంది కంటి సమస్యల తో భాధ పడుతున్న రోగులు పాల్గొన్నారు అని శంకర్ ఫౌండేషన్ వైద్య శిబిరం ఇంచార్జి జోగారావు తెలిపారు వీరికి అన్ని పరీక్షలు నిర్వహించడం తో ఉచితం గా మందులు పంపిణీ చేశాము అని ఆలాగే వీరిలో 20 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కి ఎంపిక చేసినట్లు జోగారావు తెలిపారు వీరికి ఉచితం గా కంటి ఆపరేషన్ చేయడంతో పాటు కళ్లద్దాలు కూడా అందజేస్తున్నట్లు అయన తెలిపారు.

## భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ప్రత్యేక పూజలు

**మెంటాడ, మేజర్ న్యూస్ :** శ్రీ భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయ లో గజపతినగరం సివిల్ కోర్టు జడ్జి పప్పు కేశవ్ నాయుడు ను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాపాన జోగినాయుడు దుస్ సాలువతో తస్కరించి వేదమంత్రాలు కలశం తో ఆహ్వానించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలోఆంద్ర సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం కూడా హాజరయ్యారు ఆయనను కూడా ఆహ్వానించారు ఇరువురుకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాద్నీ వారికి అందజేశారు. ఆయనకు ఆలయ పురాతన కాదా తెలియజేశారు. 11వ శతాబ్దం నాటి ఆలయం అని అప్పటి జైన్యులు పరిపాలనలో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు పూర్వికులు చెప్పేవారిని ఆయనకు తెలియజేశారు ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు ఎక్స్ ఎంపీటీసీ మన్నిపూరి రామచంద్రుడు టిడిపి సీనియర్ నాయకులు నారం నాయుడు ఆలయ పూజారి శ్రీనివాసరావు నారాయణ రావు రామకృష్ణ, అప్పలనాయుడు యువకులు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిరాయితి మెట్టు భూమిని మార్పు చేయడంలో రెవెన్యూ అండ

### తనకు న్యాయం చేయాలంటూ మరో మారు ఫిర్యాదు చేసిన అప్పల నరసమ్మ

### న్యాయం చేయకుంటే జిల్లా గ్రీవెన్స్‌లో పోరాడుతానన్న ఫిర్యాదుదారు



**పూసపాటిరేగ, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** అనువంశికంగా వచ్చిన ఉమ్మడి కుటుంబ జిరాయితీ బిభూమిని రెవిన్యూ అండ దండలతో కంబపు అప్పల రెడ్డి పేరున మార్చేయడంపై అదే కుటుంబానికి చెందిన కంబపు అప్పలనరసమ్మ గురువారం మరో మారు తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కోనాడ రెవిన్యూ గ్రామం పరిధిలో ఉన్న సర్వే నెంబరు 81 లో ఓఏ సబ్ డివిజన్లో 49 సింప్లె విస్తీర్ణంలో జిరాయితి మెట్టు భూమి ఉండగా ఉమ్మడి కుటుంబ ఆస్తిని తన పిన తండ్రి అయిన కంబపు అప్పల రెడ్డి పేరున మార్చేసారంటూ అను వంశిక కుటుంబానికి చెందిన కంబపు అప్పల నరసమ్మ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమణ అందుబాటులో లేకపోవడంతో భూ సర్వే డీటీ కళ్యాణి కి గురువారం మరో మారు ఫిర్యాదు చేశారు.

అనువంశికంగా ఉన్న తన నానమ్మ పేరున ఉన్న భూమునంతటని తమ ప్రమేయం లేకుండా తన పిన తండ్రి అయిన తంబపు అప్పల రెడ్డి పేరున ఆన్లైన్ లో మార్చేసుకున్నారంటూ ఫిర్యాదుదారు అప్పలనరసమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి కుటుంబ భూమిని కుటుంబ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఉమ్మడి కుటుంబ సభ్యులతో విచారించేకే ఆన్లైన్ నమోదు చేయాల్సి ఉండగా రెవిన్యూ అధికార సిబ్బంది ఎటువంటి ఎంక్వయిరీ లేకుండానే తన పినతండ్రి పేరున ఆన్లైన్ చేయడంతో పాటు వన్ బి కూడా అతని పేరున పలకడం వెనుక రెవిన్యూ అధికారుల హస్తము ఉందంటూ ఫిర్యాదు దారు అప్పలనరసమ్మ రెవిన్య అధికారుల తీరును తప్పుపట్టారు.

ఈ భూ వివాద సమస్యను గత నాలుగు రోజుల కిందట తాసిల్దార్ దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందని, వివాదాస్పదంగా ఉన్న భూమిని అనువంశిక కుటుంబంలో ఉన్న వారందరికీ సమ న్యాయం చేయాలంటూ ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని, అయినప్పటికీ ఏకపక్షంగా రెవెన్యూ అధికార సిబ్బంది నిర్ణయం తీసుకోవడం పట్ల అప్పల నరసమ్మ విస్మయాన్ని వ్యక్తం చేశారు. తమ అనువంశిక ఉమ్మడి భూమిని తాసిల్దార్ సమన్యాయం చేయాలని లేకుంటే జిల్లా గ్రీవెన్స్ లో న్యాయపోరాటం చేస్తానని ఈ సందర్భంగా విలేకరుల వద్ద ఫిర్యాదు ద్వారా అప్పలనరసమ్మ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# అన్నదాతకు అండగా ప్రభుత్వం

**– లాభసాటి వ్యవసాయ విధానాలపై"రైతన్నా..మీకోసం" – ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**



**గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని... ఈనేపథ్యంలో అన్న దాతలకు ప్రభుత్వం అండగా ఉండేం దుకు పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతన్నా... మీకోసం కార్యక్రమమును నిర్వహించడం జరుగుతోందని కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం రైతుల కోసం "రైతన్నా మీకోసం" కార్యక్రమాన్ని మండల పరిధిలోని తోటపల్లి పంచా యితీ నందివానివలస గ్రామంలో గురువారం శాసనసభ్యులు మరి యు ప్రభుత్వ విప్ తోయక జగదీ శ్వరి పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రభుత్వం విప్ తోయక జగదీశ్వరి, ఎంపీపీ ఉరిటి రామారావు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తం నాయుడు,మరడాన తవిటి నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)తది తరులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి రైతులకు కరపత్రాలను అందజేయ డంతో పాటు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను వివరించారు.అనంత రం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ వ్యవసాయంలో పంచ సూత్రాలపై రైతన్నా...మీ కోసం కార్యక్రమంను వారం రోజులు పాటు గ్రామ పంచా యతీల వారీగా ఆయా శాఖల అధి కారులు సమన్వయంతో నిర్వహిం చడం జరుగుతుందన్నారు.

అదే విధంగా వ్యవసాయంలో పంచ సూత్రాలు అమలు ద్వారా రైతులకు కలిగే మేలుపై వారి ఇళ్లకు వెళ్లి ప్రజా ప్రతినిధులు, అధికారులు వివరిం చడం జరుగుతుందని ఎమ్మెల్యే జగదీశ్వరి తెలిపారు. మండల పరి షత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈనేపథ్యంలో పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రైతన్న మీకోసం కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిం దన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివ్వాల మన్మధరావు, రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, టిడిపి నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, మరడాన తవిటినాయుడు, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబా బు),టిడిపి కన్వీనర్ మరడాన నారాయణస్వామి, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపినా యుడు,పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో కాంగ్రెస్‌దే అధికారం...!

**– తెలంగాణలో బి.ఆర్.ఎస్.తో విసిగిన ప్రజలు కాంగ్రెస్‌కే అధికారం ఇచ్చారు – ఆంధ్రాలో కూడా అదే పరిస్థితి వస్తుంది**

**– జంఝావతి ప్రాజెక్టు కాంగ్రెస్ తోనే సాధ్యం – పార్వతీపురంలో తాగునీరు, డంపింగ్ యార్డ్ సమస్యలు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిష్ పట్నాయక్**



**పార్వతీపురం:నవంబర్, 27, మేజర్ న్యూస్ :** రానున్న రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారమని ఏఐసీసీ అబ్జర్వర్ దేబాషిస్ పట్నాయక్ అన్నారు. గురువారం పార్వతీపురంలో ఏపిసీసీ మెంబెర్ జగత శ్రీనివాస్, డిసిసి బుల్లిబాబు, పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఆ పార్టీ నాయకులు తీళ్ళ గౌరీ శంకరరావు, కోలా కిరణ్ కుమార్, సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, చొక్కాపు వెంకటరమణ, శాంతి కుమారి తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ప్రజలు ప్రాంతీయ పార్టీ అయినా బి.ఆర్.ఎస్ కు ఓటు వేసి గెలిపించారన్నారు. కొద్ది సంవత్సరాలు తర్వాత బిఆర్ఎస్ పనితనం తెలుసుకున్న ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారన్నారు. ఆంధ్రాలో కూడా అదే పరిస్థితి వస్తుందన్నారు. ఆంధ్ర, బీహార్ ఇలా ఎక్కడ చూసినా ఓట్ చోరీ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలు ప్రకారం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంస్థత నిర్మాణ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. దానిలో భాగంగా జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.

ఈ విషయంలో పార్టీ చాలా దృఢ సంకల్పంతో ఉందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో జంఝావతీ ప్రాజెక్టు సమస్య వేధిస్తోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆ ప్రాజెక్టుకు మంచి రోజులు వచ్చాయి అన్నారు. తర్వాత ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ వస్తే జంఝావతి ప్రాజెక్టుకు మోక్షం కలుగుతుందన్నారు. జిల్లాను ఏనుగుల సమస్య పీడిస్తోందన్నారు. ఇప్పటివరకు 12 మంది వ్యక్తులు చనిపోగా సుమారు ఆరు కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. సుమారు ఐదేళ్లుగా ఐటీడీఏ పాలకవర్గ సమావేశాలు లేకపోవడం అన్యాయం అన్నారు. పూర్ణపాడు లాబేసు వంతెన పూర్తి కాలేదు అన్నారు. జిల్లాలో 90 శాతం చెరువులు, గెడ్డలు తదితర నీటి వనరులు కబ్జాకు గురయ్యాయి అన్నారు. పార్వతీపురం మున్సిపాలిటీ తాగునీటి సమస్య వేధిస్తోందన్నారు. డంపింగ్ యార్డ్ సమస్య దశాబ్దాలుగా వేధిస్తోంది అన్నారు. ఆయా సమస్యలన్నీ కాంగ్రెస్ పార్టీతో పరిష్కరింపబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జాత దిలీప్ కుమార్, గర్భాపు రవికుమార్, రాయల లక్ష్మ, చిట్టయ్య, రాంబాబు, బంకపల్లి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ పార్కు ఆవరణలోని షాపులు ప్రారంభించిన ఎంపీపీ

**– డిఆర్‌డిఏ పీడీ ఎం.సుధారాణి, ఎంపీటీసీ ద్వారపురెడ్డి సత్తిబాబులు – వ్యాపారులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : ఎంపీపీ రామారావు**



**గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పార్కు ఆవరణలోని నూతనంగా నిర్మాణం చేపట్టిన షాపులను గురువారం మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారావు, పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డి ఆర్ డి ఏ) ఎం సుధారాణి, నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు) ప్రారం భించారు. తోటపల్లి కుడిమట్టి కట్టకు ఆనుకుని పార్వతిపురం ఐటిడిఏ ఆధ్వర్యం లోని పార్కు వద్ద నిర్మాణం చేపట్టిన షాపులకు ఇటీవల మండల కేంద్రం లోని వెలుగు కార్యాలయంలో డి ఆర్ డి ఏ అధికారులు షాపులు వేలం వేశారు.ఈమేరకు నూతనంగా నిర్మా ణం చేపట్టిన షాపులను మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావుతో పాటు డి ఆర్ డి ఏ పిడి ఎం సుధారాణి, నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు)లు ప్రారంభించా రు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ రామారావు మాట్లాడుతూ నూతనంగా షాపులను ఏర్పాటు చేసుకున్న వ్యాపారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల వెలుగు ఎపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా రైతన్న మీకోసం

**రైతన్నా-మీ కోసం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి**



**బలిజిపేట, నవంబర్ 27 మేజర్ న్యూస్ :** రైతన్నా-మీ కోసం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం జిల్లాలో ఉత్సాహంగా జరుగుతోంది. వ్యవసాయ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రైతుల సమస్యలు తెలుసుకోవడానికి మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమని గురువారం బలిజిపేట మండలం, పేటపెద్దిం గ్రామాన్ని పర్యటించారు. పంట పరిస్థితులు, భూమి స్వరూపం, సాగు విధానాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నీటి అవసరాలపై రైతుల నుండి నేరుగా సమాచారం సేకరించడం జరుగుతోందన్నారు. రైతుల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకోవడం, వారిని ఆదాయం పెంచుకునే దిశగా మార్గనిర్దేశం చేయడమే ఈ క్యాంపైన్ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు, ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖకు మధ్య సమన్వయం మరింత బలపడిందని అభిప్రాయం వ్యక్తం చేసారు. రాబోయే పంట సీజన్లకు అవసరమైన వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, విత్తనాలు, ఎరువులు, నీటి ప్రణాళికలు మరియు పంట రకాలకు సంబంధించిన ముందస్తు అనుసంధాన చర్యలకు ఇది దోహదం చేస్తుంది. రైతుల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా యంత్రాలపై సబ్సిడీలు, పంట ప్రోత్సాహక పథకాలు, ఆధునిక సాగు విధానాల అమలు, మరియు అధిక దిగుబడి – తక్కువ ఖర్చుతో సాగు సాధించేందుకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రణాళికలను అమలు చేయనుంది. వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చడానికి లక్ష్య ఆధారిత ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ సమాచారం ఉపయోగకరమని ప్రభుత్వం భావిస్తోందన్నారు. అనంతరం బలిజిపేట లో పిహెచ్సి, ఎం ఎల్ ఎస్ సబ్ పాయింట్స్ పనితీరు పరిశీలించి పలు సూచనలు అందజేశారు.

## సంపద కేంద్రాల నుంచి ఆదాయం సమకూర్చుకోవాలి

**– పరిశీలించిన ప్రత్యేకాధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్**

**– ఎంపిడివో జి.పైడితల్లి వెల్లడి**



**గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద కేంద్ర తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయమును సమ కూర్చు కోవాల్సి ఉందని మండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ వెల్లడించారు. మండల పరిధి లోని సంతోషపురం గ్రామ పంచాయ తీలో గురువారం గ్రామ పంచాయ తీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లితో కలిసి చెత్త నుండి సంపద కేంద్రమును పరిశీ లించారు.ఈసందర్భంగామండల ప్రత్యేక అధికారి సయ్యద్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రా లను నిర్మాణం చేపట్టడం జరిగింద న్నారు.గ్రామ పంచాయతీల్లో సేక రించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రా ల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. అదే విధంగా ఆయా గ్రామ పంచా యతీల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయి లో పారిశుధ్య మెరుగు పరచాలని పేర్కొన్నారు.ఈపరిశీలనలో మండల ఉపాధి హామీ పథకం ఏ పి వో మామిడి ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక ప్రణాళిక తయారు శిక్షణ కార్యక్రమం




**పార్వతీపురం, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** వార్షిక ప్రణాళిక తయారులో భాగంగా రెండవ రోజు శిక్షణ కార్యక్రమం పార్వతీపురం మండలం గోపాలపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో ఆ గ్రామంలో ఉన్నటువంటి అన్ని రకాల డిపార్ట్మెంట్లు నాలుగు మండలాల సిబ్బంది పార్వతిపురం మండలం సిబ్బంది వివోఏలు గోపాలపురం మహిళా సంఘ సభ్యులు సర్పంచ్ గారు హాజరు కావడం జరిగింది రాబోయే సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక మార్పు అంశాలు 8 కూడా ఆరోగ్యము విద్య వ్యవసాయము సాంఘిక భద్రత జీవనోపాధి నైపు ణ్యాలు పెంపుదల ఆస్తుల కల్పన గురించి పీడి మేడం గారు ఎం సుధారాణి గారు డిఆర్డిఏ పార్వతీపురం డిపిఎమ్స్ ప్రత్యేక అతిధులుగా హాజరు కావడం జరిగింది ప్రతి మహిళా పరిశ్రమకు వేత్తగా తయారు కావాలని సుస్థిరమైన జీవనోపాజి ఎంచుకోవాలని వారికి కావలసిన రుణాలు అందించడమే భాగంగా ఈ రూపు కల్పన జరుగుతుందని పిడి మేడం తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎపియం సన్నిబాబు వెలుగు సిసి లు, వెలుగు సిబ్బంది, మహిళలు సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచేలి

### – పీహెచ్‌సీపై సంయుక్త కలెక్టర్ దృష్టి



**బలిజిపేట, నవం బర్ 27 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచేలని జిల్లా సంయుక్త కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి గురువారం బలిజిపేట మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలో అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను మెరుగుపరిచే లక్ష్యంతో ఆయన ఈ తనిఖీ నిర్వహించారు. మొదటగా వైద్యులు, నర్సులు ఇతర పారామెడికల్ సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. సమయపాలన పాటించని సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు, టీకాలు తగినంతగా అందుబాటులో ఉన్నాయా లేదా అని డ్రగ్ స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించాలని, బలిజిపేట వైద్య సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ పరిసరాలను, వార్డులను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. పీహెచ్‌సీకి వచ్చే ప్రతి రోగికి మెరుగైన సేవలు అందించడం తమ ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచేలా సిబ్బంది కృషి చేయాలని జేసీ ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి మృతి



**పాచిపెంట, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందిన సంఘటన పాచిపెంట పాచిపెంట మండలం గురువు నాయుడు పేట గ్రామం సమీపంలో జరిగింది.పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం నాడు మృతుడు భార్య పిర్యాది సింగారపు శశ్య కుమారి పోలీస్ స్టేషన్కు ఇచ్చినటువంటి ఫిర్యాదు వివరాలు ప్రకారం తన భర్త సింగారపు మోహన్ రావు వయస్సు 50 సంవత్సరాలు గురువు నాయుడుపేట సిహెచ్సి లో హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్నట్లు ప్రతిరోజు రాంబద్రపురంలోని తన నివాసం నుంచి గురువు నాయుడుపేట డ్యూటీ నిమిత్తం వెళ్లి తిరిగి వస్తున్నట్లు ఈ మధ్యకాలంలో సదరు మోహన్రావుకు ఆరోగ్యం సహకరించనందున ఫిర్యాదు కూడా తనతో పాటు అప్పుడప్పుడు వెళ్తున్నట్లు నిన్నటి దినం అనగా తేదీ 26 నాడు ఫిర్యాదుకి బ్యాంకు పని దృష్ట్యా తన భర్తతో తోడుగా వెళ్లలేనట్లు తన భర్త ను నిన్నటి దినం డ్యూటీ ముగించుకుని సాయంత్రం సుమారు 6గంటల ప్రాంతంలో డ్యూటీ నుంచి తిరిగి వస్తున్న క్రమంలో పాంచాలి పామాయిల్ కాటా దగ్గరలో నీటిబట్టిలో మోటార్ వాహనంతో సహా పడిపోవడంతో ఎవరు చూడనందున నీటిలో మునిగి చనిపోయినట్లు ఉదయం గ్రామస్తులు చూసి ఫిర్యాదుకు సమాచారం ఇవ్వడంతో ఫిర్యాది సంఘటన స్థలానికి వచ్చి తన భర్త మోహన్ రావు నీటిలో మునిగి చనిపోవడం చూసి పాచిపెంట పోలీస్ స్టేషన్కు పిర్యాదు చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.

# ఇల్లు మంజూరుకు త్వరితగతిన సర్వే పూర్తి చేయాలి

### – సర్వే పరిశీలించిన హౌసింగ్ ఈఈ సోమేశ్వరరావు – ఎంపీడీవో పైడితల్లి,ఏఈ అఖిల్ నాయుడు,భాస్కరరావులు



**గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం 2.0 కింద ఇంత వరకు ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు నిమిత్తం గ్రామ పంచాయతీల పరిధిలో మండల గృహ నిర్మాణ శాఖ అధికారులతో పాటు గ్రామ సచి వాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉమ్మడిగా చేపడుతున్న సర్వే కార్యక్రమమును త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉందని పార్వతీపురం గృహ నిర్మాణశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సోమేశ్వరరావు అన్నారు. ఈమేరకు మండల కేంద్రంలో చేపడుతున్న సర్వే కార్యక్రమమును మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లితో కలిసి గురువారం పరిశీలించారు.ఈసందర్భంగా అర్హు లైన వారికి పక్కాగృహాలు మంజూ రుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా సర్వే కార్యక్రమమును పూర్తి చేయాల్సి ఉందని హౌసింగ్ ఏ ఈ వంగపండు అఖిల్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావులకు ఈ ఈ సోమేశ్వరరావు తెలియజేశారు. ఆయా గ్రామ పంచాయతీల్లో స్థలము ఉండి ఇల్లు లేని వారు దరఖాస్తులు అందజేసిన మేరకు పక్కా గృహాలు మంజూరు నిమిత్తం సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ప్రస్తుతం అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు నిమిత్తం ఆయా గ్రామ పంచాయతీల్లో సర్వే చేయడం జరుగుతోందని తెలిపారు. గతంలో ప్రభుత్వం నుండి పక్కాగృహాలు మంజూరు అయిన వారు అన ర్హులని పేర్కొన్నారు.నూతనంగా ఇంటి స్లాబ్ మరియు ఇల్లు పూర్తి చేసుకున్న వారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకముకు అనర్హులని తెలిపారు. ఇల్లు మంజూ రుకు సంబంధించి లక్షా ఎనభై వేల వేల రూపాయలు వార్షిక ఆదాయం ఉన్నవారు ఈపథకముకు అనర్హు లని వెల్లడించారు.పక్కా గృహాలు కావలసినవారు భార్య, భర్తల ఆధార్ జిరాక్స్ కాపీలతో పాటు బ్యాంక్ అకౌంట్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు,కుల ధ్రువీకరణ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డుకు లింకు అయిన మొబైల్ నెంబర్ ను అందజేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహా లు మంజూరు చేయడం జరుగుతుం దని ఈ ఈ సోమేశ్వరరావు వెల్లడిం చారు. ఈపరిశీలనలో ఎంపీడీవో జి పైడితల్లి హౌసింగ్ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ మరిశర్ల భాస్కరరావులు ఉన్నారు.

## మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలి : జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి





**గరుగుబిల్లి, నవంబర్ 27, మేజర్ న్యూస్ :** రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని, పార్వతీపురం మన్యం జిల్లా సంయు క్త కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీభారతి ఆగ్రో మిల్లును, రావు పల్లిలో రైతు సేవా కేంద్రం ఆకస్మికం గా పరిశీలించారు.ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మిల్లులో జరుగు తున్న ధాన్యం సేకరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు.మిల్లుకు ధాన్యం తరలింపు, నిల్వ ఉంచిన ప్రాంతాలు, మరియు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు.రైతుల నుంచి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతులకు చెల్లింపులు త్వరగా అందేలా చూడాలన్నారు.మిల్లులో సరైన నిల్వ సౌకర్యాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు.మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం సేకరణలో ఎలాంటి అవక తవకలకు తావు ఇవ్వరాదని, నిబం ధనలు పాటించని మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈసంద ర్భంగా జేసీ హెచ్చరించారు.ఈ పరిశీలనలో మండల తహసిల్దార్ పాము బాల, గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు తది తరులు పాల్గొన్నారు.

# రైతులు తనకు నచ్చిన మిల్లుకు ధాన్యాన్ని పంపుకోవచ్చు

### రైతు సేవ కేంద్రాల సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని హితవు : పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి



**సీతానగరం, నవంబర్ 27 మేజర్ న్యూస్ :** రైతులు పండించిన ధాన్యాన్ని తనకు నచ్చిన మిల్లుకు పంపుకోవచ్చని పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి స్పష్టం చేశారు. రైతు సేవ కేంద్రాల సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని హితవు పలికారు. నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని, చర్యలు తప్పవని హెచ్చరించారు.గురువారం పార్వతీపురం మండలంలోని రామవరం, పరశురాంపురం రైతు సేవా కేంద్రాలతో పాటు తామరకండి,అప్పయ్యపేట రైస్ మిల్లులను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ధాన్యం సేకరణ ప్రక్రియను ఆమె పరిశీలించి, అక్కడే ఉన్న పలువురు రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం అందించిన గంటల వ్యవధిలోనే సొమ్ము తమ ఖాతాలకు జమ అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను ముందుగానే తెలుసుకుని పరిష్కరిస్తుందని తెలిపారు. రైతులు ధాన్యం అందించిన వెంటనే తేమ శాతం కొలిచి, ట్రక్ షీట్ తయారుచేసి, రైతు ఎంపిక చేసుకున్న మిల్లులకు ధాన్యాన్ని పంపించాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఈ విషయంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎటువంటి అలసత్వం వహించి కాలయాపన చేస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ పర్యటనలో మండల తాసిల్దార్ ప్రసన్నకుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ తో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి పవార్ స్వప్నిల్ ఆధ్వర్యంలో బిఎల్వోలకు శిక్షణ




**సీతంపేట నవంబర్ 27మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గంలోని సీతంపేట, భామిని మండలాల బిఎల్ఓలతో గురువారం పాలకొండ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పవార్ స్వప్నిల్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన నూతన నిబంధనల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఏ విధంగా చేపట్టాలి, పాటించాల్సిన నిబంధనలపై రిటర్నింగ్ అధికారి పవార్ స్వప్నిల్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతంపేట బామిని తహాసిల్దార్లు శ్రీకన్య, శివన్నారాయణ, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వంధ్యత్వం పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు రాజాం లో ఓయాసిస్ జననీ యాత్ర

**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** బారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర రాజాం చేరింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్, జి సి క్లబ్ సెక్రెటరి, గురువన నారయణ రావు హాజరై మొబైల్ క్లినిక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ, సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపేతం చేస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రయత్నాలను అభినందించారు. "శాస్త్రీయ సమాచారం సమాజానికి చేరితే కుటుంబాలు శక్తిమంతం అవుతాయి, భయాలు, అపోహలు తొలగుతాయి, ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. జనని యాత్ర వంటి కార్యక్రమాలు భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజనన ఆరోగ్యంపై అనివార్యమైన అవగాహనను పెంపొందించే కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు ఓయాసిస్ ఫెర్టిలిటీని అభినందిస్తున్నాను", అని అన్నారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి. రావు మాట్లాడుతూ టైర్ వన్ టూ త్రీ నగరాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం అని చెప్పారు. జీవనశైలి



మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, ఓయాసిస్ జనని యాత్ర బస్సు దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సంప్రదింపులు, ఉచిత ఏఎంహెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష, ఉచిత హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోందన్నారు. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందించబడుతున్నాయన్నారు. రాజాం తర్వాత ఈ జనని యాత్ర అనకాపల్లి, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాలకు వెళ్లి మరిన్ని సముదాయాలకు అవగాహనను తీసుకెళ్తుందని చెప్పారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రతినిధి పుష్కరాజ్ షెనాయ్ మాట్లాడుతూ సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న .

# తెలుగు ప్రతిభా పరీక్షల్లో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం

**- సెయింట్ క్లారెట్ విద్యార్థి ప్రతిభ**

**- అభినందించిన ప్రిన్సిపల్ బాలా కుమార్**



**నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సెయింట్ క్లారెట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న మెరుగు పరమిత శ్రీ తెలుగు ప్రతిభా పరీక్షలో రాష్ట్రస్థాయి ప్రథమ స్థానాన్ని పొందింది. మన సంస్కృతి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిభ పరీక్షల్లో తమ విద్యార్థి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ బాలా కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది **"పరమిత శ్రీ"** ను పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గురువారం అభినందించారు.

# గ్రిగ్స్ క్రీడా పోటీలలో కోడూరు ఉన్నత పాఠశాల జయకేతనం



**నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** పోలాకి మండల స్థాయి గ్రిగ్స్ క్రీడా పోటీలలో కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోడూరు విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు జి.శాంతి తెలిపారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ వ్యాయమ ఉపాధ్యాయులు తమరాపు రాంబాబు ఆధ్వర్యంలో కబడ్డీ సీనియర్స్ బాలురు మరియు బాలికల విభాగం మరియు వాలీబాల్ సీనియర్స్ బాలికల విభాగం లో ప్రథమ స్థానం లో నిలవడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడిని ప్రధానోపాధ్యాయులు జి.శాంతి, ఉపాధ్యాయులు చింతాడ లక్ష్మణరావు, మోహిని, వెంకటరమణ, నారాయణరావు ,శ్రీహరి రావు, శాంతి, హేమలత ,జగన్ , బాడాన రాజు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, రఫీ ,కళావతి, డోల వసంత రావు, తమరాపు రాంబాబు, సూర్య కుమారి, రమణమ్మ, ధర్మేంద్ర తదితరులు అభినందనలు తెలియజేశారు.

# స్థానిక ఎన్నికలలో శత శాతం మెజార్టీ రావాలి

**- రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము**



**రణస్థలం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము వీక్ బూత్ పరిశీలకునిగా గురువారం రాజాం నియోజకవర్గం వంగర మండలం లో సంఘం బూతు నెంబర్ 43 సందర్శించి అక్కడ బి ఎల్ ఓ లను బూత్ వీక్ అవటానికి కారణాలను అడిగి తెలుసుకుని 43 బూత్ లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం మెజార్టీ సాధించడానికి కావలసిన విషయాలను అలాగే సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

# ఏపీ మోడల్ స్కూల్ లో గణిత ప్రతిభా పరీక్ష...



**నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదలవలస ఏపీ మోడల్ పాఠశాలలో అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్ ప్రతిభా పరీక్ష గురువారం నిర్వహించారు. ప్రిన్సిపల్ పైడి ప్రవీణ ఆధ్వర్యంలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 311 మంది విద్యార్థులు ఈ గణిత ప్రతిభ పరీక్షలో పాల్గొన్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు గణితం పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచడానికి ఈ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణలో గణితం అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిఘానేత్రంతో నరసన్నపేటలో శక్తి టీం సర్వే

**నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో శక్తి టీం ఇంచార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరా సహాయంతో గురువారం పరిశీలించారు. ఆర్టీసీ కాంప్లెక్స్, ప్రధాన రహదారి ప్రాంతము, పట్టణంలోని మరికొన్ని అనుమానిత ప్రాంతాలలో డ్రోన్ సర్వే నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలు నిరోధించేందుకు, మత్తు పానీయాలు గంజాయి వంటి పదార్థాల వినియోగాన్ని అడ్డుకునేందుకు, అపరిచిత





వ్యక్తుల నుండి ప్రజలకు సంరక్షణ కల్పించేందుకు శక్తి టీం ఆధ్వర్యంలో డ్రోన్ సహాయముతో సర్వే నిర్వహించినట్లు హెచ్సీ గిరిధర్ తెలియజేశారు. శక్తి టీం సభ్యులు కళాశాల విద్యార్థులచే శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు. శక్తి యాప్ ఉపయోగాలను వివరిస్తూ, యాప్ పని చేయు విధానం సాంకేతిక పరిజ్ఞానం టోల్ ఫ్రీ నెంబర్లు పనితీరు విద్యార్థులకు తెలియజేశారు. ప్రభుత్వం మహిళా బాలికా సంరక్షణ కోసం శక్తి యాప్ రూపొందించిందని వివరించారు. ప్రతి మహిళ తప్పనిసరిగా తన చరవాణి లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆమదాలవలస పట్టణంలో ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన



**సరుబుజ్జిలి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ గురువారం ఉదయం ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ద్విచక్ర వాహనంపై ప్రయాణించి వివిధ ప్రాంతాలలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. పట్టణంలో పాతినవానిపేట నుండి మోణింగివారివీది, పూజారిపేట నుండి కృష్ణాపురం వరకు, అక్కడ నుండి మెయిన్ రోడ్డు మీదుగా కూరగాయల మార్కెట్ వరకు సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస ప్రధాన రహదారిపై ఉన్న బిల్డింగ్ మెటీరియల్స్ ను వెంటనే తొలగించాలని సంబంధిత భవన యజమానులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అందరూ ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు. వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి ఆమదాలవలసకు వచ్చే దినసరి కూలీలతో ఎమ్మెల్యే మాట్లాడారు. మార్కెట్ ప్రధాన రహదారిలో చిరు వ్యాపారాలు చేసుకునే వారు పరిసరాల పరిశుభ్రత పాటించేందుకు డస్ట్ బిన్స్ పెట్టుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. స్వచ్ఛ ఆమదాలవలసగా తయారు చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఆమదాలవలస పట్టణాన్ని అందరు సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఎమ్మెల్యే స్వయంగా ప్రజల వద్దకు వచ్చి నేరుగా సమస్యలు తెలుసుకోవడంతో చాలామంది ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం వలన తక్షణమే పరిష్కరించేందుకు వీలు కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కమిషనర్ తమ్మినేని రవి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా సమాచారం ఇవ్వండి



: కొత్తకోట సిఐ కోటేశ్వరరావు

**రావికమతం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణా పై గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించాలని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. కోటేశ్వరరావు కోరారు మండలంలో కె బి పి అగ్రహారం పంచాయతీ ఎర్రబందలో రావికమతం ఎస్ఐ రఘువర్మ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా, వ్యాపారము, నిల్వ చేయడం నేరమన్నారు. ఒకసారి గంజాయి కేసు నమోదు అయితే సంబంధిత కుటుంబం మొత్తం భవిష్యత్ నాశనం అవుతుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన రాష్ట్రానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఈ దృష్ట్యా గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు పోలీసులకు ప్రజలు సహకారాలు అందించాలని కోరారు..

## నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావు ఆకస్మిక బదిలీ



**నర్సీపట్నం, నవంబరు 27, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావుకు బదిలీ అయింది. ఆయనను విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఆఫీసుకు అటాచ్ చేశారు. సీఐ గోవిందరావు సంవత్సర కాలంగా నర్సీపట్నం టౌన్ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన హయంలో ఎన్నో క్లిష్టమైన కేసులు పరిష్కరించి ఉన్నత అధికారుల నుంచి ఇటీవల కాలంలో అవార్డులు అందుకున్నారు. ఆయన స్థానంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ ఆఫీసులో పని చేస్తున్న ఎస్ కె.గఫూర్ టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## డిగ్రీ విద్యార్థులకు ఎయిడ్స్ పై పోటీలు



**అరకులోయ, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్,పోస్టర్ పెయింటింగ్ పోటీలు గురువారం నిర్వహించారు. వచ్చేనెల 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని జరుపుకుంటున్న నేపథ్యంలో విద్యార్థులతో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్, ఏపీ రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై విద్యార్థులకు పోటీలు నిర్వహించడం,అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ కళాశాలలో ఈ తరహా పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఎయిడ్స్ వ్యాధి పట్ల మరింత అవగాహన పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్.పి. కొండబాబు,సభ్యులు పి.సుందరిరాణి, ఎం.అనిత కుమారి,అధ్యాపక బృందం విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మానసిక రోగిని రెడ్ క్రాస్ సొసైటీ కి చేర్చిన మొల్లెటి బోగేష్



**మునగపాక, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం లో గత కొన్ని నెలల నుండి రుషికొండ గీతం కాలేజీ వెళ్లే రోడ్డు చెన్నపట్నం సెంటర్లో. మానసిక పరిస్థితి బాగాలేక తిరుగుతున్న ఒక వ్యక్తిని చూసి, మాతృశ్రీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మొల్లేటివెంకట భోగేశ్వర రావు . రెడ్ క్రాస్ సిబ్బందికి సమాచారం అందించినారు. రెడ్ క్రాస్ సిబ్బంది అక్కడికి చేరుకొని. ఆరిలోవ. సీఐ మల్లేశ్వర్.. సహకారంతో ఋషికొండ బీచ్ మొబైల్ పి సి . శ్రీనివాస్ సహాయంతో అతని అక్కడ నుండి.రెడ్ క్రాస్ హెూం కి తరలించినాము. అతనికి . స్నానం చేయించి. మెరుగైన బట్టలు వేసి అక్కడినుండి మానసిక హాస్పిటల్ తరలించినాము ఆరిలో పోలీసు వారికి మరియు మాతృ శ్రీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మొల్లేటి వెంకట భోగేశ్వరరావు కి మరియు రెడ్ క్రాస్ వారికి అక్కడ ఉన్నవారు అభినందనలుతెలిపినారు.

## నేటి నుంచి ఎస్సీ కాలనీలకు పైపు ద్వారానే త్రాగునీటి సరఫరా



**రావికమతం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట ఎస్సీ కాలనీలకు శుక్రవారం నుంచి పైపు ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తామని డిప్యూటీ ఎండిఓ ఎన్. సీతారామ స్వామి తెలిపారు. ఈ గ్రామానికి త్రాగునీటి కోసం ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ శిధిలావస్థకు చేరడంతో రెండు నెలలుగా గ్రామంలో పూర్తిస్థాయి త్రాగునీటి సరఫరా ఇవ్వలేకపోతున్న విషయం తెలిసిందే. ఈ విషయమై ఎస్సీ కాలనీవాసులు నిరసన వ్యక్తం చేయడంతో రెండు రోజులు ట్యాంకుల ద్వారా నీరు సరఫరా చేశారు. ఈనిరంతరంగా విధానంలో కూడ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ఎస్సీ కాలనీలకు తాగునిటీ సరఫరా కు అత్యవసరంగా ప్రత్యేక పైపు లైన్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా నేరుగా బోరుబావి నుంచి త్రాగునీరు సరఫరా చేయవచ్చునని ఏఈ భగవంతరావు తెలిపారు. ట్యాంకు నిర్మాణం పనులు మరొక నెల రోజులు పట్టవచ్చునని అంతవరకు ఈ ప్రత్యామ్నాయ విధానం ద్వారా ఎస్సి కాలనీలకు నిరంతరంగా త్రాగునీరు సరఫరా చేస్తామని చెప్పారు.

## నేడు దేవరాపల్లిలో కార్యకర్తల-అధినేత కార్యక్రమం

### - మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ



**దేవరాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలో నేడు శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కార్యకర్త- అధినేత కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరాపల్లిలోని రైవాడ అతిథి గృహం వద్ద ఉదయం 10 గంటలకు మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన కార్యకర్త -అధినేత అనే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తల నుంచి ఎమ్మెల్యే బండారు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. దేవరాపల్లి మండలంలోని టిడిపి కార్యకర్తలు అందరూ హాజరుకావాలని వెంకటరమణ కోరారు.

## ఏ. కొత్తపల్లిలో శివుడు, హరిశ్చంద్రుని విగ్రహం నిర్మాణ పనులు ప్రారంభం



**దేవరాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామపంచాయతీ స్మశాన వాటిక నందు జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా శివుని విగ్రహం, హరిశ్చంద్రుని విగ్రహం నిర్మాణ పనులు గురువారం ప్రారంభించినట్లు స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకట రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి ధ్యేయంగా పని చేయడం జరుగుతుందన్నారు. ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ మేరకు మండల పరిషత్ నిధుల నుండి అవసరమైన చోట మంచినీటిబోరు వేయడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ పెద్దలకు, ప్రజలకు యువకులకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మూలపేట గంగాలమ్మ తల్లికి లక్ష పసుపు కొమ్ములు పూజ

**మునగపాక, నవంబర్ 27, మేజర్ న్యూస్:** మండలంలోని మూలపేట గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ గంగాలమ్మ తల్లి అమ్మవారు ఆలయంలో లక్ష పసుపు కొమ్ములు పూజ గురువారం ఘనంగా నిర్వహించారు, మార్గశిర మాసం మొదటివారం కావడంతో భక్తులు అమ్మవారికి పూజల నిర్వహించారు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారికి చెక్ పూజలు, సాయంత్రం భజనలతో, భక్తి పాటలతో, ముగించి, అనంతరం తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీశెట్టి గంగ అప్పలనాయుడు, ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, ఎల్లపు హైమావతి, ఆడారి సత్యనారాయణ, మొల్లేటి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎముకల ధృఢత్వం, ఆరోగ్యం పై అందరు శ్రద్ధ తీసుకోవాలి

### - లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి

### - లీ ఫార్మా, లీ హెల్త్ డొమైన్ అద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రతి వ్యక్తి ప్రధానంగా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, శరీరంలో కదలికలు ఆరోగ్యవంతమైన జీవనానికి ఎముకల పట్టుత్వం చాలా ముఖ్యమైనదని, ఎముకలు దృఢంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు క్యాల్షియంతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి అన్నారు. లీ ఫార్మా లిమిటెడ్ మరియు లీ హెల్త్ డొమైన్ సంయుక్త ఆధ్వర్యంలో గాజువాకలోని భాస్కర్ విద్యానికేతన్ స్కూల్ లో విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి ఎత్తు, బరువు , నడుము మరియు తుంటి నిష్పత్తి, రక్తపోటు, యాదృచ్ఛిక రక్త చక్కెర , హిమోగ్లోబిన్, హ్యాండ్‌గ్రిప్ స్ట్రెంత్ , శరీర కూర్పు , ఎముక ఖనిజ సాంద్రత వంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు మరియు న్యూట్రిషనిస్టు పరీక్ష ఫలితాలను సమీక్షించి, ఆరోగ్య సలహాలు ఇచ్చారు.



# రైతుల కోసం మాట్లాడే నైతిక హక్కు టిడిపికి లేదు

**- మీడియా సమావేశంలో చింతాడ రవికుమార్**



**సరుబుజ్జిలి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** రైతుల కోసం మాట్లాడే నైతిక హక్కు టిడిపికి లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ ఆరోపించారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం చేస్తున్న రైతన్న కోసం కార్యక్రమం బూటకమని అన్నారు. రైతులను మోసం చేసే కార్యక్రమని, తెదేపా ప్రభుత్వం రైతాంగాన్ని తీవ్రమైన మోసం చేస్తుందని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక రైతులు పూర్తిగా అన్యాయానికి గురి అయ్యారని, సంవత్సరానికి రూ. 20,000 రైతు భరోసా ఇస్తానని చెప్పి ఈ రెండు సీజన్లకు రూ. 40,000 వేలు ఇవ్వాల్సింది పోయి అన్యాయానికి గురి చేశారని తెలిపారు. అప్పట్లో జగనన్న అధికారంలో ఉండగా రైతుకు ప్రతి ఒక్క ఎకరాకు ఉచితంగా పంట భీమా చేయించి ఏదైనా ప్రకృతి విపత్తు జరిగి పంట నష్టం కలిగితే పంట నష్టం మొత్తాన్ని భీమా రూపంలో వచ్చే ఏర్పాటు చేసే వారని, ఇప్పుడు ఉచిత పంట భీమా పథకాన్ని పూర్తిగా చంద్రబాబు ఎత్తివేసారని అన్నారు. మొన్న సీజన్లో ఒక్క యూరియా బస్తా కోసం రైతును ఎన్ని ఇబ్బందులు గురి చేశారో రైతులు ఎప్పటికీ మరిచిపోరని, యూరియా బస్తా కోసం రైతుని పచ్చ కండువా కప్పుకొని, పచ్చ జెండా ఇంటి మీద కట్టమనడం ఎంతటి దారుణమో ప్రజలంతా ఆలోచించాలని అన్నారు. రైతుని అందుకోలేని ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒక్కటేనని ఎద్దేవా చేశారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు రైతన్న కోసం కార్యక్రమం చేయటం రైతులను మోసం చేయటమేనని, ఇప్పుడు ధాన్యం కొనుగోలులో ఎన్ని అక్రమాలు, వివక్ష లు చూపుతారో అని రైతులు భయపడుతున్నారని, చంద్రబాబుకి, తెదేపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దళారులు లేకుండా, సరైన ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్, సరుబుజ్జిలి జడ్పీటీసీ సభ్యులు సురవరపు నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి శ్రీనివాసరావు, సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, ఆముదాలవలస మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పొన్నాడ చిన్నారావు, బద్రి రామారావు, కోవిలాపు చంద్రశేఖర్, అత్తులూరి రవికాంత్, కూన రామకృష్ణ, కృష్ణారావు, హేమంత్, ప్రసాద్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరించిన రొనంకి కృష్ణంనాయుడు...



**నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు మంగళగిరి, కేంద్ర పార్టీ కార్యాలయం గురువారం ప్రజా దర్బార్లో ప్రజల నుండి వినతులు సేకరించారు. ముఖ్యమంత్రి, తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యకులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాలు మేరకు మంగళగిరికేంద్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం వినతుల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కేంద్ర కార్యాలయం,అధికార సిబ్బందితో కలసి రోణంకి కృష్ణం నాయుడు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రజా సమస్యలపై అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి పరిష్కరించారు. తమ సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణంనాయుడుకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులకు రక్త వర్గాల గుర్తింపు పరీక్షలు




**పలాస, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రక్త వర్గాల గుర్తింపు పరీక్షలు నిర్వహించారు.రెడ్ రిబ్బన్ క్లబ్, జంతుశాస్త్ర విభాగం మరియు జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) విభాగం సంయుక్తంగా సుమారు 140 మంది డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గురువారం రక్త వర్గాల నిర్ధారణ,అలాగే ఎత్తు%-%బరువు కొలతలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ రక్త వర్గం తెలుసుకోవడం అత్యంత అవసరమని,అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఇది ప్రాణరక్షణలో కీలకమని చెప్పారు.అలాగే విద్యార్థుల వయస్సుకు అనుగుణంగా ఎత్తు,బరువు ఉండేలా ప్రతిరోజూ సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ బి.నరసింహులు,సైన్స్ విభాగ ఇన్చార్జ్ శ్రీనివాస పట్నాయక్, అధ్యాపకులు ఎంహెచ్ కె ప్రసాద్,బి. కోదండరావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి. మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ శాసన సభ అంచనాల కమిటీ

**- కమిటీకి ఘన స్వాగతం పలికిన జిల్లా అధికారులు**



**శ్రీకాకుళం, నవంబరు 27, మేజర్‌న్యూస్:** జిల్లాకు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ శాసన సభ అంచనాల కమిటీకి జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. గురువారం, శుక్రవారం (ఈ నెల 27, 28 తేదీల్లో)లలో ఆంధ్రప్రదేశ్ శాసన సభ అంచనాల కమిటీ-2024-25 జిల్లాలో పర్యటనలో భాగంగా గురువారం జిల్లాకు చేరుకుంది. చేరుకున్న వారిలో ఆంధ్రప్రదేశ్ శాసన సభ అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు(శాసన సభ్యులు), డాక్టర్ వివి సూర్యానారాయణ రాజు పెనుమత్స(శాసన మండలి సభ్యులు), వరుదు కళ్యాణి (శాసన మండలి సభ్యులు) ఉన్నారు. కమిటీతో పాటు రాష్ట్ర శాసన సభ డిప్యూటీ సెక్రటరీ కె. రాజా కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ వి. బిక్షం, సెక్షన్ ఆఫీసర్ టి. చిరంజీవి ఉన్నారు. స్వాగతం పలికిన వారిలో ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, డిఎస్పీ వివేకానంద, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, డ్వామా పిడి సుధాకర్, తహసీల్దార్లు గణపతిరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసన సభ అంచనాల కమిటి పర్యటన వివరాలు ఆంధ్రప్రదేశ్ శాసన సభ అంచనాల కమిటీ ఉదయం 8 గంటలకు శ్రీకాకుళం నుండి బయలు దేరి అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం శ్రీకూర్మంలోని శ్రీకూర్మనాథ స్వామి వారిని దర్శించుకుంటారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు అధికారులతో నిర్వహించనున్న సమీక్షా సమావేశంలో పాల్గొంటారు.

# హిందీ ప్రతిభ పరీక్షలో జిల్లా మొదటి స్థానం

**నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సెయింట్ క్లారెట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆరువ తరగతి చదువుతున్న నీలాపు షణ్ముఖ ప్రియ హిందీ ప్రతిభ పరీక్షలో జిల్లా మొదటి స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ బాలా కుమార్ తెలియజేశారు. మన సంస్కృతి హైదరాబాద్ సంస్థ వారు నిర్వహించిన ఈ ప్రతిభా పరీక్షలో జిల్లా మొదటి స్థానాన్ని సంపాదించిన షణ్ముఖ ప్రియ ను ప్రిన్సిపల్ యాజమాన్య సభ్యులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.



# యాక్సిడెంట్ కేసులో బాధితులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు**



**శ్రీకాకుళం, నవంబరు 27, మేజర్‌న్యూస్:** మోటారు ప్రమాదం కేసులో బాధితులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, స్థానిక న్యాయ సేవా సదన్ కోర్టు ఆవరణంలో ఆయన గురువారం పోలీసు అధికారులతో మోటారు యాక్సిడెంట్ కేసులలో గల బాధితులపై చర్చించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితుల యొక్క క్లెయిమ్ లను త్వరితగతిన చెల్లించుటకు గల మార్గాలను గురించి విశ్లేషించి సమీక్షించారు. యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో బాధితుడికి సహాయం చేయకపోవడం పోగా నిర్లక్ష్యంగా వదిలి వెళ్లిపోవడం సరికాదని అలాంటి వారిని విడవరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, ఆర్టీఓ కార్యాలయం నుండి ఆర్. ఈశ్వరమ్మ, డిప్యూటీ తాసిల్దార్ పాలకొండ, డి ఎం నాగేంద్ర ప్రసాద్, ట్రాఫిక్ పోలీస్ సిఐ వి రామారావు, సి ఆర్ బి ఎస్ఐ, పి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాగుతూనే - మేలైన దిగుబడి



**పలాస, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆధునిక సాగుతూనే రైతులు మేలైన దిగుబడి పొందవచ్చని మందస మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన అన్నారు.పలాస నియోజకవర్గం మందస మండలం బాలిగాం గ్రామంలో గురువారం రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా భావన దుర్యోధన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సాగు భూమి ఉన్న రైతు కుటుంబాలు అందరికీ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రెండు విడతల్లో 14 వేలు రూపాయలు వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందని అన్నారు.డబ్బులు ఎవరికైన జమ కాకుంటే రైతు సేవా కేంద్రం లో నమోదు చేసుకోవాలి అని అన్నారు.రాష్ట్రంలో రైతన్నలు మేలు కోసం ఆధునిక సాగు పద్దతులు పాటిస్తే వ్యవసాయం లాభసాటి అవుతుంది అని తెలిపారు.రైతులు ధాన్యం ఇచ్చిన 24 గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయని,దళారీ వ్యవస్థ నిర్మూలనే చంద్రబాబు నాయుడు లక్ష్యం అని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పెన్షన్లు 4 వేలు రూపాయలు కు పెంచారని,తల్లికి వందనం,స్త్రీశక్తి పథకాలను అమలు చేశారని అన్నారు.పలాస శాసనసభ్యులు గౌతు శిరీష ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,రైతులకు సకాలంలో సాగునీరు అందించిన ఘనత గౌతు శిరీష కే దక్కిందని తెలిపారు. విత్తనాలు ఎరువులు సకాలంలో అందించారని అన్నారు.అలాగే పాడి రైతులకు గోకులాలు,పశువుల దాణా పంపిణీ,పశువుల ఆరోగ్య రక్షణకు సకాలంలో టీకాలు పంపిణీ చేయించారని ఇది మన మంచి ప్రభుత్వం అని తెలిపారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మామిడి తాతారావు,భావన ఢిల్లీ శ్వరరావు,గున్న విక్రమ్,పొందూరు అశోక్, బెందాళం షణ్ముఖరావు, సాంబమూర్తి, మాదిన శ్రీకాంత్, గున్న ప్రశాంత్, మహంతి పాపారావు, గున్న గోవిందరాజులు, గున్న జయరాం, గున్న రమణమూర్తి, వమరవెల్లి తులసీదాసు, కొండేర్పు ఉమాశంకర్,వమరవెల్లి.బ్రహ్మ ,సచివాలయ సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కొత్తకోట హైస్కూల్లో కళా వేదిక ఏర్పాటుకు ముందుకు వచ్చిన వ్యాపారి



**రావికమతం, నవంబర్ 27 , మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట హైస్కూల్ లో కళావేదిక నిర్మాణానికి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి ముందుకు వచ్చారు. ఈ మేరకు గురువారం హై స్కూల్ ఆవరణలో కళా వేదిక నిర్మాణానికి అవసరమైన భూమి పూజ నిర్వహించారు. ఈ పాఠశాలలో కళ వేదిక లేకపోవడం వల్ల వివిధ సమావేశాలు నిర్వహించలేకపోతున్నామని అధ్యాపక బృందం ఇటీవల పేరెంట్స్ కమిటీ సమావేశాల్లోనూ, గ్రామ పెద్దలకు తెలియజేశారు. దీనికి స్పందించిన గ్రామానికి చెందిన కేదారి శెట్టి కాశీ విశ్వనాథ్ తాను స్వయంగా కళా వేదిక నిర్మించి ఇస్తానని ప్రకటించారు. ఈ హామీ మేరకు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్లు నివారించేందుకు హెచ్చరిక బోర్డు, బొల్డర్సు ఏర్పాటు

– రూరల్ ఎస్ఐ రవికుమార్



**అనకాపల్లి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలోని బొజ్జన్న కొండ రోడ్డు నుండి హైవే కి వెళ్లే అప్రోచ్ రోడ్లో అనకాపల్లి రూరల్ సిఐ జి.అశోక్ కుమార్ ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డు, బొల్డర్సు ఏర్పాటు చేశామని రూరల్ ఎస్ఐ జి.రవికుమార్ తెలిపారు. లారీలు, హెవీ వెహికల్స్ యూటర్న్ తిరగడం వల్ల ట్రాఫిక్ జామ్ అవడంతో పాటు యాక్సిడెంట్లు కూడా జరుగుతున్న కారణంగా వాటిని నివారించే క్రమంలో అక్కడ హెవీ వెహికిల్స్, లారీలను యూటర్న్ నిషేధిస్తూ హెచ్చరిక బోర్డుని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా అక్కడ యూటర్న్ జరగకుండా ఉండడం కోసం ఏదైతే సర్వీస్ రోడ్డు ఉందో సర్వీస్ రోడ్లో ట్రాఫిక్కు ఉపయోగించే బొల్డర్స్ ను శంకరం గ్రామ నాయకులు లక్ష్మీనారాయణ ఏర్పాటు చేసిన క్రేన్ సహాయంతో ఏర్పాటు చేశామన్నారు. దీని కారణంగా బొజ్జన్న కొండ నుండి వచ్చే లారీలు, హెవీ వెహికల్స్ కోడూరు జంక్షన్ వద్ద యూటర్న్ తీసుకోవాలని అందరికీ కూడా తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఐక్యూ 15 ఆవిష్కరణ

**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** అత్యుత్తమ పనితీరుకు ప్రసిద్ధి చెందిన ఐక్యూ ఈరోజు తన ప్రీమియం ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 15ను ఆవిష్కరించింది. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లో అత్యుత్తమ సామర్థ్యాలతో రూపొందించిన ఈ ఐక్యూ 15 మరింత వేగం, స్థిరత్వం, మల్టీటాస్కింగ్ సామర్థ్యం కోరుకునే యువ ప్రొఫెషనల్స్ కోసం రూపొందించబడింది. భారతీయ ఫ్లాగ్‌షిప్ ఫోన్లకు కొత్త ప్రమాణాలతో ఐక్యూ 15లో పరిశ్రమలోనే అత్యుత్తమమైన శామసాంగ్ 2కే ఎం14 ఎల్ఈఏడీ ఓఎల్ఈడీ డిస్ప్లేను అందించారు. ఇది ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లో తొలిసారి అందుబాటులోకి వస్తోంది. ఫోన్ 2600 నిట్స్ (హెచ్బీఎం) ప్రకాశంతో భారతదేశంలోనే అత్యంత ప్రకాశవంతమైన డిస్ప్లేను అందిస్తుంది. 6000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్‌నెస్‌తో ఏ లోపలి లేదా బయటి వాతావరణంలో అయినా అత్యద్భుత స్పష్టతను ఇస్తుంది. పనితీరు విషయానికి వస్తే ఐక్యూ 15లో భారతదేశంలోనే వేగవంతమైన స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 ప్రాసెసర్ ప్రత్యేకమైన సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ3ను ఉపయోగించారు. ఇది అసమానమైన వేగం, ఎఫిషెన్సీని అందిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద 8కే సింగిల్ లేయర్ వీసీ కూలింగ్ సిస్టమ్ ఫోన్‌ను అధిక పని భారం ఉన్న సమయంలో కూడా చల్లగా ఉంచుతుంది. ఇందులో భారీ 7000ఎంఏహెచ్ సిలికాన్ అనోడ్ బ్యాటరీను అమర్చారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**నర్సీపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జనసేన చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గతేడాది కూడా ఇక్కడి పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ తరఫున స్టడీ మెటీరియల్ అందించామని, గత ఏడాది మెటీరియల్ పంపిణీ చేయడం వల్ల పదవ తరగతిలో ఆరుగురు విద్యార్థులు 550 సాధించారని, ఇద్దరు ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారన్నారు. 15 మందికి 500 దాటి మార్కులు వచ్చాయన్నారు. దీంతో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు గర్వకారణంగా నిలిచారన్నారు. ఈసారి కూడా అందించిన మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని ఉత్తమమైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మంచి లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి మంచి స్థాయికి చేరుకోవాలనే దృష్టితో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల పెంపు అత్యంత అవసరమన్నారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ లభిస్తే వారు పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర కరక ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం వైస్ ఎంపిపి ఇస్సం రమణ, రత్నం, నాతవరం మండల నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, అనీల్ కుమార్, వరె నరసింహం, యర్రంశెట్టి పాపారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్తున్న ఆర్ ఐ కృష్ణవేణి కి ఘనసత్కారం



**మునగపాక, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్ ఐ కృష్ణవేణి హైకోర్టు లైజనింగ్ అధికారిని గా బదిలీపై వెళ్లడంతో గురువారం సాయంత్రం మండల తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఘనసత్కారం నిర్వహించారు, మండల తహసిల్దార్ పి సత్యనారాయణ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన ఆర్ ఐ కృష్ణవేణి మునగపాక మండలంలో ఫైల్స్ పెండింగ్ లేకుండా , మండల ప్రజల మన్ననలు, తోటి రెవెన్యూ సిబ్బంది, అభిమానం పొందారన్నారు, ఎక్కడ పని చేసిన ఇదే స్ఫూర్తితో పనిచేసి అందరి అభిమానాలు పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో డిటి మురళీధర్, వీఆర్వోలు పి సురేష్, సిహెచ్ జై కృష్ణ, కే రమేష్, ఎస్ కన్నారావు, నూక సూరి, దేవి, బిందు,సాయి,సముద్రం,సింహాచలం, ఎస్ పూర్ణ మహేష్, మహేష్, నాగేంద్ర, అశోక్, పవన్, అప్పారావు,వీఆర్ఏలు శాంతి, సన్యాసిరావు, చిన్న, స్టాఫ్ జూనియర్ అసిస్టెంట్ అహ్మద్, సాయి, చంటి, శాంతి,తదితరులు పాల్గొన్నారు

## అచ్చుతాపురం నుండి ఎలమంచిలి అనకాపల్లి వెళ్లే బస్సులను పెంచాలి



**అచ్చుతాపురం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో గురువారం అచ్చుతాపురం మండలం అచ్చుతాపురం నాలుగు రోడ్లో.. ఐద్వా అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీ.. ఆర్ లక్ష్మి.. ఆధ్వర్యంలో అచ్చుతాపురం నుండి.. అనకాపల్లి వెళ్లే బస్సులు.. పెంచాలని.. ఎలమంచిలి నుండి వైజాగ్ వెళ్లే బస్సులు పెంచాలని.. శ్రీ శక్తి పథకం పెట్టిన తర్వాత... బస్సులు ఆపడం లేదు.. మహిళలు ఇబ్బంది పడుతూ ఉన్నారు.. గంటల గంటలు కూర్చుని బస్సు ఎక్కవలసి వస్తోంది.. అచ్యుతాపురం నాలుగు రోడ్లో.. బస్టాప్ లేక.. ఎండలో నిలబడి.. వర్షములో తడిసి... కాలుష్యం బూడిద మరొకపక్క వెదజల్లుతూ ఉంది... మహిళలు ఇబ్బంది గురవుతూ ఉన్నారు పొల్యూషన్ పెరిగింది బస్సు కోసం ఎదురు చూస్తూ ఉన్న మహిళలందరూ.. పొల్యేషన్లో.. అస్తత్వాతికి గురవుతూ ఉన్నారు... శ్రీ శక్తి పథకాన్ని మేము వ్యతిరేకం కాదు కానీ ఫ్రీ బస్సులు పెంచాలని బస్టాప్ ఏర్పాటు చేయాలని మహిళా సంఘంగా డిమాండ్ చేస్తూ ఉన్నాం..... కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే.. సుందరపు విజయ్ కుమార్ గారు... అదే రోడ్లో పదేపదే తిరుగుతూ ఉంటారు.. కానీ బస్ స్టాప్ లేదన్న విషయాన్ని.. ఎమ్మెల్యే గారు గమనించాలని.. మహిళలకు రక్షణ కల్పించాలని మహిళా సంఘం కోరుతూ ఉంది.... మా ప్రభుత్వం వస్తే.. మహిళలకి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు... ఈరోజు మహిళలు నడిరోడ్డు మీద నిలబడి దుస్థితి వచ్చింది.. ఇంతకన్నా దుర్మార్గం ఏమైనా ఉందా కావున.. ప్రభుత్వం తక్షణమే స్పందించి బస్టాప్ ఏర్పాటు చేసి, ఫ్రీ బస్సులు పెంచాలని ఐద్వా అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆర్ లక్ష్మీ గారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఉన్నాం... ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ.. లక్ష్మీ.. భవాని.. జ్యోతి.. రాణి.. సౌజన్య.. లావణ్య.. రాజలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

## జడూరు జంక్షన్ లో నిఘా నేత్రాలు



**నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం 16వ నెంబర్ జాతీయ రహదారికి అనుకోని ఉన్న జడూరు జంక్షన్ వద్ద గ్రామస్తుల సహకారంతో 3 సి సి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ ప్రధాన కూడలిలో భద్రత పరమైన అవసరాన్ని గుర్తించి గ్రామంలో ఉన్న వర్తకులతో మాట్లాడి పోలాకి ఎస్సై రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సి సి కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ సి సి కెమెరాలు శ్రీకాకుళంలోని ఎస్పి కార్యాలయం నుండి, పోలాకి పోలీస్ స్టేషన్ నుండి మానిటరింగ్ చేయడం జరుగుతుందని ఎస్సై తెలియజేశారు.

### ఎర్రవరంలో పాము కాటుకు గురై మహిళ మృతి



**అచ్చుతాపురం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో యర్రవరం గ్రామంలో దొమ్మేటి అప్పలనర్స (65) పాము కాటుకు గురై గురువారం మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే యర్రవరం గ్రామానికి చెందిన అప్పలనర్స మధ్యాహ్నం తన ఇంటి వద్ద శుభ్ర చేస్తుండగా పాము కాటు వేసిందని కుటుంబీకులు తెలిపారు. విషసర్పం కావడంతో అప్పలనర్స నిమిషాల వ్యవధిలోనే మృతి చెందిందన్నారు. మృతురాలు అప్పలనర్సకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## స్థానిక నియోజకవర్గానికి చెందిన నాయకుడికి రాష్ట్ర రాజకీయాల్లో అరుదైన గౌరవం దక్కింది



**పాతపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** స్థానిక నియోజకవర్గానికి చెందిన నాయకుడికి రాష్ట్ర రాజకీయాల్లో అరుదైన గౌరవం దక్కింది. స్థానిక మండలంలోని పెద్దలక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి అన్నెపు ఉమామహేశ్వరరావు రాష్ట్ర బీజేపీ (భారతీయ జనతా పార్టీ) కార్యదర్శిగా నియమితులయ్యారు. ముఖ్యంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో కూడిన ఉత్తరాంధ్ర జిల్లాల బాధ్యతలను ఆయనకు అప్పగించారు. మారుమూల గ్రామ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర పార్టీలో కీలక పదవిని దక్కించుకోవడంపై జిల్లా, మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నియామకం సందర్భంగా వారు ఉమామహేశ్వరరావుకు ఘనంగా శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఆయన ప్రయాణం ఇలాగే నియోజకవర్గ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుండి ఉత్తరాంధ్ర వంటి కీలక ప్రాంతానికి నాయకుడిగా పదవి చేపట్టడం సామాన్యం కాదు. అని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ బీజేపీలో సముచిత స్థానం లభిస్తుందని నొక్కి చెప్పారు. ఈ పదవిని అప్పగించిన పార్టీ నాయకత్వానికి, పెద్దలకు తాను ఎప్పుడూ రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆయన స్నేహితులు, కుటుంబ సభ్యులు కూడా ఉమామహేశ్వరరావును కలిసి ఘనంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామకం పాతపట్నం మండలంలోని కార్యకర్తలలో మరింత ఉత్సాహాన్ని నింపిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డాయి.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..



**మెళియాపుట్టి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రజా దర్బారులో ప్రజలు ఇచ్చిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెళియాపుట్టి మండలం మర్రిపాడు. సి. గ్రామంలో గురువారం ప్రజా సమస్యలపై పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు "ప్రజాద ర్బార్" నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు గాలికి విడిచిపెట్టడంతో ప్రజా సమస్యలు ఎక్క డ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా మండలం నుండి వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు, రెవెన్యూ లతోపాటు రహదారులు, విద్యుత్ కోతలు, తాగునీటి వంటి ప్రధాన సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. గత పాలనలో పాలకులు, పాలనపై దృష్టి సాధించక సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరు కుపోవడంతో ప్రభుత్వం మారడంతో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి అనేక సమస్యలు సామాజిక సాంఘిక సమస్యలపై స్పందించి ఫిర్యాదులు ఇచ్చారన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన సమస్యలను ఆయా శాఖ అధికారులకు ఇచ్చి 15 రోజుల్లో సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి పాపారావు, ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్, ఉపాధి ఏపీఓ రవి, హౌసింగ్ ఏఈ గణేష్, వెలుగు ఏ పీ ఎం త్రినాధమ్మ, అధికారులు, నాయకులు ,సచివాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభా పరీక్షలతో పోటీ తత్వం పెరుగుతుంది...



**జలుమూరు, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీముఖలింగం జడ్పీహెచ్ఎస్ లో గురువారం నిర్వహించబడిన టాలెంట్ టెస్ట్ లో 123 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రభాకర్ రావు తెలిపారు. ఈ టెస్ట్ గీతా జయంతిని పురస్కరించుకొని నిర్వహించినట్లు తెలిపారు. నాలుగు మండలాల్లో 123 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని ఎన్ హర్ష,జడ్పీహెచ్ఎస్ ఎల్ ఎన్ పేట, ద్వితీయ బహుమతిని పిటి రాహుల్, జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం, తృతీయ బహుమతిని సి హెచ్ యశ్వంత్, ప్రోత్సాహక బహుమతిని పి తేజేశ్వరి జడ్.పి.హెచ్.ఎస్ శ్రీముఖలింగం విజయం సాధించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు టాలెంట్ టెస్టులు అత్యధిక మార్కులు వచ్చిన వారికి బహుమతి ప్రధానం చేశారు. గీత సత్సంగ సభ్యులు రవిశంకర్ శ్రీనివాసరావు, దేవా, తేజేశ్వరరావు, ఆనందరావు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రభాకర్ రావు, సిబ్బంది మండల విద్యాశాఖ అధికారులుకి దుస్సాలువలతో సన్మానించారు. అదేవిధంగా గీత సత్సంగ సభ్యులు, ప్రధానోపాధ్యాయులను, దాస్ మాస్టారును మండల విద్యాశాఖ అధికారులు సన్మానించారు.విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని, టాలెంట్ పోటీలలో పాల్గొని మనము ఏ స్థానంలో ఉన్నాము తెలుసుకోవచ్చని ఎంఈఓ బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు.

## రైతు సేవలో మన మంచి ప్రభుత్వం...




**జలుమూరు, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలోని కూర్మనాథపురం గ్రామములో "రైతన్న -మీకోసం " కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని రైతుల సమస్యలను ప్రధానంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర బలం... అన్నదాతకు అండగా మన మంచి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. వ్యవసాయము రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం అని అన్నారు. తమ ప్రభుత్వం రైతు రాజ్య స్థాపన కోసము కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రైతుని రారాజుగా చేయదానికి ప్రభుత్వం 5 ప్రధాన విధానాలతో ముందుకు సాగుతుంది. రైతులు ముున్ముందు డిమాండ్ ఆధారిత పంటలను పండించడం వలన లాభం చేకూరుతుంది అన్నారు. రైతు సేవలో మన మంచి ప్రభుత్వమని కొనియాడారు. ముందుగా ఏడి మధుబాబు, ఏవో రవికుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు వద్ద నుండి ధాన్యం కొనుగోలు అధికముగా వసూలు చేస్తే తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రమణమూర్తి సభా ముఖముగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు కింజరాపు సత్యనారాయణ, సిమ్మ చంద్రశేఖర రావు, టిడిపి నాయకులు బగ్గు గోవిందరావు, బోదాల బాలకృష్ణ కుమార్, గుండ రామకృష్ణ, సర్పంచ్ ప్రతినిధి మొయ్యి గోవిందరావు, ఎంపీడీవో బంట్రోతు చిన్నమ్మడు, ఉద్యానవన శాఖ అధికారి సునీత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అన్నదాతల అభివృద్ధికి పంచసూత్రాలు



**మెళియాపుట్టి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు అన్నదాతలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన పంచసూత్రల ప్రణాళికతో ముందుకు వెళు తోందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. గురువారం మెళియాపుట్టి మండలంలోని మర్రిపాడు. సి .గ్రామంలో రైతులకు పంచసూత్రల ప్రణాళిక ఉద్దేశాన్ని, ఉపయోగాలు ఎమ్మెల్యే వివరించారు. ముఖ్యంగా నీటి భద్రత, డిమాండ్ పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు.ఈ నెల 24వ తేదీ నుంచి 29వరకూ 'రైతన్నా మీకోసం" పేరుతో కార్యక్రమాలు చేపడుతున్నామని,డిసెంబర్ 3వ తేదీన రైతు సేవ కేంద్రాలు వరిధిలో వర్క్ షాపులు నిర్వహిస్తామని తెలిపారు. రైతులకు భరోసా ఇవ్వగల శాశ్వత పరిష్కారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు తీసుకు వస్తున్నారని తెలిపారు. మర్రిపాడు. సి. గ్రామ సచివాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే 24 గంటల్లో రైతుల ఖాతాలో సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు దళారులు నమ్మి మోసపోవద్దు అన్నారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉండటం రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రైతులకు పంచ సూత్రాలతో రైతుల అభ్యున్నతి కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు వ్యవసాయ సాగులో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించి ఆధునిక పద్ధతులలో పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. రైతు సంక్షేమ కొరకు అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమములో పిఎసిఎస్ అధ్యక్షుడు. సలాన మోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు. సంబాల వెంకటరావు, ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్, తాసిల్దార్ బి పాపారావు, ఏవో దాన కర్రుడు, జడ్పిటిసి గూడ ఎండయ్య, టిడిపి నాయకులు అనపాన రాజశేఖరరెడ్డి,భాస్కర్ గౌడ్, బైరసింగి లక్ష్మీనారాయణ,ఎరుసు శ్రీనివాస రెడ్డి, బైరసింగి దినకర్ ,బసవ పరమేశ్వర రెడ్డి, మాలతి శ్రీధర్, బూర్ల లలిత కుమారి,సయ్యద్ సిలార్, కదంబల పైడిరాజు,బైరసింగి ధరణి, ఏ .శ్రీను,ఆర్ గణపతి రావు, అధికారులు సచివాలయ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తో వ్యక్తి అరెస్టు



**మెళియాపుట్టి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని కూర్మన్నపేట గ్రామంలో టెక్కలి ఎక్సైజ్ సిఐ ఎస్.కె .మీరా సాహెబ్ ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో కూర్మన్నపేట గ్రామానికి చెందిన సవర బుద్ధు ఏడు లీటర్ల నాటు సారా తో ఆయనను అరెస్ట్ చేసి జుడిషియల్ కోర్టుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా నాటు సారా తయారుచేసిన విక్రయించిన నిల్వలు ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నాటు సారా తయారు చేసినట్లు తెలిసినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14 40 కి సమాచారం అందించాలని కోరారు. ఈ దాడులలో టెక్కలి ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలపేటలో రైతన్న మీకోసం కార్యక్రమం



**సరుబుజ్జిలి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం చింతలపేటలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలో రైతుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిందన్నారు. వ్యవసాయ శాఖ సూచనలు మేరకు రైతులు పంటలను సాగు చేసుకోవాలన్నారు. అధిక ఎరువుల వాడకం వలన పంట పొలాల్లో సారవంతం తగ్గుతుందని, సిఫార్సు మేరకే ఎరువులు వాడకం చేయాలని సూచించారు. రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేతింటి జ్యోతీశ్వరరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ మరియు భద్రత పై అవగాహన

### – బ్రాండిక్స్ కంపెనీలో మహిళా ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**అచ్చుతాపురం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా పోలీసులు బ్రాండిక్స్ కంపెనీలో మహిళా ఉద్యోగుల కోసం మహిళా భద్రత, చట్టాలు, సైబర్ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు ఇన్స్పెక్టర్ నీలిమ గారు, వన్ స్టాప్ సెంటర్ ఎస్సై రాములమ్మ గారు పాల్గొని కీలక సూచనలు అందించారు.కార్యక్రమంలో చర్చించిన ప్రధాన అంశాలు మహిళా చట్టాలు – మహిళా రక్షణకు సంబంధించిన నూతన క్రిమినల్ చట్టాలు, గృహహింస వంటి ముఖ్యమైన చట్టాలపై అవగాహన పోక్సో చట్టం – బాలికలపై నేరాలను నిరోధించడానికి ఉన్న నిబంధనలు, శిక్షలు శక్తి యాప్ వినియోగం – అత్యవసర సమయంలో పోలీసులు వెంటనే సహాయం అందించే విధానం సైబర్ క్రైమ్ – ఆన్‌లైన్ మోసాలు, హరాస్‌మెంట్, సోషల్ మీడియాలో పాటించాల్సిన జాగ్రత్తలు రోడ్డు భద్రత – ఉద్యోగులకు, మహిళా కార్మికులకు అవసరమైన ట్రాఫిక్ నియమాలుమాదక ద్రవ్యాల ముప్పు – డ్రగ్స్ వాడకం వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలుబీ యువత & ఉద్యోగులు దూరంగా ఉండాల్సిన అవసరంఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు పోలీసు శాఖ చేపడుతున్న మహిళా భద్రతా చర్యలను అభినందిస్తూ, తమ హక్కులు మరియు రక్షణ నిబంధనలపై విలువైన అవగాహన పొందారు.

## జోరుగా సాగుతున్న పరిచయాల ప్రక్రియ



**అరకులోయ, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో.సాయిరాం పరిచయాల ప్రక్రియ జోరుగా సాగుతుంది. అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ గిరిజన యువ నాయకుడు కిల్లో.సాయిరాంను ఇటీవల కూటమి ప్రభుత్వం ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో తనను కూటమి ప్రభుత్వం ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించిందంటూ కిల్లో. సాయిరాం అనే యువ నేత అందరితో పరిచయాలు పెంచుకునే పనిలో పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎస్టీ కమిషన్ చైర్మన్,సభ్యుల జాబితాను విడుదల చేసినప్పటికీ స్వతహాగా అందరితో పరిచయం చేసుకోవాలనే తలంపుతో ఉన్న నూతన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు ఇటీవల కురుపాం ప్రాంతంలో పర్యటించి తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలతో పరిచయాలు చేసుకొని వచ్చారు.అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో పర్యటించి జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి ఎంబీఎస్.లోకేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పీఎస్.కుమార్ లతో ఆయన మర్యాదపూర్వకంగా గురువారం కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ కు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో. సాయిరాం శాలువా కప్పి సత్కరించారు.గత వారం రోజుల క్రితం వరకు స్తబ్దుగా ఉన్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో.సాయిరాం ఓ సీనియర్ టిడిపి గిరిజన నాయకుడి సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకొని పరిచయాల ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మరి కొద్ది రోజుల్లో దినపత్రిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్టీ కమిషన్ సభ్యుడి విస్తృత పర్యటన,గిరిజన సేవ కార్యక్రమాలను ప్రస్తావించనున్నట్టు సమాచారం.పరిచయాల ప్రక్రియ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడి వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంతల.పూర్ణ, చట్టు.అప్పలరాజు,కూడ. భూషణరావు,డేవిడ్,నిర్మల తదితరులు ఉన్నారు.

## రైల్వే ఎంటర్ బ్రిడ్జి వద్ద స్పీడ్ బ్రేకర్లు తొలగించాలి

### – రైల్వే అధికారులను కోరుతున్న కూటమి నాయకులు



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** స్థానిక విజయరామరాజుపేట రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రైల్వే శాఖకు సంబంధించిన కాంట్రాక్టర్ అనాలోచన మరియు రహదారి నిబంధనలు పాటించకుండా నిర్మించిన అతి భారీ ప్రమాదకరమైన స్పీడ్ బ్రేకర్ల వలన ప్రజల ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇటువంటి భారీ స్పీడ్ బ్రేకర్లు ఎలా నిర్మిస్తారని ప్రజలు, కూటమి నాయకులు రైల్వే అధికారులను ప్రశ్నించారు. రైల్వే అధికారులు రహదారిపై ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వాహనాలు ఇబ్బందికర పరిస్థితుల్లో స్పీడ్ బ్రేకర్ మీద నడుస్తున్నాయని,ఈ స్పీడ్ బ్రేకర్ వల్ల చాలామంది బ్యాలెన్స్ కాచుకోలేక పడిపోయారని, మనిషి వెన్నెముకకు దెబ్బతినే ప్రమాదం ఉందని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, వాహనాలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందనిఅంటూ వెంటనే స్పీడ్ బ్రేకర్లు తొలగించవలసిందిగా రైల్వే శాఖను కోరే విధంగా స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దృష్టికి విషయాన్ని తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రామకృష్ణ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తారని వారికి హామీ ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వం చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ బీసీలకు వెన్నుపోటు పొడిచారూ

### - డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి



**విశాఖ సిటీ, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ కూటమి ప్రభుత్వం బీసీలను అడ్డంగా మోసం చేసి బీసీలను ఓటు బ్యాంక్ గా చూస్తున్నారు, బీసీలకు ఎలక్షన్ కి ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ జనాభా లో బీసీలు 50 శాతం కంటే ఎక్కువ కాబట్టి బీసీలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లయినా బీసీలు అనేక రంగాల్లో ఇంకా వెనుకబడి ఉన్నారు ఈ వెనుకపాటు కు కారణం ఏమిటంటే బీసీలను ఓటు బ్యాంకు గా చూస్తున్నారు. బీసీల అభివృద్ధికి ప్రత్యేక విధానాలు రూపొందించకపోవడం ఒక కారణం. ముఖ్యంగా రాజకీయ పార్టీలు బీసీలు కు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం. కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలు కు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చారు. కానీ కూటం ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నారు. అలాగే బీసీలకు తగిన గౌరవం ప్రాధాన్యత కూటమి ప్రభుత్వం ఇవ్వకపోవడం కూడా ఒక కారణం. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలను ఓటు బ్యాంకు గా కాకుండా బ్యాక్ బోన్ క్లాసులుగా ఆత్మగౌరవంతో తల పైకెత్తుకునే లాగా చేశారు. గత ప్రభుత్వం2014 నుండి 2019 చంద్రబాబు ప్రభుత్వం అంటే ఇప్పుడు కూటమి ప్రభుత్వం గతంలో ఉన్న అవినీతికి వివక్షకు పరాకాష్ట అయిన జన్మభూమి కమిటీల్లా కాకుండా జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం 2019 నుండి 2024 వరకు బీసీలు పై ప్రత్యేక శ్రద్ధతో వాలంటీర్ వ్యవస్థను తెచ్చి బీసీ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు బదిలీ చేయడం ద్వారా అవినీతికి అవకాశం లేకుండా చేశారు మన జగనన్న. జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీ కుటుంబాలకు జగనన్న 1. 98 లక్షల కోట్ల లబ్ధి చేకూర్చారు. ఈ కూటమి ప్రభుత్వం ఇంత వరకు పదో వంతు కూడా చేయలేదు.

## మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**అరకులోయ, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల పరిధిలోని మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పి హెచ్ సి)ను అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.కృష్ణమూర్తి నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ముందుగా సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి,వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పి.హెచ్.సి లో వైద్యం కోసం గ్రామాల నుంచి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.పి.హెచ్.సి కి వచ్చిన గిరిజన రోగులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించి గ్రామాల్లో అత్యధికంగా ప్రబలుతున్న ప్రాణాంతక వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు.పి.హెచ్.సి వైద్య సిబ్బంది వినియోగించే దినసరి హాజరు పట్టికను ఆయన నిశితంగా పరిశీలించి విధులకు గైర్హాజరయిన సీనియర్ అసిస్టెంట్ ఎస్.సింహాచలం రెండు రోజుల జీతభత్యాలను నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించారు. విధులకు ఆలస్యంగా హాజరైన అటెండర్ కు మొదటి తప్పుగా మందలించి వదిలిపెట్టారు. పి.హెచ్.సిలో సుఖ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని ఆయన ఆదేశించారు.గ్రామ స్థాయిలో సుఖప్రసవాలు, చిన్నారులకు సోకే న్యుమోనియా వ్యాధి లక్షణాలు,ఆ వ్యాధి సోకకుండా ముందస్తుగా తీసుకునే జాగ్రత్తల గురించి,తల్లిపాల ప్రాముఖ్యత, వ్యాధి నిరోధక టీకాలు,పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.కాన్పు అనంతరం 48 గంటలపాటు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో తల్లి బిడ్డ ఉండాలని, అంతేకాకుండా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్టు నిర్ధారించిన అనంతరం తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం సహాయంతో వారి స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని వైద్య సిబ్బందిని ఆయన ఆదేశించారు.అన్ని వార్డులు, ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి ల్యాబ్ ద్వార నిర్వహిస్తున్న పరీక్షలు, మలేరియా కేసులు, రోగులకు అందించిన చికిత్సలను అడిగి తెలుసుకున్నారు.ఫార్మసీ ని తనిఖి చేసి అందుబాటులో ఉన్న మందులను వ్యాక్సీన్ లను పరిశీలించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో ఇంటింటి సందర్శనలు నిర్వహించే క్షేత్ర స్థాయి సిబ్బంది,పర్యవేక్షణ సిబ్బంది అంకిత భావంతో తమ విధులను నిర్వర్తించాలని, విధినిర్వహణలో ఆలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.కృష్ణమూర్తి నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాడగడ పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.వసంత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన బోధన అందించండి..



**నరసన్నపేట, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు గురువారం నడగాం, ఉర్లాం,బాలసీమ పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ప్రభుత్వ మెనూ ప్రకారం రుచిగా శుచిగా వేడివేడి పదార్థాలు విద్యార్థులకు అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేష్ చిత్రపటానికి కు నివాళులు



**మధురవాడ: నవంబర్ 27: మేజర్‌న్యూస్:** ఇటీవల నవంబరు 17న విజయవాడలో రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేష్ మృతి చెందారు. ఆయన మరణానంతరం గురువారం మధురవాడ జంక్షన్ లో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా నగరాల సామాజికవర్గం కార్యదర్శి జగపిళ్ల అప్పలరాజు, టీడీపీ సీనియర్ నాయకులు పిళ్ల విలేకరి నరసింగారావు, సిపిఐ నాయకుడు మరుపిళ్ల పైడిరాజు, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్లు నాగోతి అనిత, పోతిన పైడిరాజు, టీడీపీ సీనియర్ నేతలు వాండ్రాసి అప్పలరాజు, పోతిన సోంపాత్రుడు, వాండ్రాసి అప్పలనాయుడు, పిళ్ల రాము, పిళ్ల కృష్ణ, నాగోతి శివాజీ, నాగోతి రాము, నాగోతి అప్పారావు తదితరులతో పాటు నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడుతూ మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## సర్వే ఆఫ్ ఇండియా తో ఆంధ్ర విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** సర్వే ఆఫ్ ఇండియాతో ఆంధ్ర విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం చేసుకుంది. గురువారం పాలకమండలి సమావేశం మండలంలో ఒప్పంద పత్రాలపై ఏయు వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, సర్వే ఆఫ్ ఇండియా అడిషనల్ సర్వేయర్ జనరల్ జి. వరుణ కుమార్ లు సంతకాలు చేశారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంతో పరిశోధన, ఇంటర్న్ షిప్ కల్పనతో పాటు సర్వే ఆఫ్ ఇండియా కు సంబంధించిన సమాచారాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అందించనున్నారు. ఈ అవగాహన ఒప్పందం ఐదు సంవత్సరాల కాలానికి చేసుకున్నారు. జియోమెటిక్స్, జియో ఇన్ఫర్మేషన్, జియో స్పేషియల్ టెక్నాలజీ రంగాలలో పరిశోధన భాగస్వామ్యం దిశగా రెండు సంస్థలు పనిచేస్తాయి. రెండు సంస్థలకు ఉపయోగంగా నిలిచే పరిశోధన అంశాలలో కలసి పనిచేస్తారు. సర్వే ఆఫ్ ఇండియాలో అర్హత కలిగిన సిబ్బందికి ఎం.ఈ, ఎంటెక్, పీహెచ్డీ వంటి కోర్సులను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పూర్తిచేసే అవకాశం కల్పిస్తారు. యూజీ, పేజీ విద్యార్థులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ జియో ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ లో ఇంటర్న్ షిప్ అవకాశం కల్పిస్తారు.రెండు సంస్థలు సంయుక్తంగా సదస్సులు, వర్క్ షాప్ లను నిర్వహిస్తాయి. సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన అధికారులకు వివిధ అంశాలపై ఏయుతో సంయుక్తంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను చేపడతారు. ఈ సందర్భంగా ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ సర్వే ఆఫ్ ఇండియాలో సీనియర్ అధికారులు ఏ. యుకు చెందిన పరిశోధక విద్యార్థులకు మార్గదర్శకం అందించాలని సూచించారు.

## డ్రైన్లు మరమ్మత్తులకు భూమి పూజ



**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** 17వ వార్డు ఆదర్శనగర్ లో పలు సీసీ డ్రైన్లు లు మరమ్మతులకు విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు భూమి పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా వెలగపూడి మాట్లాడుతూ కూటమి పరిపాలన లో ప్రజలు ఎవరు ఇబ్బందులకు గురి కాకూడదు అనే లక్ష్యంతో మేము పని చేస్తున్నాం అని తెలిపారు , వీటికి వ్యయం సుమారు 50 లక్షలు రూపాయిలు అని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గేదల లావణ్య నాగరాజు , వార్డు టీడీపీ అధ్యక్షుడు నెక్కంటి సత్తిబాబు, కాళ్ళ శంకర్, జీవీఎంసీ అధికారులు అప్పలనాయుడు , శ్రీ హిత , నాయకులు రాములమ్మ, రామిరెడ్డి , లక్ష్మి, మహేష్, రాము ,కృష్ణ , నరసింగరావు , పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ వార్డులో యూజిడి సమస్యకు పరిష్కారం చూపిన కార్పొరేటర్ మొల్లి హేమలత

**– సుమారు రూ.3 కోట్ల నిధులతో రాజీవ్ గృహకల్ప, వైయస్సార్ కాలనీలలో యూజీడి పనులకు శ్రీకారం**



**మధురవాడ: నవంబర్ 27: మేజర్‌న్యూస్:** జీవీఎంసీ ఐదవ వార్డ్ పరిధిలోగల రాజీవ్ గృహకల్ప, వైయస్సార్ కాలనీలలో యూజీడి సమస్య శాశ్వత పరిష్కారానికై సుమారు మూడు కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఐదవ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత అన్నారు. అందులో భాగంగా యూ జి డి పనులకు కార్పొరేటర్ హేమలత భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ వార్డు లో యూజీడి సమస్య చాలా ఎక్కువగా ఉందని, దశాబ్దాలుగా ఇక్కడ ప్రజలు ఆ సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ యుజిడి సమస్యను పరిష్కరించాలని చాలా సార్లు జివిఎంసి కౌన్సిల్ సమావేశాలలో మాట్లాడడం జరిగిందని,గత ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో చాలా అలసత్వంగ ఉండడం వలన అప్పుడు ఈ సమస్య పరిష్కారం కాలేదని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ సమస్యపై జీవీఎంసీ కౌన్సిల్ ద్వారా మేయర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లానని అలాగే స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో గురువారం వార్డులో యూజిడి సమస్య పరిష్కారానికై సుమారు 6కోట్ల నిధులు మంజూరయ్యాయని, అందులో భాగంగా మొదట విడతగా రాజీవ్ గృహకల్ప, వైయస్సార్ కాలనీలో సుమారు మూడు కోట్ల నిధులతో పనులు ప్రారంభించమని, మిగిలిన పనులు కూడా తొందరగానే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు,వాండ్రాశి అప్పలరాజు, ఈగల రవికుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, కొండపూ రాజు, వంకా నూకరాజు, శ్రావణ్, చక్రీ,నాగేశ్వరరావు, రామునాయుడు,రమేష్, ఇమందిరాజు ,ప్రమీలదేవి, కృష్ణవేణి, మాధవ,రాంబాబు, రవీంద్ర,మోహన్, హరికృష్ణ,లక్ష్మీనారాయణ, అప్పారావు, వాయుకుమార్ సచివాలయ కార్యదర్శులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా యూనివర్శిటి గేమ్స్ లో ఏయూ వెయిట్ లిఫ్టర్ పల్లవి కి గోల్డ్ మెడల్

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం క్రీడాకారిణి ఎస్. పల్లవికి ఖేలో ఇండియా యూనివర్శిటి గేమ్స్ 2025 లో గోల్డ్ మెడల్ సాదించారు. ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ ఉమెన్ ఛాంపియన్ షిప్ రాజస్థాన్ లో నవంబర్ 24 నుంచి డిసెంబర్ 5 వరకు జరుగుతాయి. ఈ పోటీలో 69 కిలోల విభాగంలో పల్లవికి గోల్డ్ మెడల్ సాదించారు. అలాగే. ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ మహిళల ఛాంపియన్‌షిప్‌లో 69 కిలోల లోపు విభాగంలో మహిళా వెయిట్ లిఫ్టర్ ఎస్. పల్లవి బంగారు పతకం గెలుచుకున్నారు. ఈ సందర్బంగా పల్లవి, ఆంధ్ర విశ్వవిద్యాలయం నిన్ను చూసి గర్విస్తోంది. రాజస్థాన్‌లో జరుగుతున్న ఖేలో ఇండియా నేషనల్ యూనివర్సిటీ గేమ్స్ 2025లో ప్రతిష్టాత్మక బంగారు పతకం గెలుచుకున్నందుకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిపి రాజశేఖర్, ఎయు రెక్టార్ పులిపాటి కింగ్, ఎయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. రాంబాబు, ఎయు డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయ్ మోహన్, ఎయు ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ప్రొఫెసర్ ఎ. పల్లవి ఆంధ్రా యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఎస్. పల్లవిని అభినందించారు. అలాగే ఏం తరుణ్ 88 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్బంగా ఏ యూ అధికారులు అభినందనలు తెలిపారు.




# తర్లువాడలో "రైతన్న మీకోసం" కార్యక్రమం



**ఆనందపురం, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకు కూరల సాగు చేస్తున్న రైతులను కలిసి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అల్లంసెట్టి మోహన్‌రావు , సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు , తాట్రాజు అప్పారావు, బాలి అయ్యప్ప, మజ్జి సన్యాసి నాయుడు వ్యవసాయ శాఖ హార్టికల్చర్ అధికారి దేవి , వెటర్నరీ ఏహెచ్ సుజాత,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వేగంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని,నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటల ఎంపిక,అగ్రిటెక్ వినియోగం,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వం అందిస్తున్న మద్దతు పథకాల వినియోగం వంటి అంశాలను ప్రకృతి వ్యవసాయ తత్వంతో అనుసంధానించి అమలు చేయడం ద్వారా రైతు ఆదాయం పెరుగుతుందనే విషయాన్ని తెలిపారు. నేల ఆరోగ్యం మెరుగుపడి, పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని వివరించారు. ఆకు కూరల సాగులో రబీ డ్రై సోయింగ్ విధానం అమలు చేయాలని సూచించారు. ఈ పద్ధతిని అనుసరిస్తే భూమిలో పోషక విలువలు పెరిగి, సేంద్రీయ కార్బన్ స్థాయిలు మెరుగుపడుతాయని రైతులకు తెలియజేశారు.

# గీతంలో బిజినెస్ ఇన్నోవేషన్స్ పై సదస్సు ప్రారంభం

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 27, మేజర్‌న్యూస్:** సుస్థిర సమాజ అభివృద్ధికి సరికొత్త వాణిజ్య నమూనాలు అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభంఅయింది. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి 150 మందికి పైగా పరిశోధకులు, పారిశ్రామిక వేత్తలు, ప్రణాళికా నిపుణులు, వాణిజ్య నిపుణులు ఈ సదస్సుకు హాజరు అయ్యారు. సదస్సును అమెరికాలోని పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అనగప్ప గుణశేఖరన్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభిస్తూ కర్బన ఉద్గారాలను తగ్గించే విధంగా, సమాజ హితంగా, డిజిటెల్ పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నూతన వాణిజ్య నమూనాలను రూపొందించుకోవలసి ఉంటుందన్నారు. వ్యర్థాల నుంచి రీసైక్లింగ్ పద్దతిలో సంపదను సృష్టించే విధంగా సర్క్యులర్ ఎకానమి ప్రపంచ దేశాలకు అవసరమన్నారు. నూతన వ్యాపారాలు పర్యావరణానికి మేలు చేసేవిగా ఉన్నప్పుడే దీర్ఘకాలం మనుగడ సాగించగలవన్నారు. సుస్థిర అభివృద్ది నినాధం ప్రస్తుతం నిర్వహణలో ఉన్న పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు ఎదగడానికి ఒక మంచి అవకాశంగా ఆయన పేర్కొన్నారు. హంగ్‌కాంగ్ విశ్వవిద్యాలయం డిజిటెల్ ఇన్నోవేషన్ నిపుణుడు డాక్టర్ కె.ప్రసన్న మాట్లాడుతూ కృత్రిమ మేధ డేటా ఆధారంగా మాత్రమే పనిచేస్తుందని ఈ కారణంగా కృత్రిమ మేధ ప్రయోజనాలను పొందాలంటే వివిధ రంగాలలో నిత్యం సమాచారాన్ని సేకరించి (డేటా కలక్షన్) సమయానుకూలంగా వాడుకోగలిగిన వ్యవస్థ ఉండాలన్నారు. విశాఖలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ ద్వారా ఉద్యోగాలను సృష్టించడం, సమాజానికి ఉపయోగపడే కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం అవసరం అన్నారు. వ్యవసాయ, వైద్య, విద్యా, వాణిజ్య రంగాలలో కృత్రిమ మేధ రానున్న రోజులలో బలమైన ప్రభావాన్ని చూపించనున్నదని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ మరియు నిర్వాహక కమిటి ఛైర్మన్ ప్రొఫెసర్ రాజా.పి.పప్పు మాట్లాడుతూ ఆర్ధిక రంగంలో వస్తున్న మార్పులు వాటి ప్రభావంతో రూపు దిద్దుకుంటున్న వాణిజ్య నమునాలపై ప్రముఖుల ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సదస్సు సహ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎన్.సాయి సుధాకర్ మాట్లాడుతూ ఈ సదస్సులో వాణిజ్యరంగంపై పర్యావరణ మార్పుల ప్రభావం, డిజిటల్ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం పై సహితం సదస్సులో చర్చిస్తామని తెలిపారు. అమెరికా, చైనా, యుకే, కెనడా తదితర దేశాల నుంచి విద్యా రంగ నిపుణుల సహితం సదస్సులో పాల్గొన్నారు.



# పాఠశాల విద్యలో జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగంపై వర్క్షాప్

**-పాఠశాల ఉపాధ్యాయులకు వర్క్ షాప్**
**-రెండో రోజు విద్యార్థులకు సాంకేతిక ప్రదర్శన**
**-ఉచిత ప్రవేశం**
**-డిసెంబర్ 5,6 తేదీలలో నిర్వహణ**

**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 27, మేజర్న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా జియో ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జియో స్పేషియల్ స్మార్ట్ థింకింగ్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్ అంశంపై




రెండు రోజుల వర్క్ షాపు నిర్వహిస్తున్నట్లు వర్క్ షాప్ కన్వీనర్, జియో ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.జగదీశ్వర రావు అన్నారు. గురువారం ఉదయం విభాగంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ వివరాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 5,6 తేదీలలో ఈ వర్క్షాప్ను ఇస్రో సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. తొలిరోజున ప్రత్యేకంగా పాఠశాలల ఉపాధ్యాయులకు వర్క్షాప్ను ఏర్పాటు చేసామన్నారు. దీనిలో పాల్గొనడానికి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను ఆహ్వానిస్తున్నామన్నారు. వర్క్షాప్ లో పాల్గొనే వారు ఎటువంటి ప్రవేశ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వారికి సదస్సు కిట్, భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. వర్క్షాప్లో భాగంగా రెండవ రోజున పాఠశాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని వారిలో అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన, ఆసక్తి పెంచే విధంగా ప్రత్యేక సాంకేతిక ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసి ప్రత్యేకమైన శాటిలైట్ నమూనాలు, ఇతర సాంకేతిక పరికరాలపై విద్యార్థులను అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో భవిష్యత్ సాంకేతికతలపై విద్యార్థులకు శిక్షణను పాఠశాల ఉపాధ్యాయుల మరింత ప్రభావవంతంగా అందించాల్సిన అవసరం ఉందని దీని ఆవశ్యకతను తెలియజేస్తూ వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు ప్రస్తుత అభివృద్ధి చెందుతున్న అంశాలపై పాఠశాల విద్యార్థులకు సమగ్ర జ్ఞానాన్ని అందించలేకపోతున్నారన్నారు. నేటికీ మనం మ్యాప్ పాయింటింగ్, గ్లోబ్ వంటి పాత పద్ధతులను ఉపయోగించి భౌగోళిక శాస్త్రాన్ని బోధిస్తున్నాము. ఇటువంటి విధానాలలో మార్పులు వస్తూ నేటి పాఠశాల పాఠ్యప్రణాళికలో కంప్యూటర్ విద్యకు మరింత ప్రాధాన్యత అందించాలన్నారు. అదే సమయంలో పాఠశాల పాఠ్యప్రణాళికలో జియోస్పేషియల్ టెక్నాలజీ చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను వారు పరిరక్షించుకోవడం, సంరక్షించుకునేలా ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం డిజిటల్ జియోస్పేషియల్ విద్యను వారి పాఠశాల విద్యలో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయుల కోసం తొలిరోజు వర్క్షాప్లో నిపుణుల ప్రసంగాలు ఏర్పాటు చేసామన్నారు. జియో ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు బృందం "ఊర్వీకృతి" సభ్యులు దీనిని సమన్వయం చేస్తున్నారు.

# సామాజిక భవనాన్ని ప్రారంభించిన మేయర్



**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్న్యూస్:** ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన 4వ జోన్ 37 వ వార్డు పరిధిలోని కొబ్బరు తోట వద్ద సుమారు 42 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన సామాజిక భవనం రెండవ అంతస్తు ను దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ చెన్న జానకిరామ్ లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పన ప్రథమ కర్తవ్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతుల పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు చేరువలో ఉంటుందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు అందించడంలో పార్టీలకతీతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జబ్బరు తోటలోని ప్రజల అవసరాల మేరకు సామాజిక భవనానికి అదనపు అంతస్తు నిర్మించి నేడు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దక్షిణ నియోజకవర్గం పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, జబ్బరు తోటలో సామాజిక భవనాన్ని ప్రారంభించి ఇక్కడ ప్రజలకు అందించడం జరిగిందన్నారు.

# రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన..గణబాబు

**గోపాలపట్నం, నవంబర్ 27, మేజర్న్యూస్:** ఈ విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం, గోపాలపట్నం నందు ప్రభుత్వ విప్ గణబాబు సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 91,92,89,40,90,57, వార్డు లకు చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సీ.ఎం రిలీఫ్ ఫండ్ ని సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీ.ఎం రిలీఫ్ ఫండ్ నిధులను అందిస్తున్నాము అని గణబాబు తెలిపారు. లబ్ధిదారులు వివరాలు ఎలా ఉన్నాయి యండమూరి సురేష్- రూ.1,30,524,కర్రీ అన్నపూర్ణ- రూ. 28,400,పసి లావణ్య- రూ.2,32,857,కాకర హారిక- రూ.25,650,ఏ.ఏ.సూరిదేముడు రూ.28,000,వి.వెంకట శ్యామల రూ.20,524,మింది అప్పలరాజు రూ.1,01762, ఎస్.పాండా రూ.84,928,తుంపల.శ్రీనివాసరావు 49,067,పి.కృష్ణవేణి సాహు



75,000,టోటల్ అమౌంట్ 7,76,717,చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన గణబాబులి గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో పాల్గున్న టీడీపీ నాయకులు కూటమి నేతలు బొడ్డేటి విజయ్ , పెంటకోట అజయ్ బాబు , పొన్నాడ రమణ రావు పెప్సి రమణ,గవ్వ భాస్కర్,అంగటి మూర్తి,తతబాబు మొదలగున్నవారు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్

**- సిటీ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎల్.రవికుమార్**



**విశాఖపట్నం, నవంబర్ 27, మేజర్న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు వీధి కుక్కల నియంత్రణ సిబ్బందికి రాబిస్ వ్యాధి రాకుండా ముందస్తుగా యాంటీ రాబిస్ వ్యాక్సిన్ జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం వేయడం జరిగిందని జీవీఎంసీ సిటీ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎల్.రవికుమార్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా సిటీ వెటర్నరీ అధికారి మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలోగల 50 మంది వీధి కుక్కలను పట్టుకునే సిబ్బంది కి, శస్త్ర చికిత్సలు నిర్వహించే వారికి రాబిస్ వ్యాధి రాకుండా ముందస్తుగా యాంటీ రాబిస్ వ్యాక్సిన్ టీకాను జంతు సంరక్షణ సేవా సంఘం సభ్యుల తో కలిసి వేయించడం జరిగిందని తెలిపారు. జీవీఎంసీ వెటర్నరీ సిబ్బంది వీధి కుక్కలను పట్టుకునేటప్పుడు, శస్త్ర చికిత్సలు నిర్వహించినప్పుడు మానవతా దృక్పథంతో ప్రవర్తించి పట్టుకోవాలని సిబ్బందికి ఆదేశించడమైనదని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు వీధి కుక్కలకు ఆహారం పెట్టే సమయంలో ఆయా ప్రాంతాలలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు పాటించాలని జంతు సంరక్షణ సేవా సంఘ ప్రతినిధులకు, సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణాలో బీసీ రిజర్వేషన్లు తగ్గించడం అన్యాయం

**-ఓబీసీ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు**



**న్యూఢిల్లీ, నవంబర్ 27:-** తెలంగాణా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్స్ కేటాయింపులో తీవ్రంగా బీసీలు నష్టపోతున్నారని, అధికారులు శాస్త్రీయత లేని విధానాలు బీసీ రిజర్వేషనల అమలుకు గొడ్డలి పెట్టుగా మారాయని ఆల్ ఇండియా జ్యోతిబాపూలే జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు అన్నారు. 42% ఇస్తామని బీసీ రిజర్వేషన్లను 22%కు తగ్గించి కేటాయించటం వలన బీసీలకు రాజ్యాధికారం అందకుండా పోతుందని, 46 జీవో ప్రకారం 22% కూడా సక్రమంగా అమలు చెయ్యలేకపోవటం సిగ్గు ప్రభుత్వం బీసీల గొంతు నొక్కిందని అన్నారు. జిల్లా యూనిటీగా కాకుండా మండలం యూనిట్గా 22 % రిజర్వేషన్స్ సక్రమంగా అమలు జరిగేలా చూడాలని కోరారు. ఏ విషయమై ఈ రోజు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు శ్రీ ఖర్గే గారిని ఆయన నివాసంలో 10 రాజాజీ మార్గ్లో వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన ఓబీసీ నాయకులతో కలసి వినతిపత్రం అందించి తెలంగాణ ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వాలని కోరటం జరిగింది అనీ పోతల ప్రసాద్ నాయుడు తెలియకజేశారు.

# ఏడాది గా తప్పించుకున్న గంజాయి ముద్దాయి చిక్కాడు



**పెందుర్తి : నవంబర్ 27 : మేజర్న్యూస్:** విశాఖ పెందుర్తి పోలీస్ స్టేషన్లో నమోదైన గంజాయి కేసు లో గత సంవత్సరం జూలై నెల నుండి పరారీలో ఉన్న నిందితుడు పాంగి గోవింద్ రావు( 30 ) అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగ్ పుట్ మండలానికి చెందిన వ్యక్తిని ఎట్టకేలకు పెందుర్తి పోలీసులు చిక్కాడు.దీనితో పెందుర్తి పోలీసులు నిందితుడిని కోర్టు ముందు హాజరు పరిచారు.15 రోజులు రిమాండ్ విధించారు.అనంతరం విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు.పోలీసులు గంజాయి కేసుల్లో పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక చర్యలు కొనసాగిస్తున్నామని సీఐ తెలిపారు.పెందుర్తి పోలీసులు పనితీరు పై నగర పోలీసు కమిషనర్ పెందుర్తి పోలీసుల ను అభినందించారు.

# సచివాలయం మహిళ పోలీసులతో సీఐ సతీష్ ముఖాముఖీ..!

**పెందుర్తి, నవంబర్ 27, మేజర్న్యూస్:** విశాఖ పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పెందుర్తి సీఐ కె.వి సతీష్ కుమార్ చినముషవాడ రాజ్యలక్ష్మి కళ్యాణమండపంలో హాజరై పలు సూచనలు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు, పర్యవేక్షణ,ప్రతి సచివాలయ పరిధిలో నేరప్రవృత్తులు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాలను గుర్తించాలన్నారు. ఏర్పాటు చేసిన కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని చెప్పారు. డార్క్ స్పాట్స్గా ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి,వాటిలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రతిపాదనలు



పంపాలని తెలిపారు.అలాగే అసాంఘిక కార్యకలాపాల నివారణ కొరకు కొత్తగా అద్దెకు దిగే వారి వివరాలు తెలుసుకొని ఎప్పుడు కప్పుడు స్టేషన్ కు తెలియపరచాలని, వారి నడవడికి గమనించి ఎటువంటి అనుమానము ఉన్న వారి యొక్క ఆంటీసిడెంట్స్ వెరిఫై చేయు నిమిత్తము స్టేషన్ కి తెలియపరచాలని కోరారు. స్త్రీలపై జరిగే నేరాలు గురించి శక్తి యాప్ గురించి వారి వారి ఏరియాలలో అవేర్నెస్ క్యాంపు కండక్ట్ చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు